


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 78 | బుధవారం 18 - 03 -2026 | పేజీలు : 12 | వెల-3


## అక్షయపాత్ర ఫౌండేషన్‌కు మంత్రి లోకేశ్ అభినందనలు





## రాష్ట్రంలో 14వేల టన్నుల

# ఎల్పీజీ గ్యాస్

మరో 15 రోజులకు అవసరమైన నిల్వలు

త్వరలోనే మరింత గ్యాస్ సరఫరా

కేజీ బేసిన్ గ్యాస్‌ను పైప్డ్ నెట్‌వర్క్ పెంచాలి

ప్రజలు పానిక్ కాకుండా చైతన్య పరచాలి

అధికారులతో సమీక్షలో సిఎం చంద్రబాబు సూచన

మీడియాకు వివరాలు వెల్లడించిన మంత్రి నాదెండ్ల

2లో

## ప్రభుత్వ పాఠశాలలో నాసిరకం భోజనం



### ఆరోపణలు రావడంతో లోకేశ్ ఆకస్మిక తనిఖీ

మైలవరం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాసిరకం భోజనం అంటూ ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ స్వయంగా రంగంలోకి దిగారు. మంగళవారం ఎన్టీఆర్ జిల్లా మైలవరంలో తారక రామానగర్‌లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో వడ్డిస్తున్న భోజనంపై విద్యార్థులను మంత్రి లోకేశ్ ఆరా తీశారు. 'భోజనం రోజూ బాగోవడం లేదా? ఆ ఒక్క రోజే బాగోలేదా?' అంటూ విద్యార్థులను ఈ సందర్భంగా



# అఫ్ఘానిస్థాన్‌లో పెను విషాదం

కాబూల్ ఆస్పత్రిపై పాక్ వైమానిక దాడి

దాడిలో 400 మంది మృత్యువాత

మంటల్లో చిక్కుకున్న ఆస్పత్రి భవనం

దాడి ఘటనను తోసిపుచ్చి పాక్ ప్రభుత్వం

2లో

అఫ్ఘానిస్థాన్‌లో పెను విషాదం చోటుచేసుకుంది. పాకిస్థాన్ జరిపిన వైమానిక దాడిలో 400 మంది ప్రాణాలు కోల్పోగా.. 200 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. కాబుల్‌లోని ఓ ఆస్పత్రిపై పాకిస్థాన్ వైమానిక దాడి చేసిందని.. ఈ దాడిలో 400 మంది ప్రాణాలు కోల్పోయారని తాలిబన్లు ప్రకటించారు. ఈ దాడిలో ఆస్పత్రి పూర్తిగా ధ్వంసమైందని.. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని తాలిబన్ ప్రభుత్వం తెలిపింది. ఇదిలాఉంటే.. అఫ్గాన్ ప్రభుత్వ ఆరోపణల్ని పాకిస్థాన్ కొట్టిపడేసింది. కాబూల్‌లోని ఏ ఆస్పత్రిని కూడా తాము టార్గెట్ చేసుకోలేదని పేర్కొంది. అఫ్ఘానిస్థాన్ చెప్పేదాంట్లో నిజాలు లేవంది. ఇదిలావుంటే పాకిస్థాన్, అఫ్గానిస్థాన్ దేశాల మధ్య ఘర్షణలు మూడో వారానికి చేరుకున్నాయి. ఇరుపక్షాలు భీకర దాడులకు పాల్పడుతున్నాయి. సరిహద్దుల్లో పాకిస్థాన్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తోందని.. పాక్ సైనికులు జరిపిన కాల్పుల్లో నలుగురు అఫ్గాన్ సైనికులు చనిపోయినట్లు ఆ దేశాధికారులు చెప్పారు.

# స్త్రీ శక్తి పథకం విజయవంతం స్ఫూర్తి

దివ్యాంగులకు కూడా ఉచిత బస్సు పథకం

నేడు ప్రారంభించనున్న సిఎం చంద్రబాబు

2లో



ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తూ తీసుకు వచ్చిన స్త్రీ శక్తి పథకం విజయవంతం కావడంతో దీనిని స్ఫూర్తిగా తీసుకున్న ప్రభుత్వం దివ్యాంగులకు కూడా పథకం అమలుకు ఆలోచన చేసింది. తాజాగా రాష్ట్రంలోని దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తూ దివ్యాంగ శక్తి పథకాన్ని కూటమి ప్రభుత్వం తీసుకు వచ్చింది. ఈ పథకాన్ని బుధవారం.. ఉగాది పండగ కానుకగా సీఎం చంద్రబాబు నాయుడు మంగళగిరిలో ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఐటీ మంత్రి నారా లోకేశ్, ఏపీ బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ తదితరులు పాల్గొనున్నారు. ఈ పథకం ప్రారంభించిన తర్వాత.. దివ్యాంగులతో కలిసి సీఎం చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్, లోకేశ్, మాధవ్ తదితరులు ఆ బస్సులో ప్రయాణించనున్నారు. అనంతరం దివ్యాంగులకు సీఎం చంద్రబాబు ఆత్మీయ విందు ఇవ్వనున్నారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో బుధవారం దివ్యాంగ శక్తి పథకాన్ని ఎమ్మెల్యేలు ప్రారంభించనున్నారు.

## రైల్వే శాఖపై కర్ణాటక సీఎం

# సిద్ధరామయ్య ఫైర్...



2లో

రైల్వే ఉద్యోగుల ప్రమోషన్ పరీక్షలను చివరి నిమిషంలో రద్దు చేయడంపై కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య రైల్వే శాఖపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. పరీక్షలను కన్నడ భాషలో రాసేందుకు అవకాశం కల్పించకపోవడంతో కన్నడ సంఘాలు నిరసన చేపట్టాయి. దీంతో రైల్వే శాఖ హఠాత్తుగా పరీక్షలను రద్దు చేసింది. ఈ చర్యను సిద్ధరామయ్య తీవ్రంగా ఖండించారు.మంగళవారం ఆయన విడుదల చేసిన ఒక ప్రకటనలో, నైరుతి రైల్వే పరిధిలో 194 గూడ్స్ ట్రైన్ మేనేజర్ పోస్టులు,

హుబ్బళ్లి డివిజన్‌లో 101 ఎల్‌డీసీఈ పోస్టుల ప్రమోషన్ల కోసం జరగాల్సిన పరీక్షలను చివరి నిమిషంలో రద్దు చేశారని తెలిపారు. ఈ ఆకస్మిక నిర్ణయంతో కన్నడ ఉద్యోగులు తీవ్ర గందరగోళానికి, అనిశ్చితికి గురయ్యారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# గుండె ధైర్యం.. వైఎస్సార్‌సీపీ ట్రేడ్ మార్క్

విలువలు,విశ్వసనీయత మీద పుట్టిన వైఎస్సార్‌సీపీ

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను గాలికొదిలేసిన కూటమి

మన పాలనలో క్యాలండర్ ప్రకారం హామీల అమలు

గ్రాస్ అప్పులు రెండేళ్లకే రూ.3.30లక్షల కోట్లు దాటాయి

మనం మంచి చేశాం కనకనే ప్రతి ఇంట్లో పాలనపై చర్చ

ఇక మిగిలి ఉన్నది రెండేళ్లే...

చివరి ఏడాది ఎన్నికలు మధ్యలో నా పాదయాత్రతో ప్రజల్లో చైతన్యం తెస్తా

మరింత పట్టుదలగా మనం ప్రజల్లోకి వెళ్లగలగాలి

ఒంగోలు పార్టీ కేడర్‌తో సమావేశంలో వైఎస్ జగన్

2లో



గుండె ధైర్యం.. వైఎస్సార్‌సీపీ ట్రేడ్ మార్క్ అని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అన్నారు. వైఎస్సార్‌సీపీ జగన్‌ది మాత్రమే కాదు.. వైఎస్సార్‌సీపీ అంతా కలిసి కట్టుగా నిర్మించుకున్నాం. వైఎస్సార్‌సీపీ విలువలు,విశ్వసనీయత మీద పుట్టింది. అదే పునాదుల మీద కొనసాగుతోంది. గుండె ధైర్యం.. వైఎస్సార్‌సీపీ ట్రేడ్ మార్క్.మనం మంచి చేశాం. కాబట్టే ప్రజలతో కలిసి ముందుకెళ్తున్నాం. మన పాలనకు, బాబు పాలనకు మధ్య తేడా ప్రజలు గుర్తించారు.

## విద్యార్థులకు అలర్ట్.. ఏపీ ఈఏపీసెట్ దరఖాస్తులకు గడువు పొడిగింపు




2లో

ఆంధ్రప్రదేశ్‌లో ఇంజినీరింగ్, వ్యవసాయం, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఏపీ ఈఏపీసెట్-2026 దరఖాస్తు గడువును అధికారులు పొడిగించారు. ఇప్పటివరకు దరఖాస్తు చేసుకోని విద్యార్థులకు ఇది ఊరటనిచ్చే వార్త. ఎలాంటి ఆలస్య రుసుము లేకుండా

## డ్రగ్స్ తీసుకుంటూ పట్టుబడ్డ ఎంపి

పార్లమెంట్ చరిత్రలోనే

ఇదే తొలిసారి

అయినా ఎంపి పుట్టా

మహేశ్‌పై చర్యలేవీ

ఇదే చంద్రబాబు తరహా

రాజకీయాలు

మండిపడ్డ వైసిపి అధినేత జగన్

2లో



## రైతులను ఆదుకోవడంలో కూటమి విఫలం

### మండిపడ్డ మాజీమంత్రి సాకే శైలజానాథ్

ఏపీలో రైతులు, రైతు కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి సాకే శైలజానాథ్ అన్నారు. మంగళవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. వ్యవసాయం దండగ అనే రీతిలోనే ఇప్పటికీ చంద్రబాబు ఆలోచిస్తున్నారంటూ దుయ్యబట్టారు.



2లో

# రాష్ట్రంలో 14వేల టన్నుల ఎల్పీజీ గ్యాస్

రాష్ట్రంలో ప్రస్తుతం 14వేల టన్నుల ఎల్పీజీ గ్యాస్ నిల్వలు ఉన్నట్లు సీఎం చంద్రబాబు వెల్లడించారు. మరికొన్ని టన్నుల గ్యాస్ త్వరలోనే అందుబాటులోకి వస్తుందన్నారు. రాష్ట్రంలో ఎల్పీజీ సరఫరాకు ఇబ్బందుల్లేవని, ఆస్పత్రులు, హాస్టళ్లు, ఆలయాలకు కొరత రాకుండా చూడాలని సీఎం దిశా నిర్దేశం చేశారు. గ్యాస్ సరఫరా అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో గ్యాస్ సరఫరా విషయంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆర్టీజీఎస్ నుంచి కీలక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ..మరో 15 రోజులకు అవసరమైన గ్యాస్ నిల్వలు ఉన్నట్లు చెప్పారు. ఈ కేవైసీ, ఓటీపీల ద్వారా సిలిండర్ల డైవర్షన్ లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్రంలో ఇండక్షన్ స్టవ్ లభ్యత పెరిగేలా చూడాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఉత్పత్తి పెంపు, మెరుగైన పంపిణీ జరిగేలా చూడాలని సమీక్షకు హాజరైన సీఎస్ సాయిప్రసాద్, పెట్రోలియం కంపెనీల ప్రతినిధులు, గెయిల్, ఓఎన్జీసీ ప్రతినిధులకు సూచించారు. సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్‌ను మరింత విస్తరించాలని.. కేజీ బేసిన్ గ్యాస్‌ను పైప్డ్ నెట్‌వర్క్ ద్వారా సరఫరా అయ్యేలా చూడాలన్నారు. సీఎన్జీ, పీఎన్జీల వినియోగం గరిష్ఠంగా పెంచాలని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎల్పీజీ సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు లేవని స్పష్టం చేశారు. మరో 15 రోజులకు అవసరమైన గ్యాస్ నిల్వలు సిద్ధంగా ఉన్నాయని ముఖ్యమంత్రి వివరించారు. ప్రజలు ప్యానిక్ అవకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈకేవైసీ, ఓటీపీల ద్వారా గ్యాస్ సిలిండర్ల డైవర్షన్ లేకుండా పర్యవేక్షించాలని సూచించారు. ప్రజలకు తక్షణం అందుబాటులోకి వచ్చే ప్రత్యామ్నాయాలపై అధ్యయనం చేయాలని అధికారులకు సీఎం సూచించారు. రాష్ట్రంలో ఇండక్షన్ స్టవ్స్ స్టాక్‌లను పెంచేలా చూడాలని ఆదేశించారు. గ్యాస్ కంపెనీలు స్వల్పకాలికంగా ఉత్పత్తి పెంచి, మెరుగైన పంపిణీ చేపట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ÷ాష్ట్రంలో సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్‌ను మరింత విస్తరించే అంశంపై దృష్టి సారించాలని ముఖ్యమంత్రి తెలిపారు. ఏపీలోని కేజీ బేసిన్‌లో ఉత్పత్తి అవుతున్న సహజ వాయువును పైప్డ్ నెట్వర్క్ ద్వారా ప్రజలకు సరఫరా చేసేలా చూడాలని పేర్కొన్నారు. సీఎన్జీ, పీఎన్జీల వినియోగాన్ని గరిష్ఠంగా పెంచే అవకాశాలను పరిశీలించాలని మఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు. సమావేశానంతరం ఏపీలో ఎక్కడా గ్యాస్ కొరత లేదని పైరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మీడియా సమావేశంలో స్పష్టం చేశారు. 100 శాతం ప్రజలకు గ్యాస్ అందిస్తున్నామన్నారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. గతంలో ఫుడ్ సేఫ్టీ అధికారులు మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ఉండేవారని.. ఇప్పుడు వారు ఆరోగ్యశాఖ కిందకు మారినట్లు చెప్పారు. ఫుడ్ సేఫ్టీ అధికారుల కొరత ఉందని... వాటిని త్వరలో భర్తీ చేస్తామని ప్రకటించారు. పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాపై నిఘా పెట్టామన్నారు. ఎక్కడ అక్రమ రవాణా జరుగుతున్నా ఉక్కుపాదం మోపుతున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు.రాష్ట్రంలో గృహావసరాల కోసం ఎల్పీజీ గ్యాస్ కొరత లేదని, ప్రజలు పుకార్లను నమ్మి ఆందోళన చెందవద్దని నాదెండ్ల మనోహర్ తెలిపారు.

సాధారణ రోజుల్లో రోజుకు సగటుగా 2.81 లక్షల గ్యాస్ సిలిండర్ల బుకింగ్‌లు జరుగుతాయని, ప్రస్తుతం రోజుకు సుమారు 2.92 లక్షల సిలిండర్లను సరఫరా చేస్తున్నామని తెలిపారు. సోషల్ మీడియాలో వస్తున్న పుకార్లను నమ్మి ఒక్కసారిగా ఎక్కువ బుకింగ్‌లు చేయడంతో సర్వర్లు జామ్ అవుతున్నాయని చెప్పారు. కేంద్ర నిబంధనల ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజులు, పట్టణ ప్రాంతాల్లో 25 రోజుల తర్వాతే మరో గ్యాస్ సిలిండర్ బుకింగ్‌కు అనుమతి ఉంటుందని గుర్తు చేశారు.బ్లాక్ మార్కెట్‌ను అరికట్టేందుకు ఓటీపీ ద్వారా మాత్రమే గ్యాస్ సిలిండర్ డెలివరీ చేసే విధానం అమలు చేస్తున్నామని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. ఇప్పటికే 616 కేసులు నమోదు చేసి 2500 గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

రాష్ట్రవ్యాప్తంగా కాల్ సెంటర్లు ఏర్పాటు చేసి గ్యాస్ సరఫరాను పర్యవేక్షిస్తున్నామని, ప్రజలు యాప్, ఫోన్ కాల్, వాట్సాప్, మిస్డ్ కాల్ లేదా ఆన్‌లైన్ ద్వారా గ్యాస్ బుకింగ్ చేసుకోవాలని మంత్రి సూచించారు. ÷-రజలు పుకార్లను నమ్మకుండా సంయమనం పాటించాలని, రాష్ట్రంలో ఎల్పీజీ గ్యాస్ సరఫరా సజావుగా కొనసాగుతోందని మంత్రి స్పష్టం చేశారు.

# అఫ్గానిస్థాన్‌లో పెను విషాదం

ఈ ప్రకటన వెలువడిన కొన్ని గంటల్లోనే కాబుల్‌లోని ఆస్పత్రిపై వైమానిక దాడికి పాల్పడినట్లు అఫ్గాన్ ఆరోపించింది.'కాబుల్‌లోని డి అడిక్షన్ సెంటర్‌పై పాక్ వైమానిక దళం దాడి చేసింది. ఈ దాడిలో భారీ ప్రాణ నష్టం జరిగింది. చాలా మంది గాయపడ్డారు. పాకిస్థాన్ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నాం. దీనికి తగిన గుణపాఠం చెబుతాం' అని తాలిబన్ ప్రభుత్వ ప్రతినిధి జబీహుల్లా ముజాహిద్ తెలిపారు. అఫ్గానిస్థాన్ రాజధాని కాబూల్‌లోని ఆస్పత్రిపై పాక్ వైమానిక దాడికి సంబంధించిన వీడియోలు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి. దాడి అనంతరం ఆస్పత్రిలో భారీ పేలుడు సంభవించడంతో.. ఆకాశంలోని భారీగా మంటలు ఎగిసిపడుతున్న దృశ్యాలు అందులో రికార్డయ్యాయి. మరో వీడియోలో భద్రతా సిబ్బంది టార్చ్‌లైట్ వెలుగులో శిథిలాల కింద నుంచి మృతదేహాలను వెలికి తీస్తుండగా, అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పేందుకు ప్రయత్నిస్తున్నారు. కాబూల్‌లోని డ్రగ్స్ రిహాబిలేషన్‌కు సంబంధించిన ఆస్పత్రిపై సోమవారం రాత్రి 9 గంటలకు పాక్ వైమానిక దాడి జరిపిందని ఆఫ్గానిస్థాన్ డిప్యూటీ ప్రభుత్వ ప్రతినిధి హమ్దుల్లా ఫిత్రత్ తెలిపారు. ఈ దాడిలో ఆస్పత్రి భవనం చాలావరకు ధ్వంసమైందని పేర్కొన్నారు. దాడుల్లో 400 మంది వరకు మరణించారని.. సుమారు 250 మంది గాయపడ్డారని చెప్పారు. వైమానిక దాడులతో ఆస్పత్రి భవనంలో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయని.. వాటిని అదుపులోకి తీసుకురావడానికి అగ్నిమాపక సిబ్బంది కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. దాడిలో మాదక ద్రవ్యాలకు బానిసలైన వారి చికిత్స కోసం ఉపయోగిస్తున్న పరికరాలు చాలా వరకు ధ్వంసమయ్యాయని అఎ÷-గాన్ ఆరోగ్య శాఖ ప్రతినిధి షరాఫత్ జమాన్ తెలిపారు. మృతుల్లో ఎక్కువగా రోగులే ఉన్నారని పేర్కొన్నారు. కాగా, పాక్ దాడిని ఆఎ÷-గానిస్థాన్ ప్రభుత్వ ప్రతినిధి జబీహుల్లా ముజాహిద్ తీవ్రంగా ఖండించారు. ఇది అఎ÷-గాన్ సార్వభౌమాధికారాన్ని ఉల్లంఘించే చర్యేనని అభివర్ణించారు. కాబూల్‌లోని ఆస్పత్రి లక్ష్యంగా దాడులు చేశారని ఆఎ÷-గానిస్థాన్ చేసిన ఆరోపణలను పాకిస్థాన్ తీవ్రంగా ఖండించింది. ఆస్పత్రి లక్ష్యంగా ఎటువంటి దాడులు జరపలేదని స్పష్టం చేసింది. తాలిబాన్ సైనిక స్థావరాలు, ఆయుధ గోదాములు, ఉగ్రవాద మద్దతు కేంద్రాలే లక్ష్యంగా కచ్చితమైన దాడి చేశామని పాకిస్థాన్ సమాచార మంత్రిత్వ శాఖ వెల్లడించింది. పౌరులకు, ఆస్తులకు ఎటువంటి నష్టం జరగకుండానే జాగ్రత్త పడుతూనే దాడులు చేశామని స్పష్టం చేసింది.

# గుండె ధైర్యం.. వైఎస్సార్‌సీపీ ట్రేడ్ మార్క్

ప్రతి ఇంట్లోనూ ఇదే చర్చ జరుగుతోందన్నారు. మంగళవారం తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ కేడర్‌తో వైఎస్ జగన్ భేటీ అయ్యారు. వైఎస్ జగన్ భేటీలో పార్టీ జిల్లా అధ్యక్షుడు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, ఒంగోలు ఇంఛార్జి చుండూరు రవి, పార్లమెంటు ఇంఛార్జి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సహా స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ మాట్లాడుతూ.. అవినీతి కోసం మాత్రమే వాళ్లు అధికారంలో ఉన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను గాలికొదిలేశారు. మనం అధికారంలోకి వచ్చినప్పుడు అద్భుతమైన రాష్ట్రాన్ని ఇచ్చినట్లు బాబు బిల్డప్. వ్యవస్థల్ని ఛిన్నాభిన్నం చేసి అప్పగించారు. కేవలంలో ఖజానాలో రూ.100కోట్లు మాత్రమే ఉంచారు. తర్వాత కోవిడ్ లాంటి కష్టాలు ఎదుర్కొన్నాం. ఆర్థికంగా ఒత్తిళ్ల మధ్య మన పరిపాలన సాగింది. ప్రజలకు ఇచ్చిన మాటను ఎప్పుడూ వదిలి పెట్టలేదు. దేశ చరిత్రలో జరగని విధంగా హామీలు అమలు చేశాం. ముందుగానే క్యాలండర్ ఇచ్చి హామీలను అమలు చేశాం. బడ్జెట్‌లో క్యాలెండర్ పెట్టి పథకాలు అమలు చేశాం. పేదలను, మధ్యతరగతి ప్రజలను ఆదుకున్నాం. మన హయాంలో రూ.3.31లక్షల కోట్లు అప్పు చేస్తే రూ.2.7లక్షల కోట్లు అక్కచెల్లెమ్మల ఖాతాలో వేశాం. రెండేళ్లకే చంద్రబాబు కమిటెడ్ అప్పులు.. గ్రాస్ అప్పులు రెండేళ్లకే రూ.3.30లక్షల కోట్లు దాటాయి. చంద్రబాబు హామీలు మోసాలుగా తేలిపాయా యని వైఎస్ జగన్ అన్నారు. 'మన పథకాలన్నీ చంద్రబాబు నాయుడు రద్దు చేశారు. ఈ డబ్బులన్నీ ఎవరి జేబులోకి వెళ్లిపోయాయి. జగన్ ఏం చేయగలిగాడు. బాబు ఎందుకు చేయలేక పోతున్నాడని చర్చిస్తున్నారు. అవినీతికి తావు లేకుండా మనం పథకాలు అమలు చేశాం. ఇప్పుడు దోచుకో.. పంచుకో.. తినుకో.. ఇదే కొనసాగుతుందని దుయ్యబట్టారు. రాష్ట్రానికి రావాల్సిన ఆదాయాలు రావడం లేదు. అమరావతి పనుల్లో తీవ్రమైన అవినీతి. భూములను శెనక్కాయలకు, బెల్లానికి ఇచ్చేస్తున్నారు. ఏపీలో ఆర్థిక పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. డ్రగ్స్ తీసుకుంటూ టీడీపీ ఎంపీ పుట్టా మహేష్ పట్టుబడ్డారు. పార్లమెంటు చరిత్రలో డ్రగ్స్ తీసుకుంటూ పట్టుబడ్డ ఎంపీ ఆయనే. ఇలాంటి వాటిపట్ల చంద్రబాబు వ్యవహరించిన తీరు దారుణం అన్నారు. చంద్రబాబు ఒక పాలకుడిగా వ్యవహరించడం లేదు. మోసం చేశారని బాధితురాలు సీఎంకు ఫిర్యాదు చేస్తే కమిటీలు వేస్తామంటున్నారు. ఆదిమూలం మహిళపై లైంగిక దాడి చేస్తే పంచాయతీ చేశారు. కేజీబీవీ మహిళా ప్రిన్సిపల్‌పై వేధింపులకు పాల్పడ్డ ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్‌పై నో యాక్షన్. మహిళలకు అశ్లీల వీడియో కాల్స్ చేసిన గుంటూరు ఈస్ట్ ఎమ్మెల్యే మీద నో యాక్షన్ అన్నారు. చివరకు మంత్రి సంధ్యారాణి పీఏ మీద నో యాక్షన్. ప్రస్తుత టీటీడీ ఛైర్మన్ మీద కూడా నో యాక్షన్. వీడియో, ఫొటోలతో పట్టుబడ్డా నో యాక్షన్. ఆదినారాయణరెడ్డి కొడుకు డ్రగ్స్‌తో పట్టుబడితే నో యాక్షన్. తన కొడుకు స్విమ్మింగ్? పూల్స్? వద్ద తాగుతు, తూలుతూ అమ్మాయిలతో డ్యాన్స్ చేస్తే నో యాక్షన్ అన్నారు. తన బావమరిది మహిళలపై నీచంగా మాట్లాడితే నో యాక్షన్. చిన్నప్పుడు తాను ఇంతకంటే ఎక్కువే చేశానని బాబు అన్నారు. వీళ్లకు ప్రజలకు మంచి చేయాలన్న మైండ్ సెట్ లేదు. చంద్రబాబుకు ఇక మిగిలింది రెండేళ్లే. చివరి ఏడాది ఎలాగూ ఎన్నికలున్నాయి. మధ్యలో నా పాదయాత్ర కూడా ఉంటుంది. జగన్ 2.0లో కార్యకర్తలకు పెద్దపీట. కార్యకర్తల ద్వారానే ప్రజలకు మరింత మంచి' అని అన్నారు. ఒంగోలు నియోజకవర్గంలోని కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులతో వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణపై కీలక సూచనలు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గాల వారీగా ఇలాంటి సమావేశాలు నిర్వహిస్తున్నామని, వాటిలో భాగంగానే ఈ సమావేశం నిర్వహించామని తెలిపారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తన ఒక్కరిది కాదని, వైఎస్ రాజశేఖర్ రెడ్డిని ప్రేమించే ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా నిర్మించిన పార్టీ అని జగన్ పేర్కొన్నారు. పార్టీ విలువలు, విశ్వసనీయత మీదే పుట్టిందని.. అదే పునాదులపై ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు.

గత 16 సంవత్సరాల్లో ప్రజల తరపున అనేక పోరాటాలు చేశామని, గుండెధైర్యమే వైసీపీ ట్రేడ్ మార్క్ అని వైఎస్ జగన్ చెప్పారు. తమ ప్రభుత్వంలో ఇచ్చిన హామీలను తుచా తప్పకుండా అమలు చేశామని తెలిపారు. మేనిఫెస్టోను కచ్చితంగా పాటిస్తూ ముందుగానే క్యాలెండర్ ప్రకటించి పథకాలను అమలు చేసినట్టు గుర్తు చేశారు. ఆర్థిక ఒత్తిళ్లు, కోవిడ్ వంటి సంక్షోభాల మధ్య కూడా పేదలు, మధ్యతరగతి ప్రజలకు అండగా నిలిచామన్నారు. వైసీపీ హయాంలో తీసుకున్న అప్పుల్లో పెద్ద భాగాన్ని నేరుగా ప్రజల ఖాతాల్లోకి పంపించామని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం మీద విమర్శలు చేస్తూ.. సీఎంచంద్రబాబు హామీలను నిలబెట్టుకోలేకపోయారని వైఎస్ జగన్ ఆరోపించారు. రెండేళ్లలోనే భారీ అప్పులు చేసినప్పటికీ ప్రజలకు ఉపయోగపడే విధంగా వాటిని వినియోగించలేదని విమర్శించారు. తమ ప్రభుత్వ పథకాలను రద్దు చేసి ప్రజలను నిరాశపరిచారని అన్నారు. అమరావతి అభివృద్ధి పనుల్లో అవినీతి జరుగుతోందని జగన్ ఆరోపించారు. రాష్ట్రానికి రావాల్సిన ఆదాయాలు రావడం లేదని, దోపిడీ పెరిగిందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అధ్వాన్నంగా మారిందని విమర్శించారు.

ఈ సందర్భంగా చుండూరు రవికి తన పూర్తి మద్దతు ఉంటుందని ప్రకటించారు. కార్యకర్తలు అందరూ ఐక్యంగా పనిచేస్తూ పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో ప్రజలతో మరింత దగ్గరగా ఉండి, వారి సమస్యలను పరిష్కరించే దిశగా ముందుకు సాగాలని జగన్ సూచించారు.

# ప్రభుత్వ పాఠశాలలో నాసిరకం భోజనం

ప్రశ్నించారు. పాఠశాలలో భోజనం బాగుంటుందంటూ మంత్రికి బదులిచ్చారు విద్యార్థులు. అనంతరం విద్యార్థులతో కలిసి ఆయన భోజనం చేశారు. ఆ తర్వాత సమీపంలోని ఓ అంగన్‌వాడీ కేంద్రాన్ని సైతం ఆయన సందర్శించారు. అందులోని చిన్న పిల్లలతో లోకేశ్ ముచ్చటించారు. ఆ తర్వాత పాఠశాల స్థితిగతులపై మైలవరం ఎంఈవో, హెడ్‌మాస్టర్‌తో లోకేశ్ మాట్లాడారు. ఆ క్రమంలో తనతో పాటు తెచ్చిన నివేదికపై ఎంఈఓతో లోకేశ్ చర్చించినట్లు తెలుస్తోంది. న్నతాధికారులు, పార్టీ శ్రేణులుకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండానే మంత్రి లోకేశ్ ఈ పాఠశాలను సందర్శించారు. లోకేశ్ పర్యటనపై మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్‌కూ ఎలాంటి సమాచారం అందలేదని తెలుస్తోంది. మంత్రి లోకేశ్ రాకను తెలుసుకున్న విద్యా శాఖ అధికారులు మైలవరానికి పరుగులు తీశారు.

# స్త్రీ శక్తి పథకం విజయవంతం స్ఫూర్తి

అనంతరం ఆర్టీసీ బస్సులలో దివ్యాంగులతో కలిసి వారు ప్రయాణించనున్నారు. ఆ తర్వాత దివ్యాంగులతో కలిసి ప్రజా ప్రతినిధులు భోజనం చేయనున్నారు. రాష్ట్రంలోని 11.16 లక్షల మంది దివ్యాంగులకు కూటమి ప్రభుత్వం ఉగాది కానుకగా ఈ పథకాన్ని ప్రారంభించనుంది. ఈ దివ్యాంగ శక్తి పథకం ద్వారా 12.76 లక్షల మంది దివ్యాంగులతోపాటు వారి వెంట వచ్చే సహాయకులకు లబ్ది చేకూరనుంది. ఆర్టీసీ బస్సుల్లో దివ్యాంగులకు సహయకులుగా వచ్చే వారికి 50 శాతం టిక్కెట్ రాయితీని ఈ పథకం ద్వారా కల్పించనుంది. 40 శాతం వైకల్యం దాటిన దివ్యాంగులకు ఈ పథకం వర్తించనుంది. 4 నుంచి 21 వర్గాల దివ్యాంగులకు ఈ 'దివ్యాంగ శక్తి' పథకాన్ని ప్రభుత్వం విస్తరించింది. ఈ పథకం అమలు కోసం ఏడాదికి రూ.207 కోట్లను ఆర్టీసీకి ప్రభుత్వం చెల్లించనుంది. స్త్రీ శక్తి బస్సుల్లో దివ్యాంగులకు ఉచితంగా ప్రయాణించే వెసులుబాటును కూటమి ప్రభుత్వం కల్పించింది. ఇప్పటికే స్త్రీ శక్తి పథకం ద్వారా 52 కోట్లకు పైగా మహిళలు ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించారు. ఈ పథకం ద్వారా ఇప్పటి వరకు రూ.1,826 కోట్లకుపైగా ప్రభుత్వం ఖర్చును భరిస్తుంది. డిసెంబర్ 3వ తేదీ దివ్యాంగుల దినోత్సవం. ఈ సందర్భంగా దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్య పథకాన్ని చేపట్టనున్నట్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఉగాది పండగకు ఒక రోజు ముందు దివ్యాంగ శక్తి పథకాన్ని కూటమి ప్రభుత్వం ప్రారంభించనుంది.

# విద్యార్థులకు అలర్ట్.. ఏపీ ఈఏపీసెట్ దరఖాస్తులకు గడువు పొడిగింపు

ఈ నెల 24 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని సెట్ కన్వీనర్ మోహనరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.విద్యార్థుల సౌలభ్యం కోసం వివిధ దశల్లో ఆలస్య రుసుముతో కూడా దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని కల్పించారు. రూ.1,000 ఆలస్య రుసుముతో మార్చి 28 వరకు, రూ.2,000 ఆలస్య రుసుముతో ఏప్రిల్ 1 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. అలాగే, రూ.4,000 ఆలస్య రుసుముతో ఏప్రిల్ 6 వరకు, రూ.10,000 ఆలస్య రుసుముతో ఏప్రిల్ 10వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ఆయన వివరించారు. దరఖాస్తు ప్రక్రియ పూర్తయిన తర్వాత, అప్లికేషన్ ఫారమ్‌లో ఏవైనా తప్పులు ఉంటే వాటిని సరిచేసుకునేందుకు ఏప్రిల్ 11 నుంచి 13 వరకు అవకాశం కల్పిస్తామని తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు పూర్తి వివరాలు, దరఖాస్తు ప్రక్రియ కోసం అధికారిక వెబ్‌సైట్ ఎవ్‌ం.ఖజుాంఎష్టవ.ఖజూ.స్త్రశీజ.ఱఅ/ముజూఎవ్ ను సందర్శించాలని కన్వీనర్ సూచించారు. గడువు పొడిగింపును సద్వినియోగం చేసుకుని విద్యార్థులు త్వరగా దరఖాస్తు చేసుకోవాలని అధికారులు కోరారు.

# రైల్వే శాఖపై కర్ణాటక సీఎం సిద్ధరామయ్య ఫైర్...

పరీక్షను కన్నడలో నిర్వహించాలని వేలాది మంది ఉద్యోగులు, పలు సంస్థలు శాంతియుతంగా విజ్ఞప్తి చేసినప్పటికీ రైల్వే శాఖ పట్టించుకోలేదని సిద్ధరామయ్య ఆరోపించారు. నిరసనలు ఉధృతమయ్యాక హడావుడిగా పరీక్షను రద్దు చేయడం ఖండనీయమని పేర్కొన్నారు. "మొదట్లోనే ఈ సమస్యను గుర్తించి, కన్నడలో పరీక్షకు అనుమతి ఇచ్చి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు. రైల్వే శాఖ కన్నడ వ్యతిరేక వైఖరి అవలంబిస్తోంది," అని ఆయన విమర్శించారు. కర్ణాటకకు చెందిన వి. సోమన్న రైల్వే శాఖ సహాయ మంత్రిగా ఉన్నప్పటికీ ఇలాంటి పరిస్థితి రావడం అత్యంత దురదృష్టకరమని సిద్ధరామయ్య అన్నారు. కేంద్ర ప్రభుత్వ హిందీ అనుకూల విధానం వల్లే ప్రాంతీయ భాషలకు అన్యాయం జరుగుతోందని ఆరోపించారు.ఈ విషయంలో ప్రధాని నరేంద్ర మోదీ వెంటనే జోక్యం చేసుకోవాలని సిద్ధరామయ్య కోరారు. రద్దు చేసిన రైల్వే పరీక్షలను వెంటనే తిరిగి నిర్వహించాలని, వాటిని కన్నడలో కూడా రాసే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఒక భాషను మరో భాషపై రుద్దడాన్ని సహించబోమని, భవిష్యత్తులో భాష పేరుతో కన్నడిగులకు అన్యాయం జరగకుండా చూడాలని ఆయన స్పష్టం చేశారు.

# రైతులను ఆదుకోవడంలో కూటమి విఫలం

సగటున రోజుకు 8 మంది రైతులు, రైతు కూలీలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. వ్యవసాయ రంగంలో ఉన్న సంక్షోభమే ఈ ఆత్మహత్యలకు కారణం. విపత్తులు వచ్చినా ప్రభుత్వం మాటలు తప్ప.. లబ్ధి చేకూర్చడం లేదు. ఎన్నికల ముందు రైతులకు, రైతు కూలీలకు అనేక హామీలు ఇచ్చారు. చంద్రబాబు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేసి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు. అరకొర మినహా ఏ పంటకు గిట్టుబాటు ధరలు లేవని అన్నారు. మూడు లక్షల కోట్లకు పైగా అప్పులు తెచ్చినా ధరల స్థిరీకరణ నిధికి రూ.3,000 కోట్లు కూడా కేటాయించలేదు. వైఎస్సార్, జగన్ పరిపాలనలో రైతే రాజు అన్నట్లుగా పరిస్థితులు ఉండేవి. క్రాప్ ఇన్సూరెన్స్ డబ్బులు చెల్లించక రైతులు విపత్తులతో నష్టపోయారు.

# డ్రగ్స్ తీసుకుంటూ పట్టుబడ్డ ఎంపి

పార్లమెంట్ చరిత్రలో డ్రగ్స్ తీసుకుంటూ పట్టుబడ్డ ఎంపీ పుట్టా మహేషే అని మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ విమర్శించారు. ఈ వ్యవహారం పుట్టా మహేష్‌తో మొదలై, పుట్టా మహేష్‌తో ఆగిపోలేదన్నారు. ఇలాంటి వాటిపట్ల సీఎం చంద్రబాబు వ్యవరించిన తీరు అత్యంత దారుణం అని మండిపడ్డారు. తప్పు చేసిన వారిపట్ల చంద్రబాబు చర్యలు తీసుకోలేదని, అందుకే రాష్ట్రంలో విచ్చలవిడిగా డ్రగ్స్ దందాలు జరుగుతున్నాయని ఫైర్ అయ్యారు. ఈ ప్రభుత్వం అత్యాచారాలు, మోసాలపై కమిటీలు వేసి కాలయాపన చేస్తోందన్నారు. కోనేటి ఆదిమూలం మహిళపై లైంగిక దాడిచేస్తే చర్యలు లేవని వైఎస్ జగన్ మండిపడ్డారు. 'డ్రగ్స్ తీసుకుంటూ టీడీపీ ఎంపీ పుట్టా మహేష్ పట్టుబడ్డాడు. ఇలాంటి వాటిపట్ల సీఎం చంద్రబాబు వ్యవరించిన తీరు అత్యంత దారుణం. ఒక పాలకుడిగా ఆయన వ్యవహరించలేదు. తప్పు చేసిన వారిపట్ల తయన చర్యలు తీసుకోలేదు. అందుకనే విచ్చలవిడిగా జరుగుతున్నాయి. అత్యాచారాం చేశారని, ఆపై మోసం చేశారని బాధితురాలు స్వయంగా ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేస్తే.. దానిపై కమిటీలు అంట. కోనేటి ఆదిమూలం మహిళ మీద దారుణమైన లైంగిక దాడిచేస్తే పంచాయితీ చేశారు. కేజీబీవీ మహిళా ప్రిన్సిపాల్ మీద వేధింపులకు పాల్పడ్డ ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ మీద నో యాక్షన్. మహిళలతో అశ్లీల వీడియో కాల్స్ చేసిన గుంటూరు ఈస్ట్ ఎమ్మెల్యే మీద నో యాక్షన్. చివరకు మంత్రి సంధ్యారాణి పీఏ మీదా నో యాక్షన్. ప్రస్తుత టీటీడీ ఛైర్మన్ మీదా నో యాక్షన్. వీడియో, ఫొటోలతో పట్టుబడ్డా.. నో యాక్షన్' అంటూ వైఎస్ జగన్ ÷ర్ అయ్యారు. 'ఆదినారాయణ రెడ్డి కొడుకు డ్రగ్స్ తీసుకుంటూ పట్టుబడితే నో యాక్షన్. ఇలాంటి వాటికి వత్తాసు పలికే భావన సీఎం చంద్రబాబుకు ఉంది కాబట్టే.. ఇలాంటివి జరుగుతున్నాయి. తన కొడుకు స్విమ్మింగ్ పూల్స్ వద్ద తాగుతూ, తూలుతూ అమ్మాయిలతో డ్యాన్స్‌లు చూస్తే నో యాక్షన్. తన బావమరిది అమ్మాయిలకు ముద్దైనా పెట్టాలి, కడుపైనా చేయాలని అని బహిరంగంగా మాట్లాడితే నో యాక్షన్. చిన్నప్పుడు తాను ఇంతకంటే ఎక్కువే చేశానని చంద్రబాబు అన్నారు. చంద్రబాబు మైండ్ సెట్ ఎలాంటిదో ఇవన్నీ సూచిస్తున్నాయి. కేజీబీవీ మహిళా ప్రిన్సిపాల్ మీద వేధింపులకు పాల్పడ్డ ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ మీద నో యాక్షన్. లాగి చెంపకేసి ఒక్కటి పీకాల్సింది పోయి... చేసిందేమిటన్నారు. చంద్రబాబు మైండ్ సెట్ ఎలాంటిదో ఇవన్నీ సూచిస్తున్నాయి. వీళ్లకు ప్రజలకు మంచి చేయాలన్న మైండ్ సెట్ లేదు' అంటూ వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఇజ్రాయెల్ సృష్టించిన ఈ యుద్ధంతో మనకేం ప్రయోజనం?: అమెరికా కీలక అధికారి రాజీనామా



ఇరాన్‌పై డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం చేస్తున్న ఈ యుద్ధానికి మద్దతు ఇవ్వలేనంటూ అమెరికాకు చెందిన కీలక అధికారి ఒకరు రాజీనామా చేశారు. అమెరికా జాతీయ ఉగ్ర నిరోధక కేంద్రం డైరెక్టర్‌గా ఉన్న జో కెంట్ తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఇరాన్ మన దేశానికి తక్షణ ముప్పు ఏమీ కలిగించలేదని అన్నారు. ఇజ్రాయెల్ ఒత్తిడి కారణంగానే ఈ యుద్ధం ప్రారంభమైందని అన్నారు. యుద్ధం కోసం ఇజ్రాయెల్‌తో పాటు దాని శక్తిమంతమైన అమెరికన్ లాబీ నుంచి ఒత్తిడి వచ్చిందని ఆరోపించారు. తాను చాలా ఆలోచించిన తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నానని అన్నారు. ఇరాన్, ఇజ్రాయెల్-అమెరికా యుద్ధం 18వ రోజుకు చేరుకుంది. ఒకవైపు హర్మూజ్‌ను రక్షించడానికి అన్ని దేశాలు కలిసి రావాలని ట్రంప్ విజ్ఞప్తి చేస్తుండగా, ఎవరూ ముందుకు రావడం లేదు. ఇలాంటి తరుణంలో కీలక అధికారి రాజీనామా చేయడం గమనార్హం.ఈ మేరకు జో కెంట్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు లేఖ రాశారు. మూడు అధ్యక్ష ఎన్నికల సందర్భంగా మీరు ప్రచారం చేసిన విలువలకు, మొదటి హయాంలో అమలు చేసిన విదేశాంగ విధానాలకు మద్దతుగా ఉన్నానని ఆ లేఖలో పేర్కొన్నారు. ఈ యుద్ధాలు మన పౌరులు, సైన్యం ప్రాణాలు తీయడంతో పాటు దేశ సంపదను క్షీణింపజేశాయని ఆందోళన వ్యక్తం చేశారు. కానీ ఇటీవల ఉన్నతస్థాయి ఇజ్రాయెల్ అధికారులు, అమెరికన్ మీడియాలోని ప్రభావవంతమైన కొందరు వ్యక్తులు ఇరాన్ విషయంలో తప్పుడు ప్రచారాన్ని ప్రారంభించారని పేర్కొన్నారు. ఇది 'అమెరికా ఫస్ట్' అనే నినాదాన్ని దెబ్బతిసి, ఇరాన్‌తో యుద్ధానికి వెళ్లేలా చేసిందని వాపోయారు. ఇరాన్ అణుకేంద్రాలు అమెరికాకు తక్షణ ముప్పుగా పరిణమించిందని, ఇప్పుడు దాడి చేస్తే విజయం సాధించవచ్చని నమ్మించారని ఆరోపించారు. గతంలో ఇరాక్, ఇప్పుడు ఇరాన్ యుద్ధంలోకి అమెరికన్లను లాగడానికి ఇజ్రాయెల్ ఎత్తుగడలు వేసిందని అన్నారు. ఇలాంటి తప్పులను అమెరికా ప్రభుత్వం మళ్లీ చేయవద్దని కోరారు. 11 సార్లు యుద్ధానికి వెళ్లిన ఒక సైనికుడిగా, ఇజ్రాయెల్ సృష్టించిన యుద్ధంలో భార్యను కోల్పోయిన వ్యక్తిగా చెబుతున్నానని, ఇజ్రాయెల్ సృష్టించిన యుద్ధాలు అమెరికాకు ఏమాత్రం ప్రయోజనం చేకూర్చవని పేర్కొన్నారు. ఇలాంటి యుద్ధాలకు అమెరికన్ పౌరులను పంపించడాన్ని తాను సమర్థించలేనని అన్నారు. మనం ఇరాన్‌లో ఏం చేస్తున్నాం, ఎవరి కోసం చేస్తున్నామో పునరాలోచించుకోవాలని ట్రంప్‌కు రాసిన లేఖలో కెంట్ పేర్కొన్నారు.

# శ్రీశైలం దేవస్థానంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ పై ప్రత్యేక దృష్టి..






**రోడ్డుకు ఇరువైపులా పార్కింగ్ చేసిన వాహనాలను టోయింగ్ వెహికల్స్ ద్వారా పార్కింగ్ ప్రదేశాలకు తరలింపు... భక్తులు తమ వాహనాలను పార్కింగ్ ప్రదేశాలలో మాత్రమే నిలుపుకోవాలని పోలీసు అధికారుల విజ్ఞప్తి....**

శ్రీశైలం మార్చి 17 (నంది పత్రిక) నంద్యాల జిల్లాలోని శ్రీశైల క్షేత్రం నందు ఉగాది మహోత్సవాలు జరుగుతున్న సందర్భంగా వివిధ రాష్ట్రాల నుంచి శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారిని దర్శనం నిమిత్తం విచ్చేయుచున్న భక్తులతో శ్రీశైల క్షేత్రం రద్దీగా మారింది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని భద్రతాపరంగా పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్ ఫూరా గారి ఆదేశాలమేరకు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ చీ. యుగంధర్ బాబు గారి ఆధ్వర్యంలో శ్రీశైల క్షేత్రం నందు పోలీస్ అధికారులు భక్తులకు ట్రాఫిక్ అంతరాయం లేకుండా వాహనాల క్రమబద్ధీకరణకు మొబైల్ వాహనాలను ఉపయోగించడం మరియు ఇదివరకే రోడ్లపై వాహనాలు నిలపరాదని మీడియా ద్వారా మరియు దేవస్థానం వారి మైక్ అనౌన్స్మెంట్ ద్వారా తెలియజేయడం జరిగింది. కానీ కొంతమంది వాహనదారులు ఇతర వాహనాలకు ఇబ్బందికరంగా ట్రాఫిక్ అంతరాయం కలిగేలా రోడ్డుకు ఇరువైపులా వాహనాలు పార్క్ చేసుకోవడం జరిగింది.సదరు వాహనాలను పోలీస్ అధికారులు టోయింగ్ వెహికల్స్ ద్వారా పార్కింగ్ ప్రదేశాలకు తరలించడం జరుగుతుందని తెలియజేశారు. కావున భక్తులు తమ వాహనాలను రోడ్డుకు ఇరువైపులా పార్కింగ్ చేసుకోకుండా రింగ్ రోడ్డు వైపు గల విశాలమైన పార్కింగ్ ప్రదేశాలలో మరియు ఆర్టీసీ బస్టాండ్ వైపు గల పార్కింగ్ ప్రదేశాలలో మాత్రమే నిలుపుకోవాలని పోలీసు అధికారులు తెలియజేయడం జరుగుతుంది.






# ఆహార భద్రత ప్రమాణాల చట్టం 2026 పై అవగాహన సదస్సు



శ్రీశైలం మార్చి 17(నంది పత్రిక) ఉగాది ఉత్సవాల సందర్భంగా శ్రీశైలం క్షేత్రంలోని లోని హోటల్స్, రెస్టారెంట్లు, బేకరీలు మరియు స్వీట్ షాప్స్ నిర్వహిస్తున్న వ్యాపారస్తులకు ఆహార భద్రతపై అవగాహన కల్పించే ఉద్దేశంతో జిల్లా ఫుడ్ సేఫ్టీ ఇన్స్పెక్టర్ వేంకట రాముడు, ఫుడ్ సేఫ్టీ అధికారి ఖాసిం వలి, రాజగోపాల్, లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్ అనిత, సివిల్ సప్లై తాసిల్దారు శ్రీనివాసరావు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఆహార భద్రత ప్రమాణాల చట్టం2026 ప్రకారం ఆహార పదార్థాలలో కల్తీని నివారించడం, పరిశుభ్రత పాటించడం, శ్రీశైల క్షేత్రానికి వచ్చే భక్తులకు నాణ్యమైన ఆహారాన్ని అందించడం వంటి అంశాలపై అధికారులు వ్యాపారస్తులకు వివరించారు. అలాగే హోటల్స్, రెస్టారెంట్లు, బేకరీలు మరియు స్వీట్ షాప్స్ యజమానులు ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, ఆహార పదార్థాల తయారీ, నిల్వ మరియు విక్రయంలో పరిశుభ్రత ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. ఆహారంలో కల్తీకి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఫుడ్ సేఫ్టీ అధికారులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్రీశైల క్షేత్రానికి చెందిన పలు హోటల్, రెస్టారెంట్, బేకరీ మరియు స్వీట్ షాప్స్ వ్యాపారస్తులు పాల్గొన్నారు.



# జాతీయస్థాయి దివ్యాంగ క్రీడాకారుడు గౌతమ్ ను సత్కరించిన ఐఎంఏ రాష్ట్ర నాయకులు

**ఆర్థిక సహకారం అందజేసిన ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బాలరాజు దివ్యాంగ క్రీడాకారులకు సహకారం అందజేసి ప్రోత్సహిస్తాం: నంద్యాల జిల్లా పారా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టటీర్ రవి కృష్ణ**

నంద్యాల సిటీ బ్యూరో మార్చి 17 ( నంది పత్రిక ) ఈనెల 18వ తేదీ నుండి 21వ తేదీ వరకు ఒరిస్సా రాష్ట్రంలోని భువనేశ్వర్ లో జరగనున్న 24వ జాతీయ పారా ( దివ్యాంగ) అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ పోటీలలో షాట్ పుట్ విభాగంలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో విజేతగా నిలిచి రాష్ట్రం తరఫున పాల్గొనేందుకు ఎంపికైన నంద్యాల జిల్లా దివ్యాంగ క్రీడాకారుడు గౌతమ్ ను ఐఎంఏ రాష్ట్ర నాయకులు ఘనంగా సత్కరించారు.

నంద్యాల జిల్లా పారా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ ఆధ్వర్యంలో స్థానిక మధుమణి సమావేశ భవనంలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బాలరాజు, రాష్ట్ర ఐఎంఏ ప్రెసిడెంట్ ఎలెక్ట్ డాక్టర్ పి.ఎస్. శర్మ, రాష్ట్ర ఐఎంఏ ఉపాధ్యక్షులు ఏవి సుబ్బారెడ్డి, రాష్ట్ర ఐఎంఏ ప్రధాన కార్యదర్శి సుభాష్ చంద్రబోస్, ఐఎంఏ రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు డాక్టర్ పనిల్ కుమార్, డాక్టర్ సునీల్ కుమార్, రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఫణిధర్ లు గౌతమ్ ను శాలువా, జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బాలరాజు గౌతమ్ కు రెండు వేల రూపాయల నగదు సహకారం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలరాజు మాట్లాడుతూ దివ్యాంగులను అన్ని రంగాలలో ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని అన్నారు. నంద్యాల వైద్యులు దివ్యాంగులకు అందిస్తున్న సేవలు దేశంలోనే ఆదర్శప్రాయం అని కొనియాడారు. డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ గౌతమ్ జాతీయస్థాయిలో కూడా విజేతగా నిలిచి రాష్ట్రానికి నంద్యాల జిల్లాకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.దివ్యాంగులలో క్రీడల పట్ల ఆసక్తి ఉన్నవారు నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.




# ప్యాపిలి గ్రామ పంచాయతీ వేలంపాటలు పూర్తి: రూ. 12.66 లక్షలకు దక్కించుకున్న గొల్ల రామ్మోహన్



ప్యాపిలి -నంది పత్రిక ప్యాపిలి గ్రామ పంచాయతీ పరిధిలోని పలు ఆదాయ వనరులకు సంబంధించి మంగళవారం బహిరంగ వేలంపాటలు నిర్వహించారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను వారపు సంత మార్కెట్, దినసరి కూరగాయల మార్కెట్, బస్టాండ్ రుసుము వసూలు మరియు కబేల నిర్వహణ హక్కుల కోసం ఈ వేలం నిర్వహించారు.

**పోటీగా సాగిన వేలం** ఈ వేలంపాటలో మొత్తం 8 మంది పాటదారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. తీవ్ర పోటీ మధ్య సాగిన ఈ వేలంలో గొల్ల రామ్మోహన్ అనే వ్యక్తి రూ. 12,66,000/- పన్నెండు లక్షల అరవై ఆరు వేల రూపాయలు కు హెచ్చు పాట పాడుకొని వేలం దక్కించుకున్నారు.

**పర్యవేక్షణలో అధికారులు** ఈ కార్యక్రమాన్ని డోన్ డివిజనల్ పంచాయతీ అధికారి నరసింహ రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో ప్రభాకర్ సమక్షంలో పారదర్శకంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వ నిబంధనల ప్రకారం వేలం నిర్వహించినట్లు తెలిపారు.

**ఈ కార్యక్రమంలో**ప్యాపిలి గ్రామ ఉపసర్పంచ్ భువనేశ్వర్ రెడ్డి పంచాయతీ అభివృద్ధి అధికారి శివ కుమార్ గౌడ్ గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు ఇతర గ్రామస్తులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎన్ఎండి ఫిరోజ్




నంద్యాల సిటీ బ్యూరో మార్చి 17 ( నంది పత్రిక ) నంద్యాల నియోజకవర్గంలో మంత్రి ఫరూక్ తనయుడు నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్ ప్రజలకు నేనున్నానంటూ భరోసా కల్పిస్తున్నారు. ప్రజలు ఆపద సమయాల్లో అందించే మెడికల్ రీయబర్స్మెంట్ ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు ఈరోజు నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) లో గత 4 రోజుల కిందట మంత్రి ఫరూక్ గారు ఇచ్చిన తర్వాత మిగిలిన 24 చెక్కులను బాధ్యత కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగిందన్నారు ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గ వ్యాప్తంగా 23 వ సారి 33 లక్షల 57 రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధ్యత కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగిందని తెలిపారు . కూటమి ప్రభుత్వం అనారోగ్యంతో వైద్యం చేయించుకున్న లబ్ధిదారులకు ఆర్థికంగా ఆదుకునేందుకు సహాయ నిధిని అందిస్తున్నట్లు తెలిపారు . నంద్యాల టౌన్ , నంద్యాల మండలం మరియు గోస్పాడు మండల ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందించారు . ముఖ్యమంత్రి సహాయ నిధిని అందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, మంత్రులు నారా లోకేష్ , ఎన్ఎండి ఫరూక్ లతో పాటు ఫిరోజ్ , ఫయాజ్ లకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మార్క్ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసిరెడ్డి , టిడిపి రాష్ట్ర కార్యదర్శి జిల్లెల్ల శ్రీరాములు , వంటలగల భాస్కర్ రెడ్డి, ఎం కృష్ణాపురం బాలిశ్వర్ రెడ్డి , శేఖర్ రెడ్డి, యాలూరు వెంకట్ రెడ్డి, గోస్పాడు విశ్వనాథరెడ్డి, మాజీ కౌన్సిలర్లు కృపాకర్, సుంకన్న , నెహ్రూ నగర్ వేమారెడ్డి , క్లస్టర్ ఇంచార్జ్ కామిని మల్లికార్జున , 19 టీడీపీ ఇంచార్జ్ షేక్ మహమ్మద్ రఫీ (మున్నా) మరియు టిడిపి నాయకులు పాల్గొన్నారు



# విద్యార్థుల సంక్షేమమే మా ప్రభుత్వ ప్రాధాన్యం: డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి



నంది పత్రిక -డోన్ విద్యార్థుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని డోన్ నియోజకవర్గ శాసనసభ్యులు కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం ప్యాపిలి మండల కేంద్రంలోని అంబేద్కర్ ఎస్సీ రెసిడెన్షియల్ పాఠశాల మరియు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు, విద్యార్థులకు అందుతున్న వసతులను ఆయన స్వయంగా పర్యవేక్షించారు. తొలుత అంబేద్కర్ ఎస్సీ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే, నేరుగా విద్యార్థులతో ముచ్చటించారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా రుచిగా ఉంటుందా అని ఆరా తీశారు. అనంతరం వంటశాలను పరిశీలించి, మధ్యాహ్న భోజన నాణ్యతను తనిఖీ చేశారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై అడిగి తెలుసుకున్నారు.

**అధికారులకు హెచ్చరిక** వసతి, ఆరోగ్యం, తాగునీటి విషయంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ: విద్యార్థులకు పౌష్టికాహారం, పరిశుభ్రమైన తాగునీరు అందించడంలో ఎటువంటి అలసత్వం వహించరాదు.

ఆహార నాణ్యత విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదు.

విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని కేజీబీవీలో తనిఖీ అనంతరం పట్టణ సమీపంలోని కేజీబీవీ పాఠశాలను సందర్శించిన కోట్ల, అక్కడ వంటశాలలను, పరిసరాల శుభ్రతను పరిశీలించారు. పారిశుధ్యంపై సంతృప్తి వ్యక్తం చేస్తూనే, మరింత మెరుగైన వసతులు కల్పించాలని సిబ్బందికి సూచించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వారికి నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, స్థానిక నాయకులు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# శ్రీశైలం నీటిని సంరక్షించి రాయలసీమ సాగు, త్రాగునీటి హక్కులను కాపాడాలి.

**కేసి కెనాల్ ఆయకట్టుకు తక్షణమే నీటిని విడుదల చేసి పంటలను కాపాడాలి.**

**జిల్లా కలెక్టర్ గారికి బొజ్జా దశరథరామిరెడ్డి వినతి**

నంద్యాల సిటీ బ్యూరో మార్చి 17 ( నంది పత్రిక ) శ్రీశైలం ప్రాజెక్టు జల నిర్వహణపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గారికి రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి సవివరమైన వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సమితి ఉపాధ్యక్షులు యర్రం శంకర రెడ్డి, కార్యవర్గ సభ్యులు నిట్టూరు సుధాకర్ రావుతో కలిసి మంగళవారం ఉదయం కలెక్టర్ కార్యాలయంలో సమావేశమై రాయలసీమ హక్కులకు సంబంధించిన పలు జీ.ఓలు మరియు కీలక అంశాలను కలెక్టర్ గారి దృష్టికి తీసుకువచ్చారు. కేసీ కెనాల్‌కు సంబంధించి అమల్లో ఉన్న ప్రభుత్వ ఉత్తర్వులు, బచావత్ ట్రిబ్యునల్ నిబంధనలు మరియు రాష్ట్ర విభజన చట్టంలోని విధానాలను వివరిస్తూ వాటిని పరిగణలోకి తీసుకుని నీటి విడుదలపై తగిన నిర్ణయం తీసుకోవాలని వారు కోరారు. సాగునీటి సలహా మండలి సమావేశానికి ముందుగానే రైతులు విస్తృతంగా రబి పంటలు సాగు చేసిన నేపథ్యంలో, కేసీ కెనాల్ ఆయకట్టుకు ముచ్చుమర్రి మరియు మల్యాల ఎత్తిపోతల పథకాల ద్వారా తక్షణమే నీటిని విడుదల చేసి పంటలను రక్షించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా కుందూ నది పరివాహక ప్రాంతంలో నంద్యాల వరకు త్రాగునీటి అవసరాల కోసం అలగనూరు కాలువ ద్వారా నీటి సరఫరా చేయాలని సూచించారు. ఈ సంవత్సరం శ్రీశైలం రిజర్వాయర్‌కు సమృద్ధిగా నీటి ప్రవాహం వచ్చిన నేపథ్యంలో, ప్రాజెక్టు నిబంధనల ప్రకారం 854 అడుగుల కనీస నీటి మట్టం కంటే దిగువకు నీటిని విడుదల చేయకుండా, విద్యుత్ ఉత్పత్తిని తక్షణమే నిలిపివేసి నీటిని నిల్వ ఉంచాలని కోరారు. రాబోయే సంవత్సరంలో వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశమున్నందున ముందస్తు జాగ్రత్తగా నీటిని సంరక్షించడం అత్యవసరమని తెలిపారు. త్రాగునీరు మరియు సాగునీటికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు రాయలసీమ ప్రాంత నీటి హక్కులను కాపాడుతూ భవిష్యత్తులో నీటి సంక్షోభం తలెత్తకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని, కేసీ కెనాల్‌కు మరో తడవ నీటి విడుదల చేపడతామని ఈ సందర్భంగా కలెక్టర్ రాజకుమారి గారు హామీ ఇచ్చారు.



# అర్హులైన పేదలకు ఇల్లు స్థలాలు, ఇవ్వాలి..

### 24న బద్వేల్ ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరసన ధర్నా :సిపిఐ

### ఎన్నికలలో హామీలలో భాగంగా పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు పల్లె ప్రాంతాలలో మూడు సెంట్లు ఇవ్వాలి.



**బద్వేల్ మార్చి 17నంది పత్రిక :** భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర పిలుపులో బాగంగా పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్ల ఇంటి స్థలం ఇవ్వాలనే ప్రధాన డిమాండ్ తో మార్చి 24న బద్వేల్ ఆర్డీవో కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ధర్నా చేపడుతున్నట్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వద్దమాను వీరశేఖర్ సిపిఐ బృందంగా గోడపత్రాలు విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా సీపీఐ నాయకులు మాట్లాడుతూ మాట్లాడుతు గత ఎన్నికల సందర్భంగా కూటమి ప్రజలకు ఇచ్చిన ప్రధాన డిమాండు పేద ప్రజలకు పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్ల ఇంటి స్థలంతో పాటు ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తామని, రెండు ఎకరాల బంజర భూమి ఇస్తామని ప్రకటించి ఎన్నికలు పూర్తయి రెండు సంవత్సరాల కావస్తున్న రాష్ట్ర ప్రభుత్వం చీమ కుట్టనట్లు లేకపోవడం బాధాకరమన్నారు.అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా భూమిలేని నిరుపేదలకు సాగుభూమి పంపిణీ చేయాలని, గతంలో టిడ్కో లబ్ధిదారులు ప్రజల చేత రాష్ట్ర ప్రభుత్వాలు డీడీలు చెల్లించుకుని అవి దాదాపు 80 శాతం నిర్మాణం పూర్తయినప్పటికీ రెండు ప్రభుత్వాల కొట్లాటాల మధ్య పేద ప్రజలకు టిట్కో ఇల్లు నేటికీ అందుబాటులోకి రాలేదని మండిపడ్డారు టిడ్కో ఇల్లు నిర్మాణం పూర్తయినప్పటికీ వాటిని పేద ప్రజలకు డీడీలు చెల్లించినటువంటి వారికి ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని ఇప్పుడు అవి పాతబడి కోల్పోయే స్థితికి ఉన్నాయన్నారు.. ఎవరైతే టిడ్కో ఇల్లా కోసం డీడీలు చెల్లించారో వారికి తక్షణమే టిడ్కో ఇల్లు స్వాధీనం చేయాలని డిమాండ్ చేశారు బద్వేల్ నియోజకవర్గంలో అధిక సంఖ్యలో పేదరికంతో పేదలు, బడుగు, బలహీను వర్గాలు బాడుగ ఇంట్లో ఉండి ఇంటి అద్దె చెల్లించలేక పోతున్నారని కూటమి ప్రభుత్వ ఎన్నికల వాగ్దానాలు అమలు చేయాలి!అర్హులైనవారికి రేషన్ కార్డులు, పెన్షన్లు ఇవ్వాలని అంతేకాకుండా పట్టణాల్లో, గ్రామాల్లో దళితవాడల్లో శ్మశానవాటికలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు 24వ తేదీ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా బద్వేల్ ఆర్డీవో కార్యాలయం వద్ద వేలాదిమందితో పెద్ద ఎత్తున ధర్నా కు కదలి రావాలని, భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ బద్వేల్ ఏరియా సమితిగా ప్రజలకు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్, పట్టణ కార్యదర్శి బాలు,సహాయ కార్యదర్శులు ఇమ్మానియేల్, పీవీ రమణ, కార్యవర్గ సభ్యులు పడిగ వెంకటరమణ, కోడూరు కేశవ, పొంగూరు నాగరాజు,విజయమ్మ, గూడూరు పెంచలయ్య, నాగేష్, తదితరులు పాల్గొన్నారు

# వ్యవసాయానికి ఊపిరి



**బండి ఆత్మకూరు నంది పత్రిక మార్చి 17:** వ్యవసాయానికి కూటమి ప్రభుత్వం ఊపిరి పోస్తోందని బండి ఆత్మకూరు తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షుడు బైరెడ్డి లక్ష్మిరెడ్డి పేర్కొన్నారు. రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం గురించి రైతులకు వివరించే విధంగా కరపత్రాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. వ్యవసాయంలో అన్నదాతలు అనుసరించాల్సిన పంచ సూత్రాల ను గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ అధికారి సింధు, తెలుగుదేశం పార్టీ నాయకులు జాకీర్ ఖాన్, అంజాత్ ఖాన్, నాగేశ్వరరావు, నందయ్య,బూత్ కన్వీనర్ అలీ తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా బండి ఆత్మకూరు మండలంలోని బి కోడూరు, నారాయణపురం, పార్నపల్లి, చిన్నదేవలాపురం, కడమల కాలువ,ఈ ర్నపాడు గ్రామాలలో తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తలు, జనసేన పార్టీ నాయకులు, బిజెపి మండల అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి తదితరులు గ్రామాలలో రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి గురించి ప్రజలకు వివరించారు.

# మహిళలకు చీరలు పంపిణీ





**నంద్యాల ప్రతినిధి. మార్చి 17 . (నంది పత్రిక ):**భాను స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు లయన్ దనాల రవికాంత్ బాబు ఆధ్వర్యం లో రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం మహిళలకు, దూదేకుల మహిళలకు చీరలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ఆర్థిక సహాయం చేసిన దాతలు దేవరగుట్టు మాబుబాష , షబ్బీర్ , ఖాద్రి ,నిజాముద్దీన్ , కేశవ ఆచారి , వెంకట సుబ్బయ్య , దూదేకుల హుస్సేన్ బీ , జాహిద బేగం వీరికి నా హృదయపూర్వక ధన్యవాదా లు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మా నాన్న ధనాల గంగరాజు చేతుల మీదుగా మహిళలకు చీరలు పంపిణీ చేయడం జరిగింది .భాను స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు లయన్ దనాల రవికాంత్ బాబు మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా పేదలకు సేవ చేయడమే భాను సంస్థ లక్ష్యం అని చెప్పడం జరిగింది .ఈ కార్యక్రమం లో పాల్గొన సభ్యులు ధనాల శ్వేత, విజయ్ పాల్, వరప్రసాద్, కరీం, తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీలకు అండగా కూటమి ప్రభుత్వం





### -ఇమాములు, మౌజన్ లకు 24 గంటల వ్యవధిలో అకౌంట్లకు గౌరవ వేతనం జమ

### -చంద్రబాబు మైనారిటీ ల పక్షపాతి

### -హామీలను నెరవేర్చడమే లక్ష్యం

### -రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్

**అమరావతి, మార్చి 17. నంది పత్రిక:** రాష్ట్రంలోని మైనారిటీల అభివృద్ధికి,సంక్షేమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కార్యాచరణ బద్ధంగా కృషి చేస్తున్నదని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు.మైనారిటీలకు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చడమే లక్ష్యంగా కూటమి ముందుకెళుతున్నదని మంగళవారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.రంజాన్ పర్వదినానికి రెండు రోజులు ముందే రాష్ట్రంలోని ఇమాములు, మౌజన్ లకు ఒకేసారి 6 నెలల గౌరవ వేతనం చెల్లించేందుకు ప్రభుత్వం రూ. 45 కోట్లు విడుదల చేయడమే కాకుండా, కేవలం 24 గంటల లోపలే ఆ మొత్తాన్ని వారి అకౌంట్లకు జమ చేయడం జరిగిందని మంత్రి ఫరూక్ తెలిపారు. విజయవాడ ఏ-కన్వెన్షన్ సెంటర్ లో 16వ తేది సాయంత్రం జరిగిన రాష్ట్రస్థాయి ఇఫ్తార్ విందులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ఇమాములు,మౌజన్ల గౌరవ వేతనం నిమిత్తం రూ.45 కోట్లు విడుదల చేస్తున్నట్లు వెల్లడించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు.ఇఫ్తార్ విందులో సీఎం చంద్రబాబు హామీ ఇచ్చిన కొన్ని గంటల్లోనే నిధుల విడుదల చేస్తూ అదే రోజు రాత్రే మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి సిహెచ్ శ్రీధర్ జీవో జారీ చేశారని మంత్రి వెల్లడించారు. ఒకేసారి గత ఆరు నెలల బకాయిలను రంజాన్ సందర్భంగా ఒకేసారి కూటమి ప్రభుత్వం విడుదల చేసిందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా 10,000 మంది ఇమామ్‌లు, మౌజన్‌ల ఖాతాల్లోకి నేరుగా నగదు జమ ప్రక్రియ ను 24 గంటల పూర్తి చేయడం కూడా జరిగిందని కూడా మంత్రి తెలిపారు.ఇందులో భాగంగా 5,000 మంది ఇమామ్‌లకు ఆరు నెలల వేతనం కింద రూ.30 కోట్ల చెల్లింపులు,5,000 మంది మౌజన్లకు ఆరు నెలల వేతనం కింద రూ.15 కోట్లు మొత్తాన్ని వారి అకౌంట్లకు జమ చేయడం జరిగిందన్నారు. మైనారిటీల పక్షపాతిగా సీఎం చంద్రబాబు వారి సంక్షేమం, అభివృద్ధి కోసం 24 గంటలు కృషి చేస్తున్నారని అన్నారు. రంజాన్ పర్వదినానికి రెండు రోజుల ముందే ఇమాములు, మౌజన్ లకు రూ. 45 కోట్లు మొత్తాన్ని గౌరవ వేతనం చెల్లింపు పట్ల రాష్ట్రంలోని ముస్లిం మైనార్టీల తరఫున సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు.మైనారిటీల పట్ల కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న చిత్తశుద్ధికి ఇదే నిదర్శనమని మంత్రి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నిటినీ నెరవేర్చడమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని, మైనారిటీల పక్షపాత ప్రభుత్వంగా వారి సంక్షేమానికి ప్రభుత్వం ఆహర్నిశలు కృషి చేయడం జరుగుతుందని మైనారిటీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ స్పష్టం చేశారు.

# జిల్లాలో గ్యాస్ కొరత లేదు..!!

### జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా



**వై.ఎస్.ఆర్ కడప జిల్లా, బ్యూరో చీఫ్ మార్చి 17: నంది పత్రిక** గ్యాస్ సరఫరాపై కొన్ని సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వదంతులు నమ్మవద్దని, అందులో ఏ మాత్రం వాస్తవం లేదని, జిల్లాలో ఎలాంటి గ్యాస్ కొరత లేదని జిల్లా జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలు నందు సంభందిత అధికారులతో కలసి విలేకరుల సమావేశం నిర్వహించారు. . ఈ సందర్భంగా జెసి డా. నిధి మీనా మాట్లాడుతూ.. జిల్లాలోని 58 గ్యాస్ ఏజెన్సీలకు ప్రత్యేక అధికారులను నియమించినట్లు తెలిపారు. అలాగే సంభందిత డివిజనల్ అధికారులను పర్యవేక్షణాధికారులుగా నియమించమన్నారు. జిల్లా మరియు డివిజనల్ స్థాయిలో కంట్రోల్ రూములను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అసత్య ప్రచారాలు నమ్మి వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. వినియోగదారుల అవసరాలకు తగిన విధంగా యల్.పి.జి. నిల్వలు అందుబాటులో ఉండేలా పటిష్ట చర్యలు చేపడుతామని తెలిపారు. జిల్లాలో గృహ అవసరాల వినియోగ గ్యాస్ కొరత ఎలాంటి పరిస్థితుల్లోనూ ఉండదన్నారు. గ్యాస్ కంపెనీల ద్వారా సరఫరా సాధారణంగానే కొనసాగుతుందని ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. గ్యాస్ కొరత వస్తుందనే ఉద్దేశంతో వెంట వెంటనే ఆన్లైన్లో గ్యాస్ బుకింగ్ చేయడానికి వెబ్ పోర్టల్ అనుమతించదని కేవలం 25/45 రోజులు (పట్టణ/గ్రామీణ వినియోగదారులు) గడువులో మాత్రమే గ్యాస్ బుకింగ్ చేసుకోవాలని వినియోగదారులకు సూచించారు. గృహ అవసరాలు, సంక్షేమ వసతి గృహాలు మరియు ఇతర అత్యవసర సేవలకు గ్యాస్ సరఫరాలో నిలుపుదల ఉండదని స్పష్టం చేశారు. అవసరానికి మించి గ్యాస్ సిలిండర్ల ను నిల్వ చేయడం లేదా కొనుగోలు చేయడం చేయరాదన్నారు. ప్రభుత్వం మరియు జిల్లా పాలన యంత్రాంగం నిరంతరం పర్యవేక్షిస్తున్నాయన్నారు. ప్రజలు అపోహలను నమ్మకుండా అధికారిక సమాచారం మాత్రమే విశ్వసించాలన్నారు. గృహ అవసరాలకు వినియోగించే సిలిండర్లను (14.21 ఖస్త్ర) వాణిజ్యఅవసరాల కోసం తరలించిన/ వినియోగించిన అట్టి వారిపై నిత్యావసరాల చట్టం 1955, ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సంప్రదించవలసిన అధికారులు...: జిల్లా స్థాయి( వైయస్సార్ కడప డిస్ట్రిక్ట్)
కలెక్టర్ కంట్రోల్ రూమ్ 08562-246344 కడప డివిజన్
రోహిత్, సీనియర్ అసిస్టెంట్, ఆర్డీవో కార్యాలయం 9966225191 బద్వేల్ డివిజన్
ఖాజా, జుణవీ, ఆర్డీవో కార్యాలయం 8978089263 జమ్మలమడుగు డివిజన్
ప్రసన్నకుమార్, కంప్యూటర్ ఆపరేటర్ 9502836762
పులివెందుల డివిజన్ సుబ్బయ్య, సీనియర్ అసిస్టెంట్ 9963464408
రాజంపేట డివిజన్ హరిత, రీసర్వే డిప్యూటీ తహసీల్దార్ 7288840563
ఈ సమావేశంలో డిఎస్ఓ రఘురాం, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలను ఉధృతం చేస్తాం



### సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె. రామాంజనేయులు

**నంద్యాల ప్రతినిధి. మార్చి 17 . (నంది పత్రిక ):**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సీపీఐ రాజీలేని పోరాటాలను ఉధృతం చేస్తుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె. రామాంజనేయులు స్పష్టం చేశారు. మంగళవారం స్థానిక జిల్లా సీపీఐ కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు భాస్కర్ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా సమితి విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి ఎన్ రంగా నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ అమెరికా, ఇజ్రాయెల్ దేశాలు ఇరాన్ మీద ఏకధాటిగా యుద్ధం చేస్తూ ఆ దేశ అధ్యక్షుడిని చంపడం అత్యంత దుర్మార్గమైన చర్య అని ఆయన ఖండించారు. గతంలో వెనిజులా మీద దండెత్తి అరెస్టు చేయడం, ఇప్పుడు ఇరాన్ ముడిచమురు సంపద కోసం అణు ఆయుధాల సాకుతో ఆ దేశాన్ని ఆక్రమించుకోవాలని చూడటం అన్యాయమన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఇరాన్ అధ్యక్షుడి మరణానికి కనీసం సంతాపం కూడా ప్రకటించకపోవడాన్ని తప్పుబట్టారు. ఈ యుద్ధం వల్ల హార్మోజ్ జలసంధిలో నౌకాయానం నిలిచిపోతే భారత్‌కు రావాల్సిన ముడి చమురు, గ్యాస్, యూరియా దిగుమతులు దెబ్బతిని దేశం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోతుందని, తద్వారా నిత్యావసరాల ధరలు పెరిగి కొనుగోలుదారుల ఆర్థిక స్థితి క్షీణిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు మాట్లాడుతూ ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని మండిపడ్డారు. గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్ల స్థలం, ఇంటి నిర్మాణానికి రూ. 4 లక్షల ఆర్థిక సాయం ఏమైందని ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర సమితి పిలుపు మేరకు ఈ నెల 24వ తేదీన ప్రతి పేదవాడికి ఇంటి స్థలం ఇచ్చి, నిర్మాణానికి రూ. 5 లక్షలు అందించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సీపీఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు చేపట్టిన గడపగడపకు సీపీఐ, నిధుల సేకరణ కార్యక్రమాలను కార్యకర్తలు విజయవంతం చేశారని, పార్టీకి కార్యకర్తలే బలమైన పునాదులని కొనియాడారు. వచ్చే ఆరు నెలల్లో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ బలంగా పోటీ చేస్తుందని తెలిపారు. ఏప్రిల్ 6, 7 తేదీల్లో నందికొట్కూరు పట్టణంలో నిర్వహించబోయే ఏఐటీయూసీ నంద్యాల జిల్లా ప్రథమ మహాసభలను కార్మికులు, నాయకులు జయప్రదం చేయాలని కోరారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో భూస్వామ్య వ్యతిరేక పోరాటాలు నిర్వహించిన దివంగత చదువుల రామయ్య శతజయంతి ఉత్సవాలను ఏడాది పాటు నిర్వహిస్తామని, మార్చి 22న ప్రజానాట్యమండలి శిక్షణ తరగతులకు, ఏప్రిల్ 9న కొలిమిగుండ్ల రామ్ కో సిమెంట్ ఫ్యాక్టరీ ఎదుట రైతు సంఘం ఆధ్వర్యంలో జరిగే ధర్నాకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య హాజరవుతారని వివరించారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్ సుంకయ్య. మోటారాముడు. వై.భార్గవ్. నాగ రాముడు. సిపిఐ జిల్లా సమితి సభ్యులు.పి.మురళీధర్. జి లక్ష్మీదేవి భూమని శ్రీనివాసులు డి శ్రీనివాసులు నారాయణ ప్రతాపు సూర్యనారాయణ జి సోమన్న. సంజీవులు సూర్యనారాయణ హరినాథ్. శివయ్య.సామెలు, నారాయణ, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీదేవి, రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సుబ్బారెడ్డి, సోమన్న, ఆత్మకూరు తాలూకా కార్యదర్శి ప్రతాప్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ హరినాథ్, జిల్లా కార్యవర్గ, జిల్లా సమితి సభ్యులు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# నంద్యాలలో వైసీపీ నిరసన

## "కూటమి అంటేనే కల్తీ" అంటూ నేతల ధ్వజం..



**నంద్యాల సిటీ బ్యూరో మార్చి 17 ( నంది పత్రిక )** రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వ నేతల తీరుపై వైఎస్సార్సీపీ నాయకులు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పట్టణంలోని బొమ్మల సత్రం వద్ద ఉన్న డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం, కూటమి నేతల "అరాచకాలను" ఎండగడుతూ భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. తిరుమల తిరుపతి దేవస్థాన బోర్డు చైర్మన్ బి.ఆర్.కె. నాయుడు తన పదవికి కలంకం తెచ్చారని వైసీపీ నేతలు మండిపడ్డారు. పవిత్రమైన పదవిలో ఉంటూ ఆయనకు సంబంధించిన "రాసలీలల" వీడియోలు బహిర్గతం కావడం సిగ్గుచేటని విమర్శించారు. ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ డ్రగ్స్ కేసులో ఉన్నారని, ఇటువంటి వ్యక్తులు ప్రజాప్రతినిధులుగా ఉండటం దురదృష్టకరమని పేర్కొన్నారు. సనాతన ధర్మం గురించి మాట్లాడే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, టీటీడీ చైర్మన్ వ్యవహారంపై ఎందుకు నోరు విప్పడం లేదని ప్రశ్నించారు. తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకోకుండా, ప్రశ్నించిన వారిపై దాడులు, వేధింపులకు దిగుతున్నారని ఆరోపించారు. "కూటమి అంటేనే కల్తీ.. లడ్డూ కల్తీ అని నిరూపించలేకపోయారు కానీ, వీరి పాలనలో నైతికత మాత్రం పూర్తిగా కల్తీ అయిపోయింది." వైసీపీ నాయకులు తీవ్రంగా విమర్శించారు. వివాదాస్పద వీడియోల నేపథ్యంలో టీటీడీ చైర్మన్ బి.ఆర్.కె. నాయుడిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, డ్రగ్స్ కేసు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఏలూరు ఎంపీపై ప్రభుత్వం విచారణ జరిపించాలని, రాజకీయ వేధింపులు, దాడులను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు కారురవికుమార్, కౌన్సిలర్ మేస చంద్రశేఖర్, మాజీ కౌన్సిలర్లు సుబ్బరాయుడు, నంద్యాల అసెంబ్లీ క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు మనోజ్ కుమార్, వైసీపీ నాయకులు ఎర్రన్న, సాయిరాంరెడ్డి, బాస్కర్ రెడ్డి, మాలెపాటి ఆంజనేయులు, తిమ్మరాజు తదితరులు పాల్గొన్నారు..



# ఎంపీటీసీ వార్డు మెంబర్లకు శిక్షణ తరగతులు



**బనగానపల్లె మార్చి 17 నంది పత్రిక** జిల్లా పంచాయతీరాజ్ అభివృద్ధి శాఖ ఆదేశాల మేరకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మండల పరిధిలోని ఎంపిటిసిలు వార్డు మెంబర్లకు సామర్థ్య నిర్మాణము మరియు శిక్షణలు అనే అంశంపై ఒకరోజు శిక్షణ కార్యక్రమం ఎంపీడీవో ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎంపీటీసీ, వార్డు మెంబర్లు తమ పంచాయతీ పరిధిలో ఎటువంటి సామర్థ్యాన్ని కలిగి ఉండాలి ప్రభుత్వ నిధులను పంచాయతీల అభివృద్ధికి ఏ విధంగా ఖర్చు చేయాలి అనే అంశాలపై వివరించారు. ఈ శిక్షణ తరగతులకు మండల పరిధిలోని వార్డు మెంబర్లు ఎంపీటీసీలు పంచాయతీ కార్యదర్శులు హాజరయ్యారు.

# లచ్చనాయక్ అంత్యక్రియల్లో పాల్గొన్న కౌన్సిలర్ సుజాత హరీష్ నాయక్




**కేసముద్రం, మార్చి 17(నంది పత్రిక):** గూడూరు మండలం మచ్చర్ల శివారు తర్యాతండాలో జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ తండ్రి లచ్చనాయక్ మృతి చెందగా, లచ్చనాయక్ పార్థివ దేహాన్ని కేసముద్రం మున్సిపాలిటీ 1వ వార్డు కౌన్సిలర్ జాటోత్ సుజాత హరీష్ నాయక్ సందర్శించి నివాళులర్పించారు. అనంతరం జరిగిన అంత్యక్రియల్లో లచ్చనాయక్ పార్థివా దేహా పాడేను చివరి మజిలీ వరకు కౌన్సిలర్ జాటోత్ సుజాత హరీష్ నాయక్ మోసారు.

# హైదరాబాద్‌లో రూ.1,650 కోట్ల విలువైన భూమిని కాపాడిన హైడ్రా

హైదరాబాద్ నగరంలో వేర్వేరు ప్రాంతాల్లో రూ.1,650 కోట్ల విలువైన 11 ఎకరాల భూమిని హైడ్రా కాపాడింది. ఇందులో 2 ఎకరాలు పార్కు కోసం, 5 ఎకరాలు శ్మశాన వాటిక కోసం, 4 ఎకరాల డంప్ యార్డుకు చెందినదిగా ఉంది. రంగరెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం కొండాపూర్ విలేజ్‌లోని సెంట్రల్ పార్కు కాలనీలో పార్కు కోసం 2 ఎకరాలు కేటాయించారు.

## నిర్మాణంలో ఉన్న మసీద్ - ఎ - షెహనాజ్ పనులను పరిశీలించిన టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్



**నంద్యాల సిటీ బ్యూరో మార్చి 17 ( నంది పత్రిక )** నంద్యాల నియోజకవర్గం గోస్పాడు మండలంలో నూతనంగా నిర్మాణంలో ఉన్న "మసీద్ – ఎ – షెహనాజ్" ను నంద్యాల జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మసీదు నిర్మాణ పనులను క్షుణ్ణంగా పరిశీలించి, పనుల పురోగతి గురించి కమిటీ సభ్యులను మరియు నిర్మాణ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ మా అమ్మగారి పేరు మీద మసీదును నిర్మించడం చాలా సంతోషంగా ఉందని , మసీదు నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి కావాలని, నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. మసీదు అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఫిరోజ్ తెలిపారు . ఈ కార్యక్రమంలో గోస్పాడు మండల టిడిపి నాయకులు హుస్సేన్ , మనోజ్ , మాజీ ఎంపీటీసీ హుస్సేనయ్య, వెంకటయ్య, రహీమ్, మాలి, చంద్ర, అక్బర్, సైలాబ్ మరియు మసీదు కమిటీ సభ్యులు, స్థానిక టీడీపీ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.



# అన్ని దానాల కన్నా అన్నదానం చాలా గొప్పది



**మహానంది మార్చి 17 (నంది పత్రిక):-** అన్ని దానాల కన్నా అన్నదానం చాలా గొప్పదని ఇసుకపల్లి మహేశ్వర్ రెడ్డి అన్నారు.మంగళవారం ఇసుకపల్లికి చెందిన యాసం చంద్రశేఖర్ రెడ్డి,సునీల్ కుమార్ రెడ్డి, హరిబాబుల ఆధ్వర్యంలో ఉగాది పండుగను పునస్కరించుకొని మహానందికి వచ్చే కన్నడ భక్తుల కోసం ఎంసి ఫారం గ్రామ సమీపంలోని శ్రీ మారమ్మ ఆలయం దగ్గర అన్నదానం నిర్వహించారు.రోజుకు 2000 మందికి చొప్పున ఉదయం టిఫిన్,మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేశామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామస్తుడైన హెడ్మాస్టర్ లక్ష్మణ్ నాయక్ స్థానిక యువకులు పాల్గొని భక్తులకు భోజనాలు వడ్డించసాగారు.

# పేద ముస్లింలకు రంజాన్ తోఫా




**బనగానపల్లె మార్చి 17 నంది పత్రిక** రంజాన్ మాస సందర్భంగా పట్టణంలోని పేద ముస్లింలకు మంగళవారం సహారా ముస్లిం వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో 70 మంది పేద ముస్లింలకు రంజాన్ తోఫాను అందజేశారు. ఇందులో నాలుగు కేజీల బియ్యం ప్యాకెట్, రూ 500 నగదు ను అందజేశారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు షేక్షావలి మాట్లాడుతూ రంజాన్ మాసంలో దానధర్మాలు చేయాలనేది ఒక నియమం అని ఇందులో భాగంగా పేద ముస్లింలకు తోఫాను అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో అన్వర్ హుస్సేన్, ఖాజా హుస్సేన్ మహబూబ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తల సంక్షేమమే టీడీపీ ధ్యేయం: ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి





**నంది పత్రిక –డోన్** తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని, కష్టాల్లో ఉన్న ప్రతి కార్యకర్త కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని డోన్ శాసనసభ్యులు శ్రీ కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన డోన్ పట్టణంలోని ఇందిరా నగర్ ప్రాంతంలో పర్యటించి, పలు అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఇందిరా నగర్‌కు చెందిన టీడీపీ కార్యకర్త నూర్ భాష ఇటీవల రోడ్డు ప్రమాదంలో దురదృష్టవశాత్తు ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో, పార్టీ సభ్యత్వ నమోదు ద్వారా లభించే రూ. 2 లక్షల బీమా పథకం కింద మంజూరైన రూ. 5 లక్షల ఇన్సూరెన్స్ కవరేజ్ పత్రాన్ని ఎమ్మెల్యే కోట్ల మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేవలం రూ. 100 సభ్యత్వ రుసుముతో కార్యకర్తలకు కొండంత అండగా నిలిచే ఈ బీమా పథకం, నూర్ భాష కుటుంబానికి ఆర్థికంగా ఊరటనిస్తుందని ఆకాంక్షించారు. పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్త కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ వెన్నంటే ఉంటుందని భరోసా ఇచ్చారు.అనంతరం ఎమ్మెల్యే ఇందిరా నగర్ ప్రాంతంలో పర్యటించి స్థానిక ప్రజలతో ముఖాముఖి మాట్లాడారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా

**తాగునీటి సరఫరా మరియు మౌలిక వసతుల కల్పన.**

**రహదారుల మరమ్మతులు, మురుగు కాలువల నిర్వహణ.** విద్యుత్ దీపాల ఏర్పాటు వంటి అంశాలను స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల విన్నపాలపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే, వీటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని, సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# రంజాన్ మాసంలో సేవా దృక్పథం: వందలాది మందికి రంజాన్ తోఫా పంపిణీ..



**నంద్యాల సిటీ బ్యూరో మార్చి 17 ( నంది పత్రిక )** వైఎస్సార్సీపీ నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్ బాష పవిత్రమైన రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని, సమాజంలో ఉన్న ఆర్థికంగా బలహీన వర్గాల కుటుంబాలకు చెందిన ముస్లిం కుటుంబాలకు రంజాన్ పండుగ ను సంతోషంగా జరుపుకోవాలని ఉద్దేశంతో రంజాన్ తోఫా కిట్ల పంపిణీ కార్యక్రమం నేడు నంద్యాల పట్టణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శిల్పా చారిటీస్ ఛైర్పర్సన్ నాగిని రవి సింగరెడ్డి చేతుల మీదుగా 3 వేల మందికి రంజాన్ తోఫా కిట్లను, అలాగే మహిళకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శిల్పా చారిటీస్ ఛైర్పర్సన్ నాగిని రవి సింగరెడ్డి మాట్లాడుతూ..అనేక సంవత్సరాల నుండి నిరంతరాయంగా రంజాన్ మాసంలో పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా కిట్లను పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డిని ఆదర్శంగా తీసుకొని శిల్పా సేవా సమితి ద్వారా సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఇలాగే దాల్మిల్ అమీర్ బాషా నిరంతరాయంగా రంజాన్ మాసంలో పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా కిట్లను పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. దాల్మిల్ అమీర్ బాషా ను అనేక మంది స్ఫూర్తిగా తీసుకొని సేవా కార్యక్రమాలు చేపట్టాలని, మరిన్ని సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.దాల్మిల్ అమీర్ బాషా మాట్లాడుతూ.... ప్రతి ఏడాది రంజాన్ మాసంలో పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా కిట్లను పంపిణీ చేయడం సంతోషంగా ఉందని, వారి ముఖాల్లో చిరునవ్వు చూడటమే తన లక్ష్యమని, భవిష్యత్తులో కూడా ఇటువంటి మరిన్ని సేవా కార్యక్రమాలు కొనసాగిస్తానని స్పష్టం చేశారు.




# గ్రామస్తి స్థిరాభివృద్ధిపై ప్రజా ప్రతినిధులకు ఒక రోజు శిక్షణ

**మహానంది మార్చి 17 (నంది పత్రిక):-** గ్రామ అభివృద్ధి సంక్షేమ లక్ష్యాలు సాధించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎంపీడీవో మహబూబ్ దౌలా పేర్కొన్నారు.మంగళవారం మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీటీసీలు,వార్డు మెంబర్లకు గ్రామ పంచాయతీ సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు పురోగతిపై ఒకరోజు శిక్షణ నిర్వహించారు.డిప్యూటీ ఎంపీడీవోలు భార్గవి లత, సంజీవ కుమార్,టివోటి పంచాయతీ కార్యదర్శులు భాస్కర్,సుమాంజలి గ్రామ అభివృద్ధి సంక్షేమ లక్ష్యాల గురించి వివరించారు.



# దత్తత తీసుకున్న పిల్లలను కన్నబిడ్డల మాదిరిగా ప్రేమతో పెంచి, వారికి మంచి విద్య, ఉన్నత భవిష్యత్తు కల్పించాలి





### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం బ్యూరో చీఫ్ మార్చి 17 నంది పత్రిక** స్థానిక కలెక్టర్ బంగ్లాలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి చేతుల మీదుగా ఆడపాప దత్తత ప్రక్రియను పూర్తి చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో శిశు గృహం స్థాపన అనంతరం మొట్ట మొదటిసారిగా ఒక ఆడ శిశువును జిల్లాలోని ప్రత్యేక దత్తత విభాగం ఆధ్వర్యంలో చట్టబద్ధంగా దత్తత ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లా శిశు గృహంలో ఆశ్రయం పొందుతున్న 6 నెలల వయస్సు గల "సుమ" అనే ఆడపాపను కర్ణాటక రాష్ట్రానికి చెందిన శివానంద, మానస దంపతులు దత్తతగా స్వీకరించడం జరిగిందన్నారు. ఈ దంపతులు 2022 సంవత్సరంలో సెంట్రల్ అడాప్షన్ రిసోర్స్ అథారిటీ( సిఎఆర్ఎ) పోర్టల్ ద్వారా ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకోగా, 2026 మార్చి నెలలో వారికి దత్తత అవకాశం లభించిందన్నారు. దత్తత తీసుకున్న పిల్లలను కన్నబిడ్డల మాదిరిగా ప్రేమతో పెంచి, వారికి మంచి విద్యతో పాటు ఉన్నత భవిష్యత్తు కల్పించాలని సూచించారు. పిల్లలు లేని దంపతులు దేశవ్యాప్తంగా సిఎఆర్ఎ పోర్టల్ ద్వారా ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకుని చట్టబద్ధంగా దత్తత తీసుకోవాలని ఆమె పేర్కొన్నారు. దత్తత ప్రక్రియ దేశవ్యాప్తంగా సమర్థవంతంగా కొనసాగుతోందని, ఈ కార్యక్రమం ద్వారా అనాథ పిల్లలకు మంచి కుటుంబ వాతావరణం లభించడంతోపాటు, ఉజ్వల భవిష్యత్తు కల్పించబడుతోందని తెలిపారు. అదేవిధంగా, ఇటీవల చట్టవ్యతిరేకంగా పిల్లలను కొనుగోలు చేయడం, అమ్ముకోవడం వంటి ఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో, ఇలాంటి సంఘటనలు ఎక్కడైనా వెలుగులోకి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చట్టబద్ధమైన దత్తతను ప్రోత్సహించాలని తెలిపారు. దత్తత అనంతరం పిల్లల యోగక్షేమాలను తెలుసుకోవడానికి పోస్ట్ అడాప్షన్ ఫాలోఅప్ ప్రక్రియ అమలు చేయబడుతోందని, ఫాలోఅప్ నివేదికలను సంబంధిత పోర్టల్‌లో అప్లోడ్ చేస్తున్నామని వివరించారు. ఇద్దరూ ఉద్యోగాలలో ఉన్న ఈ దంపతులు, పాపను దత్తతగా పొందడం పట్ల ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ డి.శ్రీ లక్ష్మి, జిల్లా బాలల సంరక్షణ అధికారి ఆర్.రాజేష్, శిశు గృహ మేనేజర్ స్వాతి, తదితరులు పాల్గొన్నారు...

## జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల ద్వారా వస్తు సేవల పన్ను (జీఎస్టీ)తో పాటు ఇతర పన్నుల వసూళ్లు సమర్థవంతంగా, పారదర్శకంగా సాగేందుకు పరస్పర సమన్వయంతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులను ఆదేశించారు.



**భీమవరం: మార్చి 17,2026.** నగరంలోని కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో మంగళవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధ్యక్షతన జీఎస్టీ సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. వాణిజ్య పన్నుల శాఖతో పాటు ఆదాయ ఆర్జనకు సంబంధించిన రెవెన్యూ, రవాణా, పంచాయతీరాజ్, విద్య, ఇరిగేషన్, హౌసింగ్, ఇండస్ట్రీస్ తదితర శాఖల అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. సమావేశంలో వాణిజ్య పన్నుల వసూళ్ల పురోగతిపై సమగ్ర సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదాయాన్ని పెంపొందించడంలో ప్రతి శాఖ కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందన్నారు. రిజిస్ట్రేషన్ శాఖ పరిధిలో జరిగే ఆస్తులు, భూముల కొనుగోలుఅమ్మకాల వివరాలను సమయానికి వాణిజ్య పన్నుల శాఖకు అందజేయాలని ఆదేశించారు. ఈ లావాదేవీలకు సంబంధించిన పన్నులు తప్పనిసరిగా వసూలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరమైన చోట సంబంధిత వ్యక్తుల బ్యాంకు ఖాతా వివరాలను అందజేసి పన్ను వసూళ్లను మరింత సమర్థవంతంగా చేయాలని పేర్కొన్నారు. పట్టణాలు మరియు గ్రామ పంచాయతీలలో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులకు సంబంధించి కాంట్రాక్టర్లు తప్పనిసరిగా జీఎస్టీ చెల్లించాల్సిన బాధ్యత ఉందని స్పష్టం చేశారు. కాంట్రాక్టర్ల వివరాలు, వారి పనుల వివరాలు, పన్ను చెల్లింపుల స్థితిగతులను క్రమం తప్పకుండా వాణిజ్య పన్నుల శాఖకు తెలియజేయాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని ప్రైవేట్ పాఠశాలల్లో వృత్తి పన్ను సక్రమంగా వసూలు చేస్తున్నారా లేదా అనే అంశంపై సమగ్రంగా పరిశీలించాలని సూచించారు. నిర్లక్ష్యం కనబరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాణిజ్య పన్నుల వసూళ్లలో ఎలాంటి లోపాలు లేకుండా శాఖల మధ్య సమన్వయం బలోపేతం చేయాలని, సమాచారాన్ని సమయానికి పంచుకోవడం ద్వారా ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం పూర్తిగా వసూలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. కొన్ని సందర్భాల్లో బిల్లులు ఆలస్యంగా చెల్లింపులు జరుగుతున్నాయని, బిల్లులు జారీ చేసే సమయంలోనే పన్ను అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. ఎన్‌హెచ్, రైల్వేలు, ఇరిగేషన్, డిలైట్ కంపెనీ వంటి సంస్థల పనులకు సంబంధించిన చెల్లింపులను సంబంధిత ఏజెన్సీలు సమీక్షించాలని ఆదేశించారు. బకాయిలు ఉన్న డిఫాల్టర్ల ఆస్తులను గుర్తించి, నిబంధనల ప్రకారం జప్తు చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే లైసెన్సులు జారీ చేయడం లేదా పునరుద్ధరణ సమయంలో పన్ను చెల్లింపులను తప్పనిసరిగా పరిశీలించాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి బి.శివన్నారాయణ రెడ్డి, వాణిజ్య పన్నుల శాఖ డిప్యూటీ కమిషనర్ కె.పి. శైలజశ్రీ, పాలకొల్లు, తణుకు అసిస్టెంట్ కమిషనర్లు డి.సాంబశివరావు, శ్రీనివాసరావు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతిరావు, లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్ ఏ.వరప్రసాద్, గృహ నిర్మాణ శాఖ అధికారి జి. పిచ్చయ్య, పంచాయతీరాజ్, రవాణా, టిడ్కో, కార్మిక శాఖ, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## 10 విడతలుగా నిర్వహించిన రెవెన్యూ క్లినిక్ ల ద్వారా 148 దరఖాస్తులు పరిష్కారం..

### జిల్లాలో సత్వర పరిష్కార మార్గాన్ని చూపుతున్న రెవిన్యూ క్లినిక్ లు

### భూ సమస్యల పరిష్కార దిశగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ క్లినిక్స్.

### ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి సోమవారం నిర్వహించే రెవెన్యూ క్లినిక్ లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం: బ్యూరో చీఫ్ మార్చి17, నంది పత్రిక** రాష్ట్ర ప్రభుత్వం భూసమస్యలపై ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ క్లినిక్స్ లు ఉత్తమ ఫలితాలు నిస్తున్నాయని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్లో నిర్వహించే పీజీఆర్ఎస్ తో పాటు సమాంతరంగా భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ క్లినిక్ లను నిర్వహించడం జరుగుచున్నదన్నారు. 29 డిసెంబర్, 2025న రెవెన్యూ క్లినిక్ లు ప్రారంభం నాటి నుండి మార్చి 16, 2026 వరకు 10 విడతలుగా రెవెన్యూ క్లినిక్ లను నిర్వహించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో మొత్తం 461 దరఖాస్తులు అందగా 148 దరఖాస్తులను పరిష్కరించడం జరిగిందని, 50 దరఖాస్తులను తిరస్కరించడం జరిగిందని, ఇంకా 263 దరఖాస్తులను పరిష్కరించాల్సి ఉందని ఆమె పేర్కొన్నారు. డివిజన్ ల వారీగా భీమవరం డివిజన్ ఏడు మండలాలు ఆకివీడు, భీమవరం, పాలకోడేరు, గణపవరం, కాళ్ల, ఉండి, వీరవాసరంలలో 190 దరఖాస్తులు అందగా వీటిలో 62 పరిష్కరించడం జరిగిందని, 20 తిరస్కరించడం జరిగిందని, ఇంకా 108 దరఖాస్తులు పరిష్కరించాల్సి ఉందన్నారు. నరసాపురం డివిజన్ లోని ఎనిమిది మండలాల్లో ఆచంట, పాలకొల్లు, పెనుగొండ, పెనుమంట్ర, పోడూరు, మొగల్తూరు, యలమంచిలి, నరసాపురం లలో 181 దరఖాస్తులు అందగా 65 దరఖాస్తులను పరిష్కరించడం జరిగిందని, 21 దరఖాస్తులను తిరస్కరించడం జరిగిందని, ఇంకా 95 దరఖాస్తులు పరిష్కరించాల్సి ఉందన్నారు. తాడేపల్లిగూడెం డివిజన్ ఐదు మండలాల్లో అత్తిలి, తణుకు, తాడేపల్లిగూడెం, పెంటపాడు, ఇరగవరం లలో 90 దరఖాస్తులు అందగా 21 దరఖాస్తులు పరిష్కరించడం జరిగిందని, 9 దరఖాస్తులను తిరస్కరించడం జరిగిందని ఇంకా 60 దరఖాస్తులను పరిష్కరించాల్సి ఉందన్నారు. పరిష్కారానికి మిగిలిన దరఖాస్తులు వివిధ దశలలో ఉన్నాయని, వాటిని నిర్ణీత గడువు లోపుగా పరిష్కారానికి కృషి చేస్తున్నామని అన్నారు. వచ్చిన



ఫిర్యాదులపై ఎటువంటి వివాదాలు తలెత్తకుండా వాటిని పూర్తిగా అవగాహన చేసుకుని శాశ్వత పరిష్కార దిశగా సమస్యను పరిష్కరించడం జరుగుతుందని ఆమె తెలిపారు. రెవిన్యూ క్లినికల్ ద్వారా భూ సమస్యలకు చక్కటి పరిష్కారం లభించిందని, దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

## గ్రామీణ వైద్యులు పరిధికి మించి వైద్యం చేయకూడదు.

### ఆర్ఎంపి, పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గౌరోజు రవీంద్ర చారి.

**కేసముద్రం, మార్చి 17(నంది పత్రిక):** మండలం లోని వివిధ గ్రామాలలో వైద్య సేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యులు పరిధికి మించి వైద్యం చేయకూడదని ఆర్ఎంపి, పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్జిల్లా అధ్యక్షుడు గౌరోజు రవీంద్ర చారి అన్నారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర గ్రామీణ ఆర్ఎంపి, పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశం కేసముద్రం మండల కమిటీ అధ్యక్షుడు పిల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల కేంద్రం లోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్వహించగా, ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కమిటీ అధ్యక్షులు గౌరోజు రవీంద్ర చారి గ్రామీణ వైద్యులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆయా గ్రామాలలో ప్రజలకు మెరుగైన ప్రథమ చికిత్స సేవలు అందించాలని కోరారు. ఎలాంటి అనైతిక కార్యక్రమాలను ప్రోత్సహించవద్దని, పరిధి మించి వైద్యం చేయరాదని కోరారు. ఈసందర్భంగా మెడిసిన్ కోర్స్ చదివిన గ్రామీణ వైద్యులను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్య నిర్వాహక అధ్యక్షులు నజీర్ అహ్మద్, రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులు టి.వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి ఉప్పల ఏకాంతం, మండల కమిటీ ప్రధాన కార్యదర్శి భాస్కర్, కోశాధికారి యాకయ్య, సీనియర్ గ్రామీణ వైద్యులు వెంకట్ రెడ్డి, నాగిరెడ్డి, ఆయా గ్రామాల గ్రామీణ వైద్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## పఠాన్ పేటలో కౌన్సిలర్ పిచ్చికే నాగార్జున మైనార్టీ సోదరులకు ఇఫ్తార్ విందు..!

### 1000 కుటుంబాలకు బిర్యానీ బాక్స్ లు పంపిణీ.

### అయిదేళ్లుగా కులమతాలకు అతీతంగా ఇఫ్తార్ విందు.



**నంద్యాల సిటీ బ్యూరో మార్చి 17 ( నంది పత్రిక )** నంద్యాల పట్టణం 1 వ వార్డ్ కౌన్సిలర్ పిచ్చికే నాగార్జున ప్రజాసేవ చేస్తూ,కుల మతాలకు అతీతంగా పవిత్ర రంజాన్ మాసంలో మైనార్టీ సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం సంతోషతగ్గ విషయం అని నంద్యాల జిల్లా టీడీపీ ప్రధాన కార్య దర్శి ఎన్.ఎం.డి.ఫిరోజ్ పేర్కొన్నారు.పట్టణంలోని 1 వార్డు కు సంబంధించిన పఠాన్ పేటలో కౌన్సిలర్ పిచ్చికే నాగార్జున ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందు కు ఎన్.ఎం.డి.ఫిరోజ్,మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డ్ కౌన్సిలర్ గా ప్రజలకు సేవలు అందిస్తూ,పిలిచిన వెంటనే ప్రజల సమస్యలు తీరుస్తూ మంచి పేరు కౌన్సిలర్ నాగార్జున తెచ్చు కొన్నారని అన్నారు.పవిత్ర రంజాన్ మాసంలో కుల మతాలకు అతీతంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం సంతోషతగ్గ విషయం అన్నారు.అనంతరం పటాన్ పేటలో నివసిస్తున్న వెయ్యి మైనార్టీ కుటుంబాలకు ఇంటింటికి తిరిగి బిర్యానీ బాక్స్ లు ఆయన చేతుల మీదుగా అందించారన్నారు.ఈ సందర్భంగా పిచ్చుక నాగార్జున మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో చిన్న కార్యకర్తగా ఉన్న నాకు మంత్రి ఎన్.ఏం.డి.ఫరూక్ ఈ వార్డులో సేతు ఇచ్చారని,ఆయన కుమారులు ఫిరోజ్,ఫయాజ్ ల సహకారంతో గెలుపొందనన్నారు.రాజకీయాల్లోకి కొత్తగా వచ్చినా వార్డ్ ప్రజల సహాయ సహకారాలతో నా పై నమ్మకంతో గెలిపించారన్నారు.వార్డులో ప్రజలకు ఏ ఇబ్బందులు వచ్చినా అండగా ఉండి పనులు చేస్తున్నానన్నారు.పవిత్ర రంజాన్ మాసంలో కుల మతాలకు అతీతంగా గత అయిదు ఏళ్లుగా మైనార్టీ సోదరులకు ఇఫ్తార్ విందు తో పాటు నా శక్తి మేర బిర్యానీ బాక్స్ లు అందిస్తున్నామని అన్నారు.రంజాన్ మాసంలో ప్రతి ఒక్కరు దాన ధర్మాలు చేస్తే పుణ్యం లభిస్తుందని అన్నారు.ప్రజలు ప్రతి ఒక్కరు ప్రతి పండుగల్లో వారికి చేతనైన సహాయం పేద ప్రజలకు ఇచ్చి ఆదుకోవాలన్నారు.ప్రతి ఏటా మనం చేసే వ్యాపారాల్లో,ఉద్యోగాల్లో ఎంతో కొంత దాచుకొని పండుగల సమయంలో పేదలకు సహాయం చేస్తే మనకు ఆ దేవుడి ఆశీస్సులు ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు మైనార్టీ సోదరులు,టీడీపీ నాయకులు,కార్య కర్తలు పాల్గొన్నారు.



## వినియోగదారుల హక్కులపై విద్యార్థులు స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలి

### జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి



**పాలకోడేరు బ్యూరో చీఫ్: మార్చి 17, నంది పత్రిక** వినియోగదారుల హక్కులపై విద్యార్థులు స్పష్టమైన అవగాహన కలిగి ఉండడం సమాజ అభివృద్ధికి కీలకమని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి తెలిపారు. ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పాలకోడేరు మండలం పెన్నాడ జిల్లా పరిషత్ హై స్కూల్లో మంగళవారం జిల్లా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో 2026 జిల్లా స్థాయి ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడినాయి. ఈ కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వినియోగదారులు తమ హక్కులు మరియు బాధ్యతలను తెలుసుకోవడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. వినియోగదారుల్లో అవగాహన పెరిగితే మోసపూరిత వ్యాపారాలు తగ్గుముఖం పడతాయని తెలిపారు. నాణ్యత లేని వస్తువులు విక్రయించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునే హక్కు వినియోగదారులకు ఉందని వివరించారు. మార్కెట్లో వస్తువులు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలని, వస్తువుల గడువు తేదీలను పరిశీలించాలని, నాణ్యతా ప్రమాణాలను గమనించాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు ఈ విషయాలను తమ తల్లిదండ్రులకు కూడా తెలియజేయాలని అన్నారు. వినియోగదారుల హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న చట్టాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రత్యేకంగా గ్రామీణ ప్రాంతాల్లో వినియోగదారుల అవగాహన పెంపు అత్యవసరమని, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి మోసపూరిత ప్రకటనలు, నాణ్యత లేని వస్తువుల నుంచి తమను తాము రక్షించుకోవాలని సూచించారు. ఏవైనా సమస్యలు ఎదురైనప్పుడు ఆలస్యం చేయకుండా సంబంధిత అధికారులను సంప్రదించాలని ఆయన తెలిపారు. వినియోగదారుల హక్కులను కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.ఓ ఎన్.సరోజ, ఏ.ఎస్.ఓ ఎం.రవిశంకర్, తహసీల్దార్ పి.ఎన్.వి.ఎస్.లక్ష్మి, సి.ఎస్.డి.టి శేషయ్య, జిల్లా వినియోగదారుల సంఘం అధ్యక్షుడు బొబ్బిలి బంగారయ్య, వైస్ ప్రెసిడెంట్ మేళం దుర్గాప్రసాద్, సభ్యులు వి.శారద, కరుణాకర్, పి.వి.ఎస్.గోపాలకృష్ణం రాజు, ప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..



# వైద్యం కోసం వచ్చే ప్రతి ఒక్కరికి నాణ్యమైన, సత్వర వైద్య సేవలు అందించాలి.







### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్.

**మహబూబాబాద్, మార్చి 17(నంది పత్రిక):** మంగళవారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్ మహబూబాబాద్ పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ప్రధాన జనరల్ హాస్పిటల్ లో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ హాస్పిటల్ లోని ఓపి వార్డు, ఏఎంసీ, ఐసీయూ, పిడియాట్రీషియన్, ఎస్ఎన్సియు, జనరల్ మెడికల్ వార్డు, ఆలనా సెంటర్, ప్రతి వార్డులు తిరుగుతూ వైద్యం కోసం వచ్చిన పేషెంట్లు, వారి బంధువులతో స్వయంగా మాట్లాడారు. హాస్పిటల్ లో అందిస్తున్న సేవలు, ఆహారం తదితర అంశాలపై ఆరా తీశారు. హాస్పిటల్ లోని సిబ్బంది హాజరు పట్టిక, స్టోర్ స్టాక్ రిజిస్టర్, ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్ రిజిస్టర్లు, డ్యూటీ ఆర్డర్స్, రిజిస్టర్, వైద్య పరీక్షలు నిర్వహించే ఇండెంట్ రిజిస్టర్, బయోమెట్రిక్ రిజిస్టర్, మెడిసిన్ స్టాక్ రిజిస్టర్ లను ఉదయం నుండి మధ్యాహ్నం వరకు సుదీర్ఘ సమయం హాస్పిటల్, వార్డులు, పరిసరాలను స్వయంగా పరిశీలించారు. వివిధ ఆరోగ్య సమస్యల వైద్యం నిమిత్తం జిల్లా ఆస్పత్రికి నిరుపేద సామాన్య ప్రజలు తదితరులు వైద్యం కోసం వస్తారని, ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అత్యాధునిక పరికరాలతో వైద్య విధాన సేవలు, టెస్టులు, ప్రతి ఒక్కరికి అందాలనే ఉద్దేశంతో నాణ్యమైన, వేగమైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు. ప్రత్యేకంగా చిన్న పిల్లలు, డయాలసిస్ పేషంట్స్, తదితర సుదీర్ఘమైన వైద్య సేవల కోసం వచ్చిన వారికి ఆస్పత్రిలో కల్పించిన సౌకర్యాల ద్వారా వైద్య చికిత్సలు అందించాలని, పేషంట్ల సహాయార్థం వచ్చే వారికోసం ప్రత్యేక ఏర్పాట్లు, చిన్నపిల్లల కోసం ఆలనా సెంటర్, లలో అన్ని సౌకర్యాలు కల్పించాలని, త్రాగునీరు, విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని, టాయిలెట్స్, అన్ని వార్డులను ఎప్పటికప్పుడు సానిటేషన్ చేస్తూ పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. బ్రేక్ ఫాస్ట్, భోజనం, డిన్నర్ సిద్ధం చేసే సిబ్బంది తగిన జాగ్రత్తలు వహిస్తూ సిద్ధం చేయాలని, హాస్పిటల్ ప్రాంతంలో ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. హాస్పిటల్ లో ఆక్సిజన్, కావలసిన మందులు నిత్యం అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. హాస్పిటల్ వైద్య సిబ్బంది ప్రతి ఒక్కరూ కచ్చితంగా సమయపాలన పాటించాలని, వారికి కేటాయించిన సమయాలలో వైద్య సేవలు అందించడం కోసం సిద్ధంగా ఉండాలని, అత్యవసర పరిస్థితులలో ప్రతి ఒక్కరూ అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. హాస్పిటల్ లో పేషెంట్లకు, వారి సహాయకులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా సెక్యూరిటీని ఏర్పాటు చేసి సీసీ కెమెరాలను నిత్యం పరిశీలిస్తూ ఉండాలన్నారు. ఆస్పత్రికి వచ్చే పేషెంట్లు వారి బంధువులతో వైద్య సిబ్బంది సేవ భావంతో ఉండాలని కలెక్టర్ సూచించారు. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో కూడా వైద్య సేవల నిమిత్తం ప్రత్యేక క్యాంపులు నిర్వహించి పేదలకు వైద్య సేవలు అందించడం జరుగుతుందని అన్నారు. కలెక్టర్ వెంట హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ వెంకట్ లకావత్, డాక్టర్ జగదీష్, డాక్టర్ హర్షవర్ధన్, తదితరులు ఉన్నారు.

## ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ ఆకస్మికంగా తనిఖీ

### జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి



**భీమవరం బ్యూరో చీఫ్ మార్చి 17 నంది పత్రిక** పాలకొల్లు పట్టణంలో ఇండియన్ గ్యాస్ ఏజెన్సీని మంగళవారం జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్యాస్ ఏజెన్సీలో రోజువారి జరుగుతున్న గ్యాస్ బుకింగ్, వినియోగదారులకు గ్యాస్ సిలిండర్లు డెలివరీ చేసే విధానం పరిశీలించారు. ఈ సందర్భంలో అక్కడ ఉన్న గ్యాస్ వినియోగదారులతో జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడారు. గ్యాస్ సరఫరా లో ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా, గ్యాస్ బుక్ చేసిన ఎన్ని రోజులకు మీకు గ్యాస్ పంపిణీ జరుగుతుంది, గ్యాస్ సిలిండర్ రేటు కన్నా ఎక్కువ ధర ఏమైనా తీసుకుంటున్నారా తదితర విషయాలను వినియోగదారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గ్యాస్ సిలిండర్లు బుకింగ్ చేసిన తేదీలను ప్రాతిపదికంగా తీసుకుని ఎక్కువ రోజులు వెయిటింగ్ లో ఉన్న వినియోగదారులకు ప్రాధాన్యత ఇవ్వాలని గ్యాస్ ఏజెన్సీ సిబ్బందిని ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రసీదులో పేర్కొన్న ధర కంటే ఎక్కువ ధరను వినియోగదారుల నుండి డిమాండ్ చేయరాదని స్పష్టం చేశారు. గ్యాస్ సిలిండర్ ఎక్కువ ధరకు అమ్ముతున్నట్లు ఏమైనా ఫిర్యాదులు వస్తే సంబంధిత ఏజెన్సీల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

**శరవణ టిఫిన్ హోటల్ ఆకస్మిక తనిఖీ** అనంతరం పాలకొల్లు పట్టణంలోని శరవణ టిఫిన్ హోటల్ జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. హోటల్లో వియోగిస్తున్న గ్యాసు సిలిండర్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. హోటల్ యజమానితో మాట్లాడారు. హోటల్స్ లో కమర్షియల్ గ్యాస్ సిలిండర్లు మాత్రమే వినియోగించాలని అన్నారు. గృహ అవసరాలకు వినియోగించే సిలిండర్లు ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. హోటల్స్ లో గృహ అవసరాలు సిలిండర్లు వినియోగం జరగకుండా సంబంధిత అధికారులు తనిఖీలు నిర్వహించాలని అన్నారు. హోటల్ వినియోగం కొరకు ఉపయోగించే గ్యాసు సంబంధించి రికార్డులు, బిల్లుల సక్రమంగా ఉండాలని అన్నారు. ఎవరైనా గ్యాస్ సిలిండర్లు అక్రమంగా నిల్వ ఉంచిన బ్లాక్ మార్కెట్లో కొని వినియోగించిన, చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంలో జిల్లా జాయింట్ కలెక్టర్ వెంట తహాసిల్దార్ వై.దుర్గా కిషోర్, సిఎస్డిటి నాగ దేవి, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## పాలిటెక్నిక్ విద్యార్థులకు పారిశ్రామిక అవగాహన కార్యక్రమం నిర్వహణ.




**కేసముద్రం, మార్చి 17(నంది పత్రిక):** మంగళవారం కేసముద్రం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థుల కోసం పారిశ్రామిక అవగాహన కార్యక్రమాన్ని పరిశ్రమల కేంద్రం ఆధ్వర్యంలో జిల్లా, ఎంఎస్ఎంఈ డెవలప్మెంట్ ఫెసిలిటేషన్ ఆఫీస్, హైదరాబాద్ సహకారంతో నిర్వహించారు. యువతలో పారిశ్రామిక దృక్పథాన్ని పెంపొందించడం, స్వయం ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించడం, ప్రభుత్వ ప్రోత్సాహక పథకాలపై సమాచారం అందించడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ శ్రీమన్నారాయణ రెడ్డి అన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ శ్రీమన్నారాయణ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఉద్యోగాలకే పరిమితం కాకుండా స్వయం ఉపాధి దిశగా ముందుకు సాగాలని సూచించారు. ఎంఎస్ఎంఈ-డీఎఫ్ఓ, హైదరాబాద్ అసిస్టెంట్ డైరెక్టర్ దినేష్ పారిశ్రామిక అవకాశాలు, కేంద్ర ప్రభుత్వ పథకాలు, వాటి ప్రయోజనాలను వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఈ.మల్లికార్జున కార్యక్రమానికి అధ్యక్షత వహించగా ఈడీపీ ట్రైనర్ బి.వీరన్న పారిశ్రామిక శిక్షణ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఇక్రిసాట్ డీఎల్సీ బి.లాలు, ఈడీసీ మేనేజర్ మహేష్, అసిస్టెంట్ మేనేజర్ నిఖిల్ పాల్గొని విద్యార్థులకు స్టార్టప్ అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాలిటెక్నిక్ విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొని పారిశ్రామిక రంగంపై ఆసక్తి వ్యక్తం చేశారు.

## కోరుకొండపల్లిలో గ్రామ సమస్యలు తీర్చాలి.

### కార్యదర్శికి వినతి పత్రం అందజేసిన వార్డు సభ్యులు.



**కేసముద్రం, మార్చి 17(నంది పత్రిక):** కోరుకొండపల్లి గ్రామంలో నెలకొన్న సమస్యలను తీర్చాలని కోరుతూ మంగళవారం వార్డు సభ్యులు గ్రామ పంచాయతీ కార్యదర్శి రమ్యకు వినతి పత్రం అందజేశారు. గ్రామంలో కొద్ది రోజుల నుంచి కొత్త కాలనీలో నీళ్ళ కొరత వల్ల గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, కావున నీళ్ళ కొరత తీర్చాలని కోరారు. ఆంజనేయ స్వామి గుడి దగ్గర బోరు మోటర్ రిపేర్ చేయించాలని, ఉగాది, శ్రీరామనవమి పండుగల దృష్ట్యా ప్రజలకు నీటి కొరత లేకుండా చూడాలని కోరారు. 4వ వార్డ్ లో పైండ్ల వెంకన్న ఇంటి నుండి మాచర్ల ఉప్పలయ్య ఇంటి వరకు గల ఎన్ఆర్ఈజిఎస్ రోడ్డును పూర్తి చేసి, మిగిలిన వార్డులలో వీధి దీపాలు పెట్టాలని, గ్రామంలో ఎక్కువగా ఉన్న దోమల సమస్యకు మందు కొట్టాలని కోరారు. స్రవంతి, రాజు,

## రైతన్న మీ కోసం లో పాల్గొన్న డోన్ ఎంఎల్ఎ కోట్ల.



**బేతంచెర్ల మార్చి 17 ( నందిపత్రిక ).** బేతంచర్ల మండలంలోని ఆర్.ఎస్. రంగాపురం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "రైతన్న మీకోసం" కార్యక్రమంలో డోన్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి మంగళవారం నాడు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభివృద్ధి కోసం చేపడుతున్న పథకాల గురించి,ఈ సందర్భంగా వివరించారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అమలవుతున్న పథకాలు, ముఖ్యంగా పంచసూత్రాలు, అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ వంటి పథకాల ప్రయోజనాలను ఎమ్మెల్యే రైతులకు వివరించారు. అదనంగా రాయితీపై విత్తనాల పంపిణీ, ఎరువులు, పురుగు మందుల సరఫరా విధానాలపై సమగ్ర సమాచారం అందించారు. రైతులు ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. బేతంచర్ల మండలంలోని ఆర్.ఎస్. రంగాపురం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "రైతన్న మీకోసం" కార్యక్రమంలో డోన్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి మంగళవారం నాడు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభివృద్ధి కోసం చేపడుతున్న పథకాల గురించి,ఈ సందర్భంగా వివరించారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అమలవుతున్న పథకాలు, ముఖ్యంగా పంచసూత్రాలు, అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ వంటి పథకాల ప్రయోజనాలను ఎమ్మెల్యే రైతులకు వివరించారు. అదనంగా రాయితీపై విత్తనాల పంపిణీ, ఎరువులు, పురుగు మందుల సరఫరా విధానాలపై సమగ్ర సమాచారం అందించారు. రైతులు ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.



## రేపు మార్చి 18న దివ్యాంగ శక్తి పథకం ద్వారా దివ్యాంగులకు ఉచిత బస్సు సౌకర్యం ప్రారంభం :

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం బ్యూరో చీఫ్ మార్చి 17 నంది పత్రిక** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న "దివ్యాంగ శక్తి" పథకం ద్వారా దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని మార్చి 18న ప్రారంభించనున్న నేపథ్యంలో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం ఆర్డీవోలు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, ఆర్టీసీ రీజినల్ మేనేజర్లతో "దివ్యాంగ శక్తి" కార్యక్రమ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని "దివ్యాంగ శక్తి" పథకాన్ని ప్రారంభిస్తున్నదని, ఈ పథకం ద్వారా దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం ఒక ముఖ్యమైన ముందడుగని పేర్కొన్నారు. జిల్లాలోని ఏడు నియోజకవర్గాలలో ఈ కార్యక్రమాన్ని సమన్వయంతో నిర్వహించేందుకు సంబంధిత అధికారులు చురుకుగా వ్యవహరించాలని సూచించారు. జిల్లా ప్రధాన కేంద్రంలో నిర్వహించే కార్యక్రమంలో భాగంగా రెండు బస్సుల్లో దివ్యాంగులను ఎక్కించి ప్రయాణం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఒక బస్సులో జిల్లా కలెక్టర్ స్వయంగా ప్రయాణిస్తూ కలెక్టరేట్ వరకు వెళ్లగా, మరో బస్సులో స్థానిక శాసనసభ్యులు ప్రయాణించి తమ నివాస ప్రాంతం వరకు వెళ్లనున్నట్లు పేర్కొన్నారు. సుమారు 30 నిమిషాల పాటు కొనసాగే ఈ ప్రయాణంలో దివ్యాంగుల యోగక్షేమాలు, సంక్షేమంపై చర్చిస్తూ వారి సమస్యలను తెలుసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో ఆయా నియోజకవర్గం ప్రత్యేక అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు దివ్యాంగులతో కలిసి బస్సుల్లో ప్రయాణిస్తూ కార్యక్రమాన్ని పర్యవేక్షించాలని ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అధికారికంగా పథకాన్ని ప్రారంభించి మొదటి టికెట్ జారీ చేసిన అనంతరం మాత్రమే జిల్లాలో కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించాలని పేర్కొన్నారు. దివ్యాంగుల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని బస్సుల్లో ప్రయాణించే వారికి తగిన సీటింగ్, త్రాగునీరు, భోజన సదుపాయాలు కల్పించాలని, ముఖ్యంగా భోజన సమయంలో వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. దివ్యాంగులు సౌకర్యవంతంగా కూర్చునే విధంగా భోజన ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు. కార్యక్రమం ఉదయం 11 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం 1.30 గంటల వరకు కొనసాగుతుందని తెలిపారు. దివ్యాంగులు ప్రయాణించే బస్సులను పూలు, అరటి తొరణాలతో అందంగా అలంకరించాలని సూచించారు. శాసనసభ్యులతో పాటు పార్టీ ప్రతినిధులు కూడా ఈ ప్రయాణంలో పాల్గొనేందున వారికి కూడా తగిన సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. జిల్లాలోని దివ్యాంగుల సంఘాల సహకారంతో దివ్యాంగులను ఒకేచోటకు చేర్చేలా చర్యలు తీసుకోవాలని, కార్యక్రమం విజయవంతానికి అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ జూమ్ కాన్ఫరెన్స్లో ఆర్టీసీ రీజనల్ మేనేజర్ ఎస్.గిరిధర్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి ఎం.రామ్నాథ్ రెడ్డి, ఆర్డీవోలు కే.ప్రవీణ్ కుమార్ రెడ్డి, దాసిరాజు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, పాల్గొన్నారు.



## వ్యవసాయంలో డ్రోన్ల వినియోగంపై రైతులకు అవగాహన.



**కేసముద్రం, మార్చి 17(నంది పత్రిక):** కేసముద్రం మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రతి మంగళవారం జరిగే రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా వ్యవసాయంలో డ్రోన్ల వినియోగంపై వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ ద్వారా శాస్త్రవేత్తలు సలహాలు, సూచనలు అందజేశారు. అనంతరం ప్రకృతి వ్యవసాయంపై కల్వల క్లస్టర్ రైతులకు ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ప్రకృతి వ్యవసాయ రిసోర్స్ పర్సన్ సోల్లేటి జైపాల్ రెడ్డి హాజరై రైతులకు సేంద్రియ వ్యవసాయం, పచ్చిరొట్ట ఎరువులు, జీలుగ, జనుము వాడకం, జీవామృతం తయారీ, భూసార పరీక్షలపై పూర్తి స్థాయిలో శిక్షణ ఇచ్చారు. మండల వ్యవసాయ అధికారి బి.వెంకన్న మాట్లాడుతూ రసాయన వ్యవసాయం వల్ల భూములు చౌడుభారి పంట దిగుబడులు బాగా తగ్గిపోయి, రైతులకు నష్టం వచ్చే అవకాశం ఉందని, భూ కాలుష్యం, నీటి కాలుష్యం, వాతావరణ కాలుష్యం ఏర్పడి, మానవుల ఆరోగ్యంపై దుష్ప్రభావం పడుతుందని, కావున రైతు సోదరులు ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని తెలిపారు. అనంతరం ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులకు కిట్లు, క్యాలెండర్ లను సరఫరా చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రాజేందర్, లావణ్య, రవివర్మ, కృషి సఖీలు అశ్విని, అరుణ, రైతులు పాల్గొన్నారు.



## మోప్మా ఆర్పీలతో పొదుపు మహిళలతో సమావేశం.

**బేతంచెర్ల మార్చి 17 ( నందిపత్రిక ).** బేతంచర్ల పట్టణం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు మెప్మా ఆర్పీలకు మరియు పొదుపు మహిళలకు సమావేశం మంగళవారం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశం నందు పీడీ మెప్మా వెంకట దాస్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల గురించి తృప్తి క్యాంటీన్ డీజీ లక్ష్మి మరియు ఎగ్ కార్ట్ మొదలగు ప్రభుత్వం పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని, ఆర్థిక అభివృద్ధి చెందాలని కోరారు. డ్వాక్రా మహిళల కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు చేపడుతుందని వివరించారు. మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలియజేశారు. అదేవిధంగా శ్రీనిధి బ్యాంక్ లింకేజీ రుణాలు సక్రమంగా చెల్లించాలని ఆర్పి లకు మరియు మహిళా సభ్యులకు సూచించారు. ప్రతి ఒక్కరు కూడా వ్యాపారాలు చేసుకొని, కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉండాలని పేర్కొన్నారు.బేతంచెర్ల నగర పంచాయితి కమిషనర్ హరి ప్రసాద్ మాట్లాడుతూ పట్టణం నందు, తడి చెత్త పొడి చెత్త హానికరమైన చెత్తను వేరు చేసి, నగర పంచాయతీ సిబ్బందికి ఇవ్వాలని సభ్యులకు మరియు ఆర్పీ లను కోరారు. స్వచ్ఛ బేతంచర్లకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెప్మా సిబ్బంది ఆర్పీలు పాల్గొన్నారు.



# నంద్యాలలో ఘనంగా ఇఫ్తార్ విందు





## పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి...

**నంద్యాల సిటీ బ్యూరో మార్చి 17 ( నంది పత్రిక )** నంద్యాల జుమ్మ మసీదులో ఇఫ్తార్ విందు.. ముస్లిం సోదరులతో కలిసి నమాజ్ చేసిన మాజీ ఎమ్మెల్యేశిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి. నంద్యాల పట్టణంలో రంజాన్ వేడుకలు అంబరాన్నంటుతున్నాయి. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని స్థానిక జుమ్మ మసీదులో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి పాల్గొన్నారు. ముస్లిం సోదరులతో కలిసి ఆయన ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. నంద్యాల పట్టణంలోని చారిత్రాత్మక జుమ్మ మసీదులో ముస్లిం పెద్దలు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మసీదుకు చేరుకున్న ఆయనకు ముస్లిం సోదరులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన ముస్లిం సోదరులతో కలిసి పంక్తిలో కూర్చుని ఇఫ్తార్ విందు స్వీకరించారు. అనంతరం దేశం, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ వారితో కలిసి నమాజ్ ఆచరించారు. పవిత్ర మాసంలో సేవా దృక్పథాన్ని చాటుకుంటూ.. ముస్లిం బాలికల మదరసా అభివృద్ధికి రవిచంద్రకిషోర్ రెడ్డి తన వంతుగా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆయన చేసిన ఈ సాయం పట్ల మదరసా నిర్వాహకులు, ముస్లిం పెద్దలు హర్షం వ్యక్తం చేశారు."రంజాన్ మాసం అంటేనే ప్రేమ, సహనం, మరియు దానధర్మాలకు ప్రతీక.



కులమతాలకు అతీతంగా అందరూ కలిసి మెలిసి ఉన్నప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని, ఈ పవిత్ర మాసం అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని, మన నంద్యాలలో ఐక్యత, సౌభ్రాతృత్వం మరింత బలపడాలని మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి. కోరుకుంటున్నారు.

# పాలకొలను వెంకటరెడ్డి మృతిడ బీమా ద్వారా ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి



**కలసపాడు, మార్చి 17 (నంది పత్రిక):**కలసపాడు మండలంలోని కొండపేట గ్రామానికి చెందిన పాలకొలను వెంకటరెడ్డి మంగళవారం ఉదయం సుమారు 9 గంటల సమయంలో గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతుడు వెంకటరెడ్డికి భార్య నారాయణమ్మ, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. కుటుంబానికి ఏకైక ఆధారంగా ఉన్న ఆయన మృతి చెందడంతో కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో పడింది. అదనంగా ఆయన భార్య నారాయణమ్మ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతుండటంతో ఆ కుటుంబ పరిస్థితి మరింత దయనీయంగా మారింది. ఈ నేపథ్యంలో గ్రామ ప్రజలు, స్థానిక నాయకులు ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తూ, మృతుడు వెంకటరెడ్డి పేరు మీద ప్రభుత్వం అమలు చేస్తున్న జీవ బీమా లేదా సామాజిక భద్రతా బీమా పథకాల కింద అర్హత ఉంటే వెంటనే గుర్తించి బీమా క్లెయిమ్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అలాగే సంబంధిత అధికారులు స్పందించి బీమా క్లెయిమ్ ప్రక్రియను వేగవంతం చేసి, బాధిత కుటుంబానికి తక్షణ ఆర్థిక భరోసా కల్పించాలని కోరుతున్నారు. కుటుంబం ప్రస్తుతం తీవ్ర సంక్షోభంలో ఉండటంతో మానవత్వంతో ముందుకు వచ్చి ఆదుకోవాలని గ్రామస్తులు అభ్యర్థిస్తున్నారు.

# సిమెంట్ ఫ్యాక్టరీలు కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలి

### ఐ హెచ్ఆర్ఎఫ్ వైస్ చైర్మన్ కంభగిరి స్వామి




**బనగానపల్లె మార్చి 17నందిపత్రిక** సిమెంట్ ఫ్యాక్టరీలలో పనిచేస్తున్న కార్మికులకు యాజమాన్యాలు కనీస వేతనాలు ఇవ్వాలని ఐ హెచ్ ఆర్ ఎఫ్ వైస్ చైర్మన్ కంభగిరి స్వామి అన్నారు. మంగళవారం కంభగిరి స్వామి కొలిమిగుండ్ల లో మాట్లాడుతూ పెట్నీ కోట అల్ట్రాటెక్ పరిశ్రమ లో నిత్యం 12 గంటలు శ్రమించి కష్టపడుతూ పనులు చేస్తున్న కార్మికులకు చట్టం 1948 (సెక్షన్ 3- 5) ప్రకారం కనీస వేతనాలుఇవ్వాలని అన్నారు.పరిశ్రమలో నిత్యం 12 గంటలు చెమటోడ్చి కష్టపడుతు పనులు చేస్తున్న కార్మికులకు పనికి తగ్గ వేతనాలు కల్పించాలని లేబర్ ఆక్ట్ 1948 ( సెక్షన్ 3- 5) ప్రకారం అమల్లో ఉందని వేతనాలను వేతనాల కోడ్ ((2019) వేతనాల చెల్లింపు. కనీస వేతనాలు బోనస్ పనిగంటలను నియంత్రిస్తుందని అదేవిధంగా కార్మికులకు భద్రత కల్పించాలని యజమానియపు దోపిడిని అరికట్టడం పని చేసే ప్రదేశంలో వివక్షను నిరోధిస్తుందని కార్మికులకు సరైన వేతనం పనిగంటలు తగ్గింపు కార్మికుల భద్రత పరిరక్షణ పరిశ్రమ బాధ్యతే అని తక్షణమే అల్ట్రాటెక్ యజమాన్యం స్పందించి లేబర్ చట్టం పరిగణంలో తీసుకొని కార్మికులకు సరైనటువంటి కనీస వేతనాలు పని గంటల తగ్గింపు చేసి భద్రత పరిరక్షణ కల్పించాలని ఆయన అన్నారు

# ధాతృత్వమే పరమావధిగా.. మానవసేవయే మాధవ సేవగా..ముందుకెళ్తున్నారు గోళ్ళ రాజేష్..







## గోళ్ళ రాజేష్ ఆధ్వర్యంలో ప్రజలకు 1000 మందికి ఉగాది,రంజాన్ పండుగ సరుకులు కిట్ల పంపిణీ..

**నంద్యాల సిటీ బ్యూరో మార్చి 17 ( నంది పత్రిక )** నంద్యాల పట్టణంలోని ప్రజలకు గోళ్ళ రాజేష్ తన ధాతృత్వం చాటుకుంటున్నారు. మానవసేవయే మాధవ సేవగా ముందుకెళ్తున్నారు నంద్యాల వాసి ప్రముఖ పారిశ్రామికవేత్త, సామాజికవేత్త గోళ్ళ రాజేష్. నంద్యాల నియోజకవర్గంలో గోళ్ళ రాజేష్ వ్యాపార నిమిత్తం స్థానికంగా అందుబాటులో లేనప్పటికీ కూడా నంద్యాల నియోజకవర్గ ప్రజలపై ఉన్న ప్రేమ , అభిమానాలతో గడిచిన నాలుగు నెలల పైగా కుల, మతాలకతీతంగా పేదల పెద్దన్నగా తనకు ఆర్థికంగా లక్షల రూపాయల ఖర్చు అవుతున్నప్పటికి ఎన్నో రకాలుగా తన వంతు సహాయ, సహకారాలు, ఆర్థిక సహకారాలు అందిస్తూ ముందుకెళుతున్నారు గోళ్ళ రాజేష్. అందులో భాగంగా ఈరోజు హిందూ సోదర,సోదరీమణులకు ఉగాది పండుగను పురస్కరించుకొని ముస్లిం సోదర,సోదరీమణులకు రంజాన్ పండుగ సందర్భంగా ప్రతి ఒక్కరు సుఖ, సంతోషాలతో ఆనందాలతో కుటుంబ సభ్యులతో పండుగలు నిర్వహించుకోవాలని సదుద్దేశంతో ఈరోజు 1000 మంది కుటుంబాలకు పైగా ఉగాది పండుగ సరుకులు, రంజాన్ పండుగ సరుకుల కిట్ల పంపిణీ గోళ్ళ రాజేష్ కార్యనిర్వాహకులు సీనియర్ రిపోర్టర్ నూర్ భాషా ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గోళ్ళ రాజేష్ కార్య నిర్వాహకులు సీనియర్ రిపోర్టర్ నూర్ బాషా మాట్లాడుతూ పేదవారికి ఆత్మీయుడుగా ఇప్పటికే గోళ్ళ రాజేష్ నంద్యాల నియోజకవర్గంలో ఎన్నో రకాలుగా వివిధ రూపాలలో వేలాదిమందికి సహాయ, సహకారాలు ఆర్థిక సహకారాలతో పాటు పేదలందరికీ తోడబుట్టినవాడుగా గోళ్ళ రాజేష్ తన వంతు సహకారాలు అందిస్తూ ఉన్నారు. తనకు ఆర్థికంగా ఎంత భారం ఉన్నప్పటికీ కూడా వాటిని లెక్కచేయకుండా కేవలం పేదలకు సాయం చేయాలంటే సంకల్పంతో ముందుకు వెళ్తున్నారు గోళ్ళ రాజేష్ అని తెలిపారు.

భవిష్యత్తులో గోళ్ళ రాజేష్ నంద్యాల నియోజకవర్గ ప్రజలకు ఇంకా ఎన్నో మెరుగైన సేవాసహాయ,సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నారని నియోజవర్గ ప్రజలందరూ కూడా గోళ్ళ రాజేష్ ను భగవంతుడు ఎల్లప్పుడూ చల్లగా చూసి ఆశీర్వదించాలని ఎందుకంటే ఇలాంటి సేవ తత్పరత ఉన్నటువంటి వారిని భగవంతుడు చల్లగా చూస్తే ఇలాంటి వారు భవిష్యత్తులో ప్రజలకు ఇంకా ఎన్నో సేవాసహాయ,సహకారాలు అందించేందుకు ముందుంటారని నంద్యాల నియోజకవర్గ ప్రజలందరూ కూడా గోళ్ళ రాజేష్ ని అతని మంచి మనసును ఆశీర్వదించి భగవంతున్ని ప్రార్థించాలని వారు తెలిపారు.

# రైతు సంక్షేమమే ధ్యేయం.. అన్నదాతకు అండగా మన ప్రభుత్వం



**నంది పత్రిక -ప్యాపిలి** రైతును రాజు చేయడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని, అందులో భాగంగానే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు అండగా నిలుస్తున్నారని డోన్ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీమతి రాజా రేణుక పేర్కొన్నారు. మంగళవారం ప్యాపిలి పట్టణంలోని 8వ వార్డులో అన్నదాత సుఖీభవ మూడో విడత నిధుల విడుదలపై ఘనంగా ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆమె మాట్లాడుతూ, ఎన్నికల హామీ మేరకు ఏడాదికి 20,000 పెట్టుబడి సాయం అందిస్తామని చెప్పిన ప్రభుత్వం, ప్రస్తుతం మూడో విడత కింద ప్రతి రైతు ఖాతాలో 6,000 జమ చేసిందని తెలిపారు. సాగు సమయానికి ఈ నిధులు అందడం వల్ల రైతులకు ఎంతో భరోసా లభిస్తుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం రైతును విస్మరించిందని, కానీ ప్రస్తుత ప్రభుత్వం మార్కెట్ యార్డుల ద్వారా గిట్టుబాటు ధర కల్పించడమే కాకుండా, నేరుగా నగదు బదిలీ ద్వారా సాగు ఖర్చుల భారాన్ని తగ్గిస్తోందని కొనియాడారు.మాజీ ఎంపీటీసీ శ్రీ చల్లా వీరాంజనేయులు మరియు జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షులు శ చల్లా అనుదీప్ కుమార్ వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి పథకం విశిష్టతను వివరించారు. దళారీల ప్రమేయం లేకుండా నేరుగా ఖాతాల్లోకి నగదు జమ కావడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వార్డు రైతులు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, యువజన కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పంచాయతీరాజ్ అభివృద్ధి శిక్షణ తరగతులకు గ్రామపంచాయతీ ప్రజా ప్రతినిధుల డుమ్మా

### 11 గంటలు దాటిన హాజరు కాని స్థానిక ప్రజాప్రతినిధులు



**బనగానపల్లె మార్చి 17 నంది పత్రిక** జిల్లా పంచాయతీరాజ్ అభివృద్ధి ప్రణాళిక శిక్షణ కార్యక్రమంలో భాగంగా మంగళవారము స్థానిక పొదుపు భవనంలో నిర్వహించాల్సిన ఒకరోజు శిక్షణ కార్యక్రమానికి 11 గంటలు దాటినప్పటికీ ఒక ప్రజా ప్రతినిధి హాజరు కాకపోవడంతో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించాల్సిన అధికారులు తరగతులు నిర్వహించలేక ఖాళీగా ఉండిపోయారు . బనగానపల్లె మండల పరిధిలో 24 పంచాయతీలు ఉండగా 29 మంది ఎంపీటీసీలు 260 మంది వార్డు మెంబర్లు ఉన్నారు. వీరందరికి జిల్లా పంచాయతీ అభివృద్ధి శాఖ ఒకరోజు శిక్షణ ద్వారా గ్రామ పంచాయతీల అభివృద్ధిపై సామర్థ్యం శిక్షణ అనే అంశంపై శిక్షణ ఇవ్వాలని స్థానిక ఎంపీడీవో లకు ఆదేశాలు ఇచ్చారు. ఇందు నిమిత్తము హాజరైన స్థానిక ప్రజా ప్రతినిధులకు వారు అవగాహన కల్పించాల్సి ఉంది. అయితే ఉదయం మంగళవారము 11 గంటలు దాటిన గ్రామ పంచాయతీల ప్రజాప్రతినిధులు ఎవరు హాజరు కాలేదు. దింతో ఎంపీడీవో నాగరాజు డిప్యూటీ ఎంపీడీవో బాలాంజనేయులు కార్యాలయ సూపర్డెంట్ హమీదు తప్ప సమావేశ భవనంలోని కుర్చీలన్నీ ఖాళీగా దర్శనమిచ్చాయి. ఈ అంశంపై ఎంపీడీవో వివరణ కోరగా శిక్షణ తరగతులకు హాజరు కావాలని గ్రామపంచాయతీ ప్రజాప్రతినిధులందరికీ సమాచారం ఇచ్చామని అయితే వారు సమయానికి రాలేదని వస్తున్నట్లు సమాచారం ఇచ్చారని తెలిపారు.



# స్థానిక ఎన్నికల గెలుపే లక్ష్యంగా ఏపీ ప్రజానాట్యమండలి....

### ఈనెల 22న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య రాక...

### ఏపీ ప్రజానాట్యమండలి అధ్యక్ష కార్యదర్శులు వెల్లడి....

**నంద్యాల బ్యూరో, మార్చి17(నంది పత్రిక):–** రాబోయే ఆరు నెలల్లో జరగనున్న స్థానిక నగర,మున్సిపాలిటీ పంచాయతీల ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపు కోసం ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి క్షేత్రస్థాయి నుండి పాటల ద్వారా కళారూపాల ద్వారా నిరంతరం పనిచేస్తుందని అందువల్ల భవిష్యత్ కార్యక్రమాలు రూపొందించడం కోసం ప్రజలను చైతన్యపరిచేందుకు ఈనెల 22న నంద్యాల జిల్లా మహానంది కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్రస్థాయి సమావేశం నిర్వహిస్తున్న మన్నారు. అందువల్ల సమావేశానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు ఏపి ప్రజానాట్య మండలి రాష్ట్ర పర్యవేక్షకుడు పి.రామచంద్రయ్య ముఖ్య అతిథులుగా హాజరవుతారని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి నంద్యాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కోయిలకొండ నాగరాజు శివయ్య జిల్లా గౌరవ అధ్యక్షులు బాల ఓబయ్యలు తెలిపారు. మంగళవారం స్థానిక స్వామి రెడ్డి భవన్ నందు ఏపీ ప్రజానాట్యమండలి ముఖ్యుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను క్షేత్రస్థాయి నుండి ప్రజలకు తెలియపరచి వారిని మేల్కొలిపి " కళకళ కోసం కాదు- ప్రజల కోసం" అనే నినాదంతో ముందుకు సాగుతామన్నారు. ముఖ్యంగా డప్పు కళకారులకు వికలాంగులకు సమానంగా పెన్షన్స్ గత ప్రభుత్వం ఇవ్వడం జరిగిందన్నారు. కానీ ప్రస్తుతం కూటమి ప్రభుత్వం డప్పు కళకారుల పెన్షన్ న్ని వృద్ధులతో సమానంగా ఇవ్వడం చాలా బాధాకరమన్నారు. అందువల్ల గత ప్రభుత్వం మాదిరే కూటమి ప్రభుత్వం పెన్షన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రధానంగా నంద్యాల జిల్లాలో చాలా మంది చెక్కభజన, పౌరానిక, తాలం భజన, కోలాటం, డప్పు నృత్యం కళ కారులు అధిక సంఖ్యలో కళనే నమ్ముకొని కుటుంబాలనుపోపోషించు చుకుంటున్నారన్నారు. అటువంటి వారి కళలు కనుమరుగై పోవడం వలన వారి బ్రతుకులు దుర్భరంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.కాగా ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సర్వే చేసి అర్హులైన ప్రతి కళకారులకు ఉపాధి కల్పించి ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. సమావేశంలో శశిధర్ రెడ్డి నాగరాజు హరినాథ్ పాల్గొన్నారు.




# పోస్టాఫీస్‌లో రూ.2.78 లక్షల డబ్బు మాయం



**పోరుమామిళ్ల, మార్చి 17 (నంది పత్రిక):** పోరుమామిళ్ల పట్టణంలోని పోస్ట్ ఆఫీసులో సుమారు రూ.2 లక్షల 78 వేల రూపాయలు మాయం అయ్యాయి. సబ్ పోస్టుమాస్టర్ తిరుపతయ్య తెలిపారు. ఈ సంఘటనపై పోస్టల్ అధికారులు ఫిర్యాదు చేసి, స్థానిక పోలీసులు కార్యాలయంలో విచారణ చేపట్టారు.పోలీసులు డబ్బు కార్యాలయంలో ఉన్న వారిచే దొంగతనం జరిగిందా లేదా బయట నుండి ఎవరో దొంగిలించారా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నాయి.

# మార్కెట్ కమిటీల చైర్మన్ లకు చెక్ పవర్ పునరుద్ధరించాలి

## మంత్రి లోకేష్ కు విన్నవించిన చైర్మన్లు

నంద్యాల సిటీ బ్యూరో మార్చి 17 ( నంది పత్రిక ) రాష్ట్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీల చైర్మన్ లకు చెక్ పవర్ ను పునరుద్ధరించాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ కు వ్యవసాయ కమిటీల చైర్మన్లు విన్నవించారు. మంగళవారం ఉండవల్లి క్యాంపు కార్యాలయంలో మంత్రి లోకేష్ ను రాష్ట్ర వ్యవసాయ మార్కెట్ కమిటీల చైర్మన్ ల సంఘం అధ్యక్షుడు గుంటుపల్లి హరిబాబు ఆధ్వర్యంలో సంఘం ప్రతినిధులు కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో వ్యవసాయ మార్కెట్ కమిటీలకు సంబంధించిన పలు సమస్యలను మంత్రి నారా లోకేష్ కు వివరించారు. కమిటీల బలోపేతానికి, క్షేత్రస్థాయిలో మరిన్ని సేవలలో భాగస్వామ్యం కల్పించాలని కోరుతూ, ప్రభుత్వ నియమ బంధనలలో మార్పులు చేయాల్సిన పరిస్థితులను సంఘం అధ్యక్షుడు గుంటుపల్లి హరిబాబు మంత్రికి వివరించారు. కమిటీల ఆధ్వర్యంలో వ్యవసాయ ఉత్పత్తుల పై పన్నుల వసూలు, గౌరవ వేతనాలు, డొంకరోడ్ల, నిర్మాణాలకు నిధులు మంజూరు,మార్కెట్ కమిటీ నిధుల నుండి సీఎంఎఫ్ 25 శాతం,20 శాతం పెన్షన్ కాంట్రిబ్యూషన్ పై నియంత్రణ తదితర అంశాలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యంగా రైతు శ్రేయస్సు లక్ష్యం గా మార్కెట్ కమిటీ లు అభివృద్ధి చేసేలా మార్కెట్ కమిటీల చైర్మన్ ల కు చెక్ పవర్ పునరుద్ధరణ చేయాలని కోరారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ ల పరిధిలో లింకు (పుంత) రోడ్ల నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయాలని కోరారు. మార్కెట్ కమిటీ చైర్మల కాల పరిమితి 3 సంవత్సరాలు ఉండేలా నిబంధనలు సవరించాలని మంత్రి లోకేష్ కు వివరించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ లకు హోదాలో అలవెన్సులు తేడా లేకుండా ఒకేలా ఉండేలా తెలంగాణా ప్రభుత్వం జి.ఓ యం.యస్. నెం. 28, దీ. 26-02-2018 తరహాలోనే ఏపీలో కూడా అమలు జరిగేలా చూడాలని అన్నారు.రైతు బజార్ల పర్యవేక్షణ మార్కెట్ యార్డు చైర్మన్ ల కు ఉండేలా చేయాలన్నారు.మార్కెట్ కమిటీ చైర్మన్ లకు జిల్లా స్థాయితోపాటు, నియోజకవర్గ పరిధిలో జరిగే ప్రభుత్వ కార్యక్రమాలలో ప్రోటోకాల్ వర్తించేలా చేయాలని మంత్రి నారా లోకేష్ దృష్టికి మార్కెట్ కమిటీల చైర్మన్ ల సంఘం ప్రతినిధులు తీసుకువెళ్లారు. ఈ విషయం పై మంత్రి నారా లోకేష్ సానుకూలంగా స్పందించారని, త్వరలోనే సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని ఆశిస్తున్నట్లు మార్కెట్ కమిటీల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుంటుపల్లి హరిబాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ల సంఘం ప్రధాన కార్యదర్శి కొండ ప్రవీణ్, ఉపాధ్యక్షులు అమర్నాథ్ యాదవ్, ఏరువా శ్రీనివాసులు, బర్రా వాసు, కదిలంఢీ రామచంద్ర రాజు, కిరణ్ చంద్ తదితరులు పాల్గొన్నారు.



# హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీని తనిఖీ చేసిన తహసిల్దార్



శిరివెళ్ల :-(నంది పత్రిక) సిరివెళ్ల మండల కేంద్రంలోని హెచ్. పి. గ్యాస్ ఏజెన్సీ ని తహసిల్దార్ ఐ.విజయశ్రీ మంగళవారం తనిఖీ చేశారు. వంట గ్యాస్ సిలిండర్లకు సంబంధించి ప్రస్తుతం ఎలాంటి కొరత లేదని ప్రజలు ఎటువంటి ఆపోహలను నమ్మవద్దని తెలియజేశారు. స్థానిక ఏజెన్సీలో స్టాకు వివరాలు వంట గ్యాస్ వినియోగదారుల బుకింగ్ వివరాలు డోర్ టు డోర్ డెలివరీ చేసిన వివరాలను తహసిల్దార్ క్షుణ్ణంగా పరిశీలించారు. వంట గ్యాస్ సిలిండర్ల వినియోగదారులు అపోహలను నమ్ముతూ ముందస్తుగానే బుకింగ్ చేసుకుంటూ ఆందోళన చెందుతున్నారని హెచ్. పి. గ్యాస్ ఏజెన్సీ డీలర్ కృష్ణమూర్తి తాసిల్దార్ కు వివరించారు. సాధ్యమైనంత వరకు హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీ శిరివెళ్ల నుండి వినియోగదారులకు సకాలంలో అందిస్తామని ఇటీవల బుకింగ్ చేసుకునే వారి సంఖ్య అమాంతం పెరిగిందని కృష్ణమూర్తి తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలలు హాస్టల్లు సంక్షేమ వసతి గృహాలు తదితర సంస్థలకు వంట గ్యాస్ కొరత లేకుండా అవసరమైన గ్యాస్ సిలిండర్లను అందించాలని తాసిల్దార్ గ్యాస్ ఏజెన్సీ డీలర్ ను ఆదేశించారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్ సి.రాఘవేంద్ర కుమార్, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# బేతంచర్ల పట్టణంలో కోట్ల వారి ఇఫ్తార్ విందు ఘనంగా నిర్వహణ.



బేతంచెర్ల మార్చి 17 ( నందిపత్రిక ). బేతంచర్ల పట్టణంలోని షాది ఖానా ప్రాంగణంలో కోట్లవారి ఇఫ్తార్ విందు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డిమంగళవారం నాడు పాల్గొన్నారు.ముస్లిం సోదరుల పట్ల సౌహార్దతను వ్యక్తం చేస్తూ, కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి స్వయంగా భోజనం వడ్డించి అనుబంధాన్ని మరింత బలపరిచారు. విందులో పాల్గొన్న ముస్లిం సముదాయానికి స్వాగతం పలుకుతూ, మత సామరస్యానికి ప్రాధాన్యత ఇవ్వాలన్న సందేశాన్ని పంచారు.వందలాది ముస్లిం సోదరులు ఈ విందులో పాల్గొని నాయకుల మద్దతు పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా సామాజిక సమైక్యతను ప్రోత్సహించే విధంగా నేతలు చొరవ చూపారు.




# విజిబుల్ పోలీసింగ్ తో ప్రజల భద్రతకు భరోసా.



కర్నూలు నంది పత్రిక.... విజిబుల్ పోలీసింగ్ ను బలోపేతం చేయాలని జిల్లా పోలీసులకు కర్నూల్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశించారు.జిల్లాలో ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం కర్నూల్ ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసులు 'విజిబుల్ పోలీసింగ్' కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా పోలీసులు ప్రజలకు మరింత చేరువవుతూ, నేరాలను నియంత్రించడం, రహదారి భద్రతపై అవగాహన కల్పించడం వంటి చర్యలు చేపడుతున్నారు.

**వాహనాల తనిఖీలు** అనుమానాస్పద వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. ముఖ్యంగా నిషేధిత వస్తువులు, గంజాయి వంటి వాటి అక్రమ రవాణాను అరికట్టేందుకు గట్టి చర్యలు తీసుకుంటున్నారు.

**సైబర్ నేరాలపై అవగాహన** ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా ఉండేందుకు అవసరమైన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నారు. తెలియని లింకులను క్లిక్ చేయవద్దని, వ్యక్తిగత సమాచారాన్ని తెలియని వ్యక్తులతో పంచుకోవద్దని సూచిస్తున్నారు.

**రహదారి భద్రత నిబంధనలు** రహదారి భద్రతపై అవగాహన కల్పించడం , ప్రమాదాలను నివారించేందుకు కృషి చేస్తున్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారు డ్రైవర్లు సీటు బెల్టు పెట్టుకోవాలని స్పష్టం చేస్తున్నారు.

**రహదారి భద్రత నియమాల ఉల్లంఘనలపై చర్యలు** మైనర్ డ్రైవింగ్ చేయకూడదని, సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకెన్ డ్రైవింగ్ వంటి ప్రమాదకర చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు.

అలాగే, ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుంటే కూడా చర్యలు తప్పవని స్పష్టం చేస్తున్నారు. ప్రజలు భద్రతకు సంబంధించిన ఏవైనా సమస్యలు ఎదుర్కొంటే వెంటనే స్థానిక పోలీసులకు గాని , డయల్ 112 కు గాని లేదా డయల్ 100 గాని సమాచారం ఇవ్వాలని సూచిస్తున్నారు.

# మెడికల్ విద్యార్థులకు టీబీ పై అవగాహన కార్యక్రమం




కర్నూలు నంది పత్రిక.....ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో కర్నూల్ మెడికల్ కాలేజీలోని కమ్యూనిటీ మెడిసిన్ ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీ పీజీ మరియు యుజి విద్యార్థులకు క్షయ వ్యాధిపై క్విజ్ , వక్తృత్వ పోటీలు మంగళవారం నాడు కమ్యూనిటీ మెడిసిన్ విభాగం ఆధ్వర్యంలో న్యూ లెక్చరర్ గ్యాలరీలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి నోడల్ ఆఫీసర్ గా కమ్యూనిటీ మెడిసిన్ విభాగాపు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వెంకటేశ్వర్లు వ్యవహరించడం జరిగింది. ఈ క్విజ్ పోటీలో యూజీ మరియు పీజీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనటం జరిగింది. ఈ కార్యక్రమాన్ని టిబి అసోసియేషన్ ఆఫ్ ఏపీ,కర్నూల్ మెడికల్ కాలేజీ, జిల్లా క్షయ నివారణ కేంద్రం లు సంయుక్తంగా నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో జిల్లాక్షయ నివారణ అధికారి డా. మల్లికార్జున, కమ్యూనిటీ మెడిసిన్ విభాగపు అసోసియేట్ ప్రొఫెసర్లు డా.అరుణ,డా. రేణుక, డా. రవి నాయక్, డా. ప్రవీణ, డా. వైష్ణవి, డా. ప్రసన్న రాణి, పీజీ. డా సభా తదితరులు పాల్గొన్నారు.

# ఆస్తిపన్ను బకాయిలపై వడ్డీ రాయితీ

## నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్



కర్నూలు నంది పత్రిక.... ఆస్తిపన్ను బకాయిలపై విధించిన వడ్డీపై 50 శాతం రాయితీని సద్వినియోగం చేసుకోవాలని నగర ప్రజలకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 58 ప్రకారం ఈ నెలాఖరు లోపు ఏకమొత్తంలో బకాయిలను చెల్లించిన పన్నుదారులకు వడ్డీపై 50 శాతం రాయితీ వర్తిస్తుందని తెలిపారు. ఇప్పటికే చెల్లించిన పన్నుదారులకు వచ్చే ఆర్థిక సంవత్సరంలో సర్దుబాటు చేయడం జరుగుతుందని వెల్లడించారు. మంగళవారం రెవిన్యూ విభాగ అధికారులు, అడ్మిన్ కార్యదర్శులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పన్ను వసూళ్లను వేగవంతం చేయడానికి ఇది మంచి అవకాశం అని, బకాయిదారులు తప్పకుండా వినియోగించుకునేలా క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. బ్యానర్లు, ఆటో మైక్ ప్రకటనలు, సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం చేపట్టాలని ఆదేశించారు.అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఆర్వోలు జునైద్, వాజీద్, స్వర్ణలత, ఆర్ఐలు తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ పండుగకు పకడ్బందీ ఏర్పాట్లు

## నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్



కర్నూలు నంది పత్రిక..... రంజాన్ పండుగను పురస్కరించుకొని పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశించారు. మంగళవారం బస్టాండ్ సమీపంలోని పాత ఈద్గా, సంతోష్ నగర్‌లోని ఈద్గాలను ఆయన పరిశీలించారు. స్వచ్ఛత పనులు, పెయింటింగ్, తాగునీటి సరఫరా వంటి కనీస సౌకర్యాలను పండుగ నాటికి పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పండుగ సందర్భంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని కమిషనర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగ ప్రసాద్ బాబు, ఎంఈలు మనోహర్ రెడ్డి, గిరిరాజ్, డిఈఈ నరేష్, ఏఈ షేక్షవలి, శానిటేషన్ ఇంస్పెక్టర్ మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.





# ఆర్ & బి గెస్ట్ హౌస్ లో ఆర్పీలకు పొదుపు గ్రూపు మహిళలతో సమావేశం.

## హాజరైన డోన్ మాజీ ఎం ఎల్ ఎ కోట్ల సుజాతమ్మ.



బేతంచెర్ల మార్చి 17 ( నందిపత్రిక ).గౌరవనీయులు డోన్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ మంగళవారం ఉదయం 11: 00 గంటలకు బేతంచెర్లకు విచ్చశారు 11:00 గంటలకు=&దీ గెస్ట్ హౌస్ నందు గౌరవనీయులు డోన్ మాజీ ఎమ్మెల్యే, కోట్ల సుజాతమ్మ ఆధ్వర్యంలో ప్రభుత్వ పథకాలు, పట్టణ పొదుపు సంఘాల పైన అవగాహన మరియు పొదుపు సమస్యల గురించి ఏర్పాటు చేసిన సమావేశంలో పొదుపు చేయు పలు విషయాలు మహిళలకుతెలియ జేశారు. బేతంచెర్ల నగర పంచాయితి కమీషనర్ హరిప్రసాద్ పంచాయితి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రమాదాలపై వినూత్న అవగాహన కార్యక్రమం

## ట్రాఫిక్ పోలీసులు, ఇంజనీరింగ్ విద్యార్థుల వినూత్న కార్యక్రమం.

కర్నూలు నంది పత్రిక.....కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు కర్నూలు ట్రాఫిక్ సిఐ మన్సరుద్దీన్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా మదనపల్లి లోని వీ×టూ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు కర్నూలు నగరంలోని రాజ్ విహార్ మరియు సి క్యాంప్ ప్రాంతాల్లో రోడ్డు భద్రత, డ్రంక్ అండ్ డ్రైవ్ పై ఒక వినూత్న అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల కలిగే ప్రమాదాలను ప్రజలకు తెలియజేసే విధంగా విద్యార్థులు నాటకం (డ్రామా) ప్రదర్శించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ద్వారా మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రాణనష్టం మరియు ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ప్రజలకు తెలియజేశారు.ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షితంగా ప్రయాణించాలని ట్రాఫిక్ పోలీసులు సూచించారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసు సిబ్బంది మరియు ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.



# వేసవికాలంలో అప్రమత్తంగా ఉండాలి ప్రజల భద్రతకు ప్రత్యేక చర్యలు

### జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి

**కర్నూలు, నంది పత్రిక**....జిల్లాలో కొనసాగుతున్న వేసవికాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రజలు అప్రమత్తంగా ఉండి అవసరమైన జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎండల తీవ్రత మరింత పెరుగుతున్న నేపథ్యంలో ప్రాణ, ఆస్తి నష్టాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం అత్యంత అవసరమని పేర్కొన్నారు.

జిల్లాలోని అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో నీటి కొరత, వడదెబ్బలు, అగ్నిప్రమాదాలు వంటి సమస్యలు అధికమయ్యే అవకాశమున్నందున వాటిని ముందుగానే అంచనా వేసి నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ తెలుపుతూ, వేసవికాలంలో ప్రజల ఆరోగ్యం, భద్రత అత్యంత ప్రాధాన్యతగా తీసుకోవాలని తెలిపారు. ముఖ్య ప్రదేశాల్లో త్రాగునీరు, చలివేంద్రాలు, నీడ సౌకర్యాలు అందుబాటులో ఉండేలా సంబంధిత శాఖలు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పాఠశాలలు, కాలేజీలు, బస్టాండ్లు, మార్కెట్ యార్డులు, దేవాలయాలు వంటి జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు. వ్యవసాయ కార్మికులు, నిర్మాణ కార్మికులు, పారిశ్రామిక కార్మికులు వంటి బహిరంగ ప్రదేశాల్లో పనిచేసే వారికి తగిన విశ్రాంతి, త్రాగునీరు, మజ్జిగ వంటి సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి 3 గంటల వరకు ఎండలో పని చేయకుండా ఉండేలా చర్యలు తీసుకొనవలసినదిగా మరియు అవగాహన కల్పించాలని తెలిపారు. అగ్నిప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. గ్రామాల్లో గడ్డి దిబ్బలు, పొలాలు, అటవీ ప్రాంతాల్లో మంటలు చెలరేగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, అగ్నిమాపక శాఖ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అవసరమైన యంత్రాలు, నీటి వనరులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని తెలిపారు. అలాగే బావులు, చెరువులు, మైనింగ్ కుంటల వద్ద ప్రమాదాలను నివారించేందుకు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, పిల్లలు ఆ ప్రదేశాలకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు వడదెబ్బలకు గురైన వారికి తక్షణ చికిత్స అందించేందుకు సిద్ధంగా ఉండాలని, అంబులెన్సును కూడా సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించడం జరిగిందని, ముఖ్య ప్రదేశాల్లో ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, త్రాగునీరు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు వేసవికాల జాగ్రత్తలపై స్పష్టమైన సమాచారం అందించాలని సూచించారు. అధికారులు ప్రతిరోజూ పరిస్థితులపై సమగ్ర నివేదికలను సేకరించి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలు కూడా అవసరమైన జాగ్రత్తలు పాటించి తమ ఆరోగ్యాన్ని, భద్రతను కాపాడుకోవాలని విజ్ఞప్తి చేశారు.

**ప్రధాన సూచనలు:-** – మున్సిపాలిటీలలో ట్రాఫిక్ జంక్షన్ల వద్ద నీడ సౌకర్యాలు కల్పించాలి. – బస్టాండ్లు, బస్ షెల్టర్ల వద్ద చల్లని త్రాగునీటి చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి. – పాఠశాలలు, కాలేజీలలో విద్యార్థులకు పరిశుభ్రమైన త్రాగునీరు, నీడ సదుపాయాలు కల్పించాలి. – వ్యవసాయ కార్మికులు, ఫ్యాక్టరీలలో పనిచేసే కార్మికులకు త్రాగునీరు, మజ్జిగ, విశ్రాంతి కోసం నీడ వసతులు ఏర్పాటు చేయాలి. – గ్రామ, వార్డు సెక్రటరీలు, స్వయం సహాయక సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ద్వారా అవసరమైన ప్రదేశాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి. – దేవస్థానాలలో భక్తులకు త్రాగునీరు, మజ్జిగ, నీడ సదుపాయాలు కల్పించాలి. – మధ్యాహ్నం 12 గంటల నుంచి 3 గంటల వరకు ఎండలో పని చేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలి.



**భద్రతా చర్యలు:-** – అగ్నిమాపక కేంద్రాలు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలి; యంత్రాలు, సిబ్బంది, నీటి వనరులు అందుబాటులో ఉంచాలి. – గ్రామాల్లో గడ్డి దిబ్బల దగ్గర నీటి సౌకర్యం ఏర్పాటు చేసి అగ్నిప్రమాదాలను నివారించాలి.

– బావులు, చెరువులు, మైనింగ్ కుంటల వద్ద పిల్లలు వెళ్లకుండా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి. – అటవీ ప్రాంతాల్లో మంటలు రాకుండా అటవీశాఖ అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి.

**ఆరోగ్య పరిరక్షణ చర్యలు:-** – వడదెబ్బలకు గురైన వారికి తక్షణ చికిత్స అందించేందుకు వైద్య ఆరోగ్య శాఖ సిద్ధంగా ఉండాలి. ప్రజలు సౌకర్యమైన తెల్లని ఖద్దరు దుస్తులు మరియు టోపీలు ధరించి, గొడుగులు వాడుకొని , ఎక్కువగా నీరు, మజ్జిగ సేవించి తమను ఎండ నుండి కాపాడుకోవాలని సూచించారు. ముఖ్య ప్రదేశాలలో ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, తాగునీరు అందుబాటులో ఉంచాలి. అధికారులు ప్రతిరోజూ పరిస్థితులపై సమగ్ర నివేదికలను సాయంత్రం కలెక్టర్ కార్యాలయానికి పంపించాలని కలెక్టర్ ఆదేశించారు. – ప్రజలు కూడా ఎండాకాలంలో అవసరమైన జాగ్రత్తలు పాటించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యుడిగా కర్నూలు నగర కార్యదర్శి



**కర్నూలు నంది పత్రిక....** కర్నూలుకు చెందిన సి అశోక్ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యుడిగా ఎన్నికయ్యారు. మంగళవారం విశాఖపట్నంలో జరిగిన సమావేశంలో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కర్నూలు నగర కార్యదర్శిగా ఏఐఎస్ఎఫ్ బాధ్యతలు నిర్వహించారు. ఎన్నిక పట్ల రాష్ట్ర నాయకత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అశోక్ మాట్లాడుతూ.. విద్యార్థి సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తామని తెలియజేశారు.

# భారతదేశంలో తొలి ‘స్మార్ట్ కాక్లియర్ ఇంప్లాంట్’ శస్త్రచికిత్స

### కిమ్స్ హాస్పిటల్స్, సికింద్రాబాద్‌లో విజయవంతం



**హైదరాబాద్, నంది పత్రిక**....వినికిడి సమస్యల చికిత్సలో భారతదేశంలోనే ఒక కీలక మైలురాయిగా, కిమ్స్ హాస్పిటల్స్, సికింద్రాబాద్‌లో 3 ఏళ్ల చిన్నారికి దేశంలో తొలి “స్మార్ట్ కాక్లియర్ ఇంప్లాంట్” శస్త్రచికిత్సను వైద్యులు విజయవంతంగా నిర్వహించారు. తీవ్రమైన వినికిడి లోపం ఉన్న చిన్నారికి ఈ అత్యాధునిక ఇంప్లాంట్‌ను అమర్చడం ద్వారా వైద్యరంగంలో మరో కొత్త అధ్యాయం ప్రారంభమైంది. తీవ్రమైన వినికిడి లోపం (సుమారు 70 శాతం కంటే ఎక్కువ) ఉన్నవారికి సాధారణ వినికిడి యంత్రాలు సరైన ప్రయోజనం ఇవ్వనప్పుడు కాక్లియర్ ఇంప్లాంట్ శస్త్రచికిత్సను చేస్తారు. అయితే తాజాగా అమర్చిన ఈ స్మార్ట్ కాక్లియర్ ఇంప్లాంట్ సాంకేతికత భవిష్యత్తులో అప్‌డేట్ చేయగలిగే ప్రత్యేకతతో రూపొందించబడింది. సాంప్రదాయ కాక్లియర్ ఇంప్లాంట్‌లలో ఒకసారి శస్త్రచికిత్స చేసి లోపలి పరికరాన్ని అమర్చిన తర్వాత అది జీవితాంతం అలాగే ఉంటుంది. బయట ఉండే ప్రాసెసర్లు మాత్రమే మారుస్తారు. కానీ కొత్తగా ప్రవేశపెట్టిన స్మార్ట్ కాక్లియర్ ఇంప్లాంట్‌లో లోపలి ఇంప్లాంట్ ఫర్మ్‌వేర్‌ను భవిష్యత్తులో అప్‌గ్రేడ్ చేయగలగడం ప్రధాన ప్రత్యేకత. కొత్త సిగ్నల్ ప్రాసెసింగ్ విధానాలు లేదా సాంకేతిక అభివృద్ధులు వచ్చినప్పుడు మరొకసారి శస్త్రచికిత్స అవసరం లేకుండానే వాటిని ఈ పరికరంలో జోడించవచ్చు. సులభంగా చెప్పాలంటే, మొబైల్ ఫోన్‌లలోని యాప్‌లు కాలక్రమేణా అప్‌డేట్ అవుతూ కొత్త ఫీచర్లు అందించినట్లే, ఈ స్మార్ట్ కాక్లియర్ ఇంప్లాంట్ కూడా భవిష్యత్తులో సాంకేతిక అభివృద్ధులకు అనుగుణంగా మెరుగుపడే విధంగా రూపొందించబడింది. దీని వల్ల పరికరం ఉపయోగకరత ఎక్కువకాలం కొనసాగడమే కాకుండా, భవిష్యత్తులో వచ్చే వినికిడి సాంకేతికతల ప్రయోజనాలను కూడా రోగులు పొందగలుగుతారు. ఈ స్మార్ట్ కాక్లియర్ ఇంప్లాంట్ శస్త్రచికిత్స కేవలం ఒక ఆపరేషన్ మాత్రమే కాకుండా, పూర్తిస్థాయి పునరావాస ప్రక్రియగా భావిస్తారు. కిమ్స్ హాస్పిటల్స్‌లో ఈ శస్త్రచికిత్సను ఈఎన్‌టీ విభాగం హెడ్, సీనియర్ కాక్లియర్ ఇంప్లాంట్ సర్జన్ డా. జనార్ధన్‌రావు జగిని నేతృత్వంలోని నిపుణుల బృందం విజయవంతంగా నిర్వహించింది. ఈ బృందంలో చీఫ్ ఆడియాలజిస్ట్ మరియు కాక్లియర్ ఇంప్లాంట్ క్లినికల్ స్పెషలిస్ట్ డా. శివప్రసాద్ బొడ్డుపల్లి, ఆడియాలజిస్ట్ డా. దివ్య కూడా పాల్గొన్నారు. చిన్న వయసులోనే కాక్లియర్ ఇంప్లాంట్ చేయడం వలన పిల్లలలో మాటలు నేర్చుకునే సామర్థ్యం, భాషా అభివృద్ధి సాధారణ స్థాయికి చేరుకునే అవకాశం ఎక్కువగా ఉంటుంది. 3 ఏళ్ల వయసులో ఈ స్మార్ట్ కోక్లియర్ ఇంప్లాంట్ చేయడం ద్వారా ఆ చిన్నారికి భవిష్యత్తులో మెరుగైన వినికిడి సామర్థ్యం మరియు సాధారణ భాషా అభివృద్ధికి మార్గం సుగమమైంది. ఈ విజయవంతమైన శస్త్రచికిత్సతో కిమ్స్ హాస్పిటల్స్ అంతర్జాతీయ స్థాయి సాంకేతికతను భారతీయ రోగులకు అందిస్తూ కాక్లియర్ ఇంప్లాంట్ చికిత్సలో కొత్త ప్రమాణాలను స్థాపిస్తోందని వైద్యులు తెలిపారు.

# 4.14 కోట్లు పలికిన ఇందిరా ప్రియదర్శిని కూరగాయల మార్కెట్.

### కమిషనర్ ఎన్.మౌర్య.



**తిరుపతి బ్యూరో చీఫ్ మార్చి 17** నగరపాలక సంస్థ పరిధిలోని ఇందిరా ప్రియదర్శిని కూరగాయల మార్కెట్ కు నిర్వహించిన వేలం పాటలో 4.14 కోట్లకు పలికిందని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. 2026-2027 సంవత్సరానికి మంగళవారం నగరపాలక సంస్థ పరిధిలోని ఇందిరా ప్రియదర్శిని కూరగాయల మార్కెట్, రామచంద్ర గుంట కట్టపై ఉన్న పట్నూల్ వీధి కూరగాయల మార్కెట్ కు, జంతు వధశాలకు, గాంధీ రోడ్డు, తిలక్ రోడ్డు, మాస్కు రోడ్డు, త్యాగరాజ మండపం, దేవేంద్ర థియేటర్ రోడ్డు, కేటి రోడ్డు మార్గముల యందు, హరే రామ హరే కృష్ణ రోడ్డు ఇరువైపులా, కపిల తీర్థం రోడ్డు జంక్షన్ పార్కింగ్, శ్రీనివాసం పక్కన పార్కింగ్ స్థలాలకు, గోవిందరాజ దక్షిణ, ఉత్తర మాడా వీధుల పార్కింగ్ స్థలాల లీజుకు మంగళవారం సీల్డు టెండర్లు, బహిరంగ వేలం నిర్వహించామని కమిషనర్ తెలిపారు. ఇందిరా ప్రియదర్శిని కూరగాయల మార్కెట్ వేలంలో వై.గీత 4.14 కోట్ల రూపాయల హెచ్చు పాటతో దక్కించుకున్నారు. రామచంద్రగుంట కట్ట పట్నం వీధి కూరగాయల మార్కెట్ ను ముని రాజబాబు 3.30 లక్షల రూపాయల హెచ్చు పాటతో దక్కించుకున్నారు. జంతు వధశాలను వి.గణేష్ 5.85 లక్షలు హెచ్చు పాటతో దక్కించుకున్నారు. గాంధీ రోడ్డు, తిలక్ రోడ్డు, మాస్క్ రోడ్డు, త్యాగరాజ మండపము, దేవేంద్ర థియేటర్ రోడ్డు, కె.టి. రోడ్డు, హరే రామ హరే కృష్ణ రోడ్డుకు ఇరువైపులా, కపిల తీర్థం రోడ్డు జంక్షన్ల యందు పార్కింగ్ వసూలు చేయుటకు నిర్వహించిన వేలంలో వి. గణేష్ 50.74 లక్షల రూపాయల హెచ్చు పాట పాడి దక్కించుకున్నారు. శ్రీనివాసన్ పక్కనగల పార్కింగ్ స్థలము లో రుసుము వసూలుకు బాలాజీ 19.11 లక్షల రూపాయల హెచ్చు పాట పాడి దక్కించుకున్నారు. గోవిందరాజ ఉత్తర, దక్షిణ మాడ వీధుల్లో పార్కింగ్ రుసుము వసూలుకు రాధ 12.39 లక్షల రూపాయల హెచ్చు పాట పాడి దక్కించుకున్నారని తెలిపారు. వేలం పాటలో హెచ్చు పాట పాడి మార్కెట్, తదితరాలను దక్కించుకున్న వారు నగరపాలక సంస్థ నియమనిబంధనలను తప్పక పాటించాలని కమిషనర్ తెలిపారు. ఈ వేలం పాటలో ట్రైనీ కలెక్టర్ రఘువంశీ, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, రెవిన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, తదితరులు పాల్గొన్నారు.

# రిజిస్ట్రేషన్ ,స్టాంపు ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సబ్ రిజిస్టర్ బాలసుబ్రమణ్యం....

**సిరివెళ్ల :::(నంది పత్రిక)**రాష్ట్ర రిజిస్ట్రేషన్స్ స్టాంపు ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సిరివెళ్ల సబ్ రిజిస్టర్ బాలసుబ్రమణ్యం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు అన్నారు. అనంతరం సబ్ రిజిస్టర్ బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నిక కు సహకారం అందించిన వారందరికీ ఎంప్లాయిస్కు నా యొక్క ధన్యవాదాలు. సబ్ రిజిస్టర్ శాఖలో నాకు ఇచ్చిన పదవికి సమస్యల పరిష్కారనికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.

# ఏక మొత్తంగా ఆస్థి పన్ను చెల్లించి వడ్డీ పై 50 శాతం రాయితీని పొందండి.

### కమిషనర్ ఎన్.మౌర్య.

**తిరుపతి బ్యూరో చీఫ్ మార్చి 17 నంది పత్రిక** తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని ఇంటి యజమానులు బకాయి ఉన్న ఆస్థి పన్నులను ఒకేసారి చెల్లించి వడ్డీ లో 50శాతం రాయితీ పొందాలని కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆస్తిపన్ను చెల్లింపు పై 50 శాతం వడ్డీ మాఫీ చేస్తూ జి.ఓ.యం.యస్. నెం. 58 ఎం.ఏ. & యు.డి. (సి2) డిపార్టుమెంటు, తేది. 16- 03- 2026 న ఉత్తర్వులు జారీ చేసిందని, ఈ సదవకాశాన్ని ఆస్తిపన్నుదారులు సద్వినియోగం చేయనుకోవాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు అనుసరించి నగరపాలక సంస్థకు చెల్లించవలసిన ఇంటిపన్నులు, ఖాళీ జాగా పన్నుల బకాయిలు మార్చి 31 వ తేదీ లోపు ఏక మొత్తంగా ఒకే సారి చెల్లించిన యెడల వాటిపై విధించబడిన వడ్డీనందు 50 శాతం మినహాయింపును పొందవచ్చునని తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని గృహ యజమానులు/ ఆస్తిపన్ను చెల్లింపుదారులు ప్రభుత్వం కల్పించిన ఈ సదవకాశం వినియోగించుకొని నగరపాలక సంస్థకు చెల్లించవలసిన ఇంటిపన్నులు, ఖాళీ జాగా పన్నుల బకాయిలు వెంటనే చెల్లించి, 50 శాతం వడ్డీ రాయితీని పొందాలని విజ్ఞప్తి చేశారు. ఈ అవకాశం మార్చి 31 వ తేదీ వరకు మాత్రమే ఉంటుంది. ఎటువంటి పొడిగింపు ఉండదని తెలిపారు. సకాలంలో పన్నులు చెల్లించి నగర అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కమిషనర్ ఎన్. మౌర్య ప్రజలను కోరారు.



# మహిళను వేదించిన కేసులో ముద్దాయికి జైలుశిక్ష

### -8 ఏళ్ళతర్వాత కోర్టు తీర్పూ వెలువర్సిన వైనం



**కొత్తపల్లి - నంది పత్రిక :** 2017 సంత్సరంలో ఓ మహిళను లైంగికంగా వేధించిన కేసులో 8 ఏళ్ళ తర్వాత ఆత్మకూరు జూనియర్. సివిల్ జడ్జి కోర్టు తీర్పు వెలువర్చింది. మంగళవారం ముద్దాయి రమణను కోర్టులో హాజరు పరుచగా అత్మకూరు జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ రాహుల్ అంబేద్కర్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసెక్యూటర్ బాబు రాజేంద్ర ప్రసాద్ విచారణ అనంతరం ముద్దాయికి ఒక సంవత్సరం జైలుశిక్ష, రూ.30 వేలు జరిమాన విధించినట్లు ఎస్ఐ జయశేఖర్ తెలిపారు. ఆయన తెలిపిన విరాల మేరకు వివరాల్లోకి వెలితే 2017 సంవత్సరంలో మండలంలోని వీరాపురం గ్రామంలో రమణ అనే వ్యక్తి అదే గ్రామంలో మల్లెపూల శివమ్మ అనే మహిళ ఇంటివద్దకు వెల్లి మహిళ భర్తకు డబ్బులు ఇచ్చి మధ్యం తీసుకురమ్మని ఇంటి బయటికి పంపించాడు. అదే సమయంలో ఇంట్లో ఉన్న మహిళ వద్దకు వెల్లి ఇళ్ళు కట్టుకొనేందుకు లక్షరూపాయాలు ఇస్తానని అందుకు బదులుగా నీవు నాకు లొంగాలని లేకపోతే నీభర్తను చంపేస్తానని బెదిరిస్తే అప్పటి హెడ్ కానిస్టేబుల్ యేసయ్య మహిళ పిర్యాదు మేరకు కేసునమోదు చేశాడని ఎస్ఐ తెలిపారు. తదుపరి విచారణ అప్పటి ఎస్ఐఐ శివశంకర్ నాయక్ సమగ్ర విచారణ చేసి ' చార్జిషీట్ ఫైల్ చేశాడని తెలిపారు. ఈ కేసుపై జిల్లా ఎస్పీ సునీల్ షొరాజ్ ప్రత్యేక పర్యవేక్షణ ద్వారా ఆత్మకూరు డీఎస్పీ రామాంజీ నాయక్ రూరల్ సీఐ సురేష్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు సాక్షులను కోర్టు కానిస్టేబుల్ మల్లికార్జున కోర్టులో ప్రవేశ పెట్టినామని. దీంతో జడ్జీ మద్దాయికి శిక్షతోపాటు, జరిమాన విధించినట్లు ఎస్ఐ జయశేఖర్ వెల్లడించారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న టిడిపి సీనియర్ నాయకుడు భార్గవ్ రామ్



**ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 17 నంది పత్రిక** రుద్రవరం మండలం చిలకలూరి గ్రామంలో పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని ఉపవాసం ఉన్న ముస్లిం సోదరులకు, గ్రామ టీడీపీ నాయకుడు ముస్లిం సోదరుడు ముళ్ల రజాక్ ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు . ఈ కార్యక్రమానికి ఆళ్లగడ్డ టిడిపి సీనియర్ నాయకుడు భార్గవ్ రామ్ పాల్గొన్నారు. చిలకలూరి గ్రామానికి చేరుకున్న ఆయనకు ముస్లిం సోదరులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. అక్కడ ఏర్పాటు చేసిన రంజాన్ మాసంలో ఉపవాసం ఉన్న ముస్లిం సోదరులకు ఆయన భోజనాన్ని వడ్డించారు. అనంతరం వారితో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.



# రైతులకు చివరి ఆయకట్టు వరకు నీరు అందించాలని సీఎం కు వినతి



**ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 17, నంది పత్రిక** ఆళ్లగడ్డ నియోజక వర్గంలోని కె సి కెనాల్ ఆయకట్టు రైతులకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించాలని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ, భూమా జగత్ విఖ్యాత్ రెడ్డిలు మంగళవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిసి వినతి పత్రం సమర్పించారు. అనంతరం వారు రానున్న వేసవి కాలంలో ఆళ్లగడ్డ నియోజకవర్గం ప్రజలకు తాగునీటి సమస్యలు రాకుండా పరిష్కారం చూపుటకు నిధులు మంజూరు చేయాలని సీఎం చంద్రబాబు నాయుడును కోరారు. సీఎం చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు

# టిడిపి కార్యకర్త కుటుంబానికి అండగా యువ నాయకుడు మారుతి నాయుడు

### మట్టి ఖర్చులకోసం 15000 అందజేత

**ఆదోని మార్చి 17** ఆదోని నియోజకవర్గం లోని దొడ్డనకేరి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త బోయ తలారి వీరేంద్ర గారు గ్రామంలోని పంట పొలంలో వేరుశనగ మిషన్‌కు వేస్తుండగా ప్రమాదవశాత్తు మిషన్‌లో పడి దుర్మరణం పాలయ్యారు. ఈ విషాద ఘటన తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు మారుతీ నాయుడు గారు వెంటనే ఆదోని ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. అలాగే తెలుగుదేశం పార్టీ కార్యకర్తల భీమా పథకం ద్వారా రూ.5 లక్షల ఇన్సూరెన్స్ అందజేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం కుటుంబానికి తక్షణ సహాయంగా రూ.15,000 మట్టి ఖర్చుల నిమిత్తం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆదోని టీడీపీ మండల అధ్యక్షులు దొడ్డనకేరి కే. శివప్ప గారు, ఆదోని టౌన్ ప్రెసిడెంట్ బి. తిమ్మప్ప గారు, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ చౌదరి గారు మరియు దొడ్డనకేరి గ్రామస్థులు పాల్గొన్నారు.



## దివ్యాంగ శక్తి పథకాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి చేత ప్రారంభం



ఏలూరు బ్యూరో చీఫ్,మార్చ్, 17 నంది పత్రిక ఏలూరు జిల్లాలో దివ్యంగులకు ఉచిత బస్సు ప్రయాణం 'దివ్యాంగ శక్తి ' పథకాన్ని ఈనెల 18వ తేదీ ఉదయం 11. 30 ని.లకు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి భీమడోలు మండలం సత్యనారాయణపురం గ్రామంలో ప్రారంభిస్తారు. అనంతరం సత్యనారాయణపురం నుండి ఏలూరు వరకు వారితో కలిసి ప్రయాణిస్తారు. అనంతరం కలెక్టరేట్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని దివ్యాంగులను వారి సమస్యలను గురించి అడిగి తెలుసుకుంటారు.

## కైకలూరు 22ఏ భూ సమస్యలపై సర్వే నంబర్లు వారిగా పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం :జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి



ఏలూరు బ్యూరో చీఫ్, మార్చి , 17 నంది పత్రిక : కైకలూరు నియోజకవర్గంలో 22ఏ భూ సమస్యలపై సర్వే నంబర్ల వారీగా పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయిప్రసాద్ కు తెలిపారు. జిల్లాలో 22 ఏ భూ సమస్యల పరిష్కారాలపై మంగళవారం భూపరిపాలన శాఖ ముఖ్య కమీషనర్ జి. జయలక్ష్మి తో కలిసి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయిప్రసాద్ మాట్లాడుతూ కైకలూరు నియోజకవర్గంలో 22 ఏ భూ సమస్యల పరిష్కారంలో క్షేత్రస్థాయిలో సర్వే నెంబర్ల వారీగా పరిశీలన చేసి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాల పునర్విభజన సమయంలో కైకలూరు నియోజకవర్గం ఉమ్మడి కృష్ణా జిల్లా నుండి ఏలూరు జిల్లాలో చేరిందన్నారు. కైకలూరు నియోజకవర్గంలోని ముదినేపల్లి, మండవల్లి మండలాల్లో 22 ఏ భూ సమస్యలకు సంబంధించి ఉమ్మడి కృష్ణా జిల్లాలోని అందుబాటులో ఉన్న రికార్డులను పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని సిఎస్ కి తెలియజేసారు. జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ, డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, ప్రభృతులు పాల్గొన్నారు.

## విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షుడు రోడ్డు ప్రమాదంలో మృతి



వెల్దండ మండలంలో రాఘాయపల్లి గెట్ సమీపంలో మంగళవారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. నాగర్ కర్నూల్ విశ్వహిందూ పరిషత్ ఉపాధ్యక్షుడు గిరిధర్ రెడ్డి అని స్థానికులు తెలిపారు.పోలీసులు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. కల్వకుర్తి మండలంలోని మార్చాల గ్రామానికి చెందిన తలసాని గిరిధర్ రెడ్డి ప్రయాణిస్తున్న కారుకు బొలెరో వాహనం ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. బొలెరో వాహనం డ్రైవర్ మహేష్, అతని సహాయకులు నాగేంద్ర తీవ్రంగా గాయపడ్డారు. ఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై చికిత్స నిమిత్తం వారిని ఆమనగల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఆయన అనంతరం మృదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని ఎస్సై కురుమూర్తి తెలిపారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## కేంద్ర ప్రభుత్వ వైఫల్యంతోనే గ్యాస్ సంక్షోభం.. పోలే అశోక్



కేంద్ర ప్రభుత్వం వైఫల్యంతోనే గ్యాస్ సిలిండర్ల సమస్య తీవ్రతరమై కొరత ఏర్పడిందని బీఆర్ఎస్ పార్టీ మండల యువ నాయకుడు అశోక్ మంగళవారం పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో అన్నారు. పెంచిన గ్యాస్, పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించాలని, చెమురు సంక్షోభాన్ని నివారించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో నెలకొన్న ఈ సంక్షోభానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న దూరదృష్ట లేని విధానాలే కారణమన్నారు. వినియోగదారులను రక్షించాల్సింది పోయి ఆ భారాన్ని ప్రజలపై మోపడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. గృహ సిలిండర్లపై రూ.60 రూపాయలు, వాణిజ సిలిండర్లపై రూ. 115 రూపాయలు పెంచడంతోపాటు అనేక ప్రాంతాలలో లభ్యతలో లేకపోవడంతో వంట గ్యాస్ పొందడానికి ప్రజలు మండే ఎండలో, క్యూలైన్లో గంటల తరబడి నిలబడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యవసర వస్తువైన ఎల్పిజిని రోజువారి పోరాటంగా మలిచారని మండిపడ్డారు. వాణిజ సిలిండర్లపై ఆధారపడిన చిరు వ్యాపారులైన టీ స్టాల్, దాబాలు, రెస్టారెంట్లు పనిచేసేవారు ఇప్పటికే సగం మంది ఉపాధిని కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా చెమరు కొరతను నివారించి వినియోగదారులకు సిలిండర్లు అందుబాటులో ఉంచాలని డిమాండ్ వ్యక్తం చేశారు.

## రోహిత్ రెడ్డి డ్రగ్స్ కేసులో కీలక నిర్ణయం

రంగారెడ్డి జిల్లా మొయినాబాద్‌లోని బీఆర్ఎస్ నేత పైలట్ రోహిత్ రెడ్డి ఫామ్ హౌస్ డ్రగ్స్ కేసులో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ వ్యవహారంపై ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్‌ను ఏర్పాటు చేసింది. దీనికి చేవెళ్ల డీసీపీ యోగేశ్ గౌతమ్ నేతృత్వం వహిస్తారని స్పష్టం చేసింది. ఈ మేరకు తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. రోహిత్ రెడ్డి ఫామ్ హౌస్‌లో జరిగిన పార్టీ వ్యవహారంపై సిట్ విచారణ చేయనుంది. దుబాయ్ లింకులు, డ్రగ్స్ దందా, నమిత్ శర్మ రియల్ వ్యాపారాలు తదితర అంశాలపై సిట్ విచారణ జరపనుంది. ఈ డ్రగ్స్ కేసులో వీటిని ఎక్కడి నుంచి తీసుకు వచ్చారు? ఈ పార్టీలో పాల్గొనేందుకు వచ్చిన వ్యాపారులు ఎవరు? వారికి మీకు ఉన్నా లింకులు, దుబాయ్ లింకులు తదితర అంశాలపై పలు కోణాల్లో విషయాలను రాబట్టేందుకు ఈ సిట్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ వ్యవహారంలో పూర్తి స్థాయి దర్యాప్తు జరిపి ప్రభుత్వానికి సిట్ నివేదికను అందించనుంది. మొయినాబాద్‌లోని పైలట్ రోహిత్ రెడ్డికి చెందిన ఫామ్ హౌస్‌పై ఆదివారం పోలీసులు అకస్మికంగా దాడి చేశారు. ఈ సమయంలో న్యూఢిల్లీకి చెందిన నమిత్ శర్మ.. కాల్పులు జరిపారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు.. వారిని చుట్టిముట్టారు. ఈ సందర్భంగా 11 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరికి డ్రగ్స్ టెస్ట్ నిర్వహించారు. వారిలో పలువురికి పాజిటివ్ వచ్చింది. వారిలో ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్ కుమార్ సైతం ఉన్నారు. ఆయనకు కూడా డ్రగ్స్ పరీక్షల్లో పాజిటివ్ వచ్చింది. అలాగే పైలట్ రోహిత్ రెడ్డికి పాజిటివ్ వచ్చింది.

## మండలాల అంతర్గత అభివృద్ధి పనులపై కలెక్టర్ సమీక్ష

### అభివృద్ధి పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం.



కేసముద్రం, మార్చి 17(నంది పత్రిక): మండలాల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరిష్ ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, జిల్లాలోని అన్ని మండలాల ఎంపీడీవోలు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం సిబ్బందితో నూతనంగా నిర్మాణంలో ఉన్న గ్రామపంచాయతీ భవనాలు, అంగన్వాడీ కేంద్రాలు, సీసీ రోడ్లు, అంతర్గత అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గ్రామపంచాయతీ భవనాలు లేని, నూతనంగా గ్రామ పంచాయతీ కార్యాలయాల భవనాలు 21 మంజూరు కాగా 13 భవనాల పనులు పురోగతిలో ఉన్నాయని, మిగతా 8 భవనాల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలనీ, 30 అంగన్వాడీ కేంద్రాలు మంజూరు కాగా 23 భవనాల నిర్మాణాలు పురోగతిలో ఉన్నాయని, మిగతా భవనాల నిర్మాణాలకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సిసి రోడ్లు, మరుగుదొడ్లను వెంటనే లక్ష్యంలోపు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం క్షేత్రస్థాయిలో అన్ని గ్రామ పంచాయతీలకు నూతన భవనాలను నిర్మించాలని సూచించిన నేపథ్యంలో అందుకు సంబంధించి ఇదివరకే ప్రారంభమైన భవనాలను ఆర్థిక సంవత్సరం మార్చి లోగా లక్ష్యాలను పూర్తి చేయాలని, పురోగతిలో ఉన్న భవనాల నిర్మాణం కోసం సంబంధిత విభాగాల సిబ్బంది సమన్వయంతో కలిసి పనిచేసి లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. ప్రతి అంగన్వాడి కేంద్రానికి సొంత భవనం నిర్మించడం కోసం గతంలో ప్రారంభమైన పనులను వెంటనే పూర్తి చేయాలని సూచించారు. గ్రామ, పట్టణ స్థాయిలలో అంతర్గత అభివృద్ధి పనులు సైడ్ డ్రైనేజీలు, సీసీ రోడ్లు, భవనాల మరమ్మత్తుల పనులలో వేగం పెంచి పూర్తిచేసి ప్రజలకు అందించాలని సూచించారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, జడ్పీ సీఈవో పురుషోత్తం, డిపిఓ హరిప్రసాద్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ ఈఈ విద్యాసాగర్, అన్ని మండలాల ఎంపీడీవోలు, అసిస్టెంట్ ఇంజనీర్స్, ఎంపీఓలు, తదితరులు పాల్గొన్నారు.

## రితిన్స్ అకాడమీ కోచింగ్ సెంటర్ నవోదయ రిజల్ట్స్ లో ప్రభంజనం... ప్రభంజనం...ప్రభంజనం...

### శరత్ చంద్ర విద్యార్థికి శుభాకాంక్షలు తెలియజేసిన డైరెక్టర్ & మోటివేషన్ స్పీకర్ ప్రకాష్






జహీరాబాద్ నియోజకవర్గంలో రితిన్స్ అకాడమీ కోచింగ్ సెంటర్ మరియు స్టడీ హాల్ లో కొన్ని సంవత్సరాల నుండి వరుసగా అన్ని రిజల్ట్స్ లో ప్రభంజనం సృష్టిస్తుంది ఈ రోజు విడుదల చేసిన జవహర్ నవోదయ రిజల్ట్స్ లో కూడా శరత్ చంద్ర అనే విద్యార్థికి ఓవర్ఆల్ నెంబర్ వన్ ర్యాంక్ సాధించి ప్రభంజనం సృష్టించాడు రితిన్స్ అకాడమీ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ మరియు మోటివేషన్ స్పీకర్ ప్రకాష్ , విద్యార్థి శరత్ చంద్ర కు శుభాకాంక్షలు తెలియచేశారు.మరియు వారి తల్లితండ్రులు ఎంతో ఆనందం వ్యక్త పరిచారు.కాబట్టి నవోదయ కోచింగ్ కోసం మా రితిన్స్ అకాడమీ కోచింగ్ సెంటర్ కి వచ్చి రిజల్ట్స్ ప్రభంజనం సృష్టించగలరని డైరెక్టర్ & మోటివేషన్ స్పీకర్ తెలియచేశారు.

## మండిపోతున్న ఎండలు.. వెల్దండలో 37.8 డిగ్రీలు



వెల్దండ మండలంలోని బొల్లంపల్లి గ్రామంలో భానుడు ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. మార్చి నెలలోనే ఎండలు మండిపోవడంతో మధ్యాహ్నం వేల ప్రజలు బయటకు వచ్చేందుకు జంకుతున్నారు. ఉక్కపోతతో ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. మంగళవారం వెల్దండ మండలంలోని బొల్లంపల్లి గ్రామంలో 37.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది. దీంతో వ్యవసాయ పొలాలకు వెళ్లే రైతులు, వ్యవసాయ కూలీలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ఎండ తాకిడిని తట్టుకోలేక ఇలా నెత్తికి రుమాళ్ళు కప్పుకొని వెళుతున్నట్టు తెలిపారు.

## ఆస్తిపన్ను చెల్లింపుదారులకు శుభవార్త వడ్డీలో 50శాతం రాయితీ కల్పించిన ఎపి ప్రభుత్వం

మున్సిపాలిటీల్లో ఆస్తి పన్ను చెల్లింపుదారులకు రాష్ట్ర ప్రభుత్వం భారీ ఊరటనిచ్చింది. ఆస్తి పన్ను బకాయిలు పెరిగిపోయిన నేపథ్యంలో బకాయిల వసూలు కోసం ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటి వరకు పేరుకుపోయిన ఆస్తి పన్ను బకాయిలపై వడ్డీలో 50 శాతం రాయితీ కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ జీవో నెంబర్ 58ని విడుదల చేశారు. దీని ప్రకారం ఈ నెల 31 తేదీలోగా బకాయిలు పూర్తిగా చెల్లించిన వారికి వడ్డీలో 50 శాతం రాయితీ లభిస్తుంది. ఇప్పటికే వడ్డీతో కలిపి పన్ను చెల్లించిన వారికి తదుపరి బిల్లులో ఆ మినహాయింపు మొత్తాన్ని సర్దుబాటు చేసి ఇస్తామని జీవోలో స్పష్టంగా పేర్కొన్నారు.

## సుస్థిర అభివృద్ధి లక్ష్యం కోసం ఒకరోజు శిక్షణ

### శిబిరాన్ని ప్రారంభించిన ఎంపీపీ గజ్జల రాఘవేంద్ర రెడ్డి



ఆళ్లగడ్డ : ప్రతినిధి మార్చి 17 నంది పత్రిక ఆళ్లగడ్డ ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ఎంపిటిసి మరియు వార్డ్ మెంబర్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం జరిగింది. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఎంపీపీ గజ్జల రాఘవేంద్ర రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో గజ్జల రాఘవేంద్రారెడ్డి, ఎంపీడీవో నూర్జహాన్ లు మాట్లాడుతూ సుస్థిర అభివృద్ధి లక్ష్యం కోసం వీరందరికీ శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో సరళ, రాఘవేంద్ర రెడ్డి, ఏపిఓ ప్రతాప్, సచివాలయ సిబ్బంది, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చిన గౌరు సోదరులు

### ముస్లిం సోదరులకు పవిత్రమైన మాసం రంజాన్ మాసం కేంద్ర కాటన్ బోర్డు మాజీ సభ్యులు సిపి శ్రీనివాసరెడ్డి




ఆళ్లగడ్డ, ప్రతినిధి మార్చి 17 నంది పత్రిక యువజన గళం: న ఆళ్లగడ్డ మండలం ఓబులంపల్లి గ్రామంలో పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాసం ఉన్న ముస్లిం సోదరులకు, గ్రామ టీడీపీ నాయకుడు గౌరు వెంకటరామిరెడ్డి , ఎన్నారై గౌరు రామకృష్ణారెడ్డి లు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ ఇఫ్తార్ విందులో కేంద్ర కాటన్ బోర్డు మాజీ సభ్యులు, టిడిపి నాయకుడు సిపి శ్రీనివాస రెడ్డి పాల్గొని ముస్లిం సోదరులకు స్వయంగా వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింలకు పవిత్ర మాసం రంజాన్ మాసం అన్నారు. ఇలాంటి రంజాన్ మాసంలో తాను పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతూ ప్రతి ఒక్కరూ శాంతి సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఓబులంపల్లి గ్రామ నాయకులు గౌరు వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ రంజాన్ మాసం ప్రేమ, సహనం, దానధర్మాలకు ప్రత్యేకగా నిలుస్తుందన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నారై గౌరు రామకృష్ణారెడ్డి ఫోన్ ద్వారా మాట్లాడుతూ, అత్యంత పవిత్రమైన రంజాన్ మాసంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రధాన ప్రేరణగా నిలుస్తున్న ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ గారి సేవలను ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. ముస్లింల సంక్షేమం, అభివృద్ధి కోసం అఖిల ప్రియ నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. అలాగే ఎన్డీఏ ప్రభుత్వంలోని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మైనారిటీల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వబడుతున్నదని, పలు సంక్షేమ పథకాల ద్వారా ముస్లిం సమాజానికి మేలు జరుగుతోందని ఆయన తెలిపారు. రంజాన్ సందర్భంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు సామాజిక ఐక్యతను మరింత బలపరుస్తాయని పేర్కొన్నారు.

## భూ సంబంధిత వివాదాలకు ముగింపు పలికి, ప్రజలకు తక్షణ ఉపశమనం కల్పించడమే 22-ఏ కేసుల పరిష్కారం లక్ష్యం ..

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.



భీమవరం బ్యూరో చీఫ్ మార్చి 17 నంది పత్రిక జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో మంగళవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక( పి జి ఆర్ ఎస్) మరియు రెవెన్యూ క్లినిక్స్ కార్యక్రమంలో భాగంగా, నిషేధిత భూముల జాబితా 22-ఏ కు సంబంధించిన దరఖాస్తులపై జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సంయుక్తంగా విచారణ చేపట్టారు. ఈ విచారణలో సంబంధిత మండల తహసీల్దార్లు, సర్వేయర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు తమ భూముల క్రమబద్ధీకరణ కోసం పెద్దఎత్తున పీజీఆర్ఎస్ మరియు రెవెన్యూ క్లినిక్స్ ద్వారా దరఖాస్తులు సమర్పిస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో 22-ఏ కేసుల పరిష్కారానికి రెవెన్యూ శాఖ ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ప్రజలకు న్యాయం జరిగేలా పారదర్శకంగా, నిష్పాక్షికంగా విచారణలు నిర్వహించి కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ప్రతి మంగళవారం రోజును 22-ఏ కేసుల విచారణకు ప్రత్యేకంగా కేటాయించినట్లు తెలిపారు. రైతులు విచారణకు హాజరవుతున్నప్పుడు సంబంధిత భూమి పత్రాలు, ఆధారాలు పూర్తిగా సమర్పిస్తే కేసులను వేగంగా పరిశీలించి, నిబంధనల మేరకు తక్షణ నిర్ణయం తీసుకోవడం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. నేడు నిర్వహించిన విచారణలో మొత్తం 23 (22-ఏ కేసులను) పరిశీలించగా, అందులో 15 కేసులు పరిష్కరించబడినట్లు, అవసరమైన పత్రాలు సమర్పించని 7 కేసులను వచ్చే వారానికి వాయిదా వేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. రైతులు తమ భూములకు సంబంధించిన అన్ని రికార్డులు, ఆధారాలను సిద్ధంగా ఉంచుకుని విచారణకు హాజరుకావాలని, తద్వారా కేసుల పరిష్కారం వేగవంతం అవుతుందని సూచించారు. భూ వివాదాల పరిష్కారంలో పారదర్శకతకు ప్రాధాన్య తనిస్తూ ప్రజలకు న్యాయం చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ అధికారులు, తహసీల్దార్లు, సర్వేయర్లు మరియు అర్జీదారులు పాల్గొన్నారు..



# సమాజానికి చీడలా..డ్రగ్స్ మహమ్మారి !

ఉడ్తా పంజాబ్... పేరుతో ఆనాడు గోలగోల జరిగింది. పంజాబ్ మాదక ద్రవ్యాలకు నిలయంగా మారింది. అక్కడ యువత పెడదారి పడుతోందని దేశవ్యాప్తంగా ఆందోళన వెల్లువెత్తింది. దీనిపై సినిమాలు వచ్చాయి. ఇప్పుడు దేశంలో ఎక్కడో ఒకచోట మాదక ద్రవ్యాలు పట్టుబడుతూనే ఉన్నాయి. ఇవన్నీ ఒక ఎత్తయితే, ఉభయ తెలుగు రాష్ట్రాల్లో గంజాయి రవాణా, మాదక ద్రవ్యాల వినియోగం ఆందోళన కలిగిస్తోంది.గంజాయి మత్తులో అనేకానేక హత్యాచారాలు జరిగాయి. ఇటీవల మదనపల్లెలో ఓ దుండగులు బాలికను హత్యాచారం చేసిన సంగతి చూశాం. మద్యం, మత్తు పదార్థాలు సమాజాన్ని ఛిన్నాభిన్నం చేస్తున్నా పాలకులు పట్టించు కోవడం లేదు. కఠిన చర్యలు తీసుకోవడం లేదు. దీంతో గంజాయి బ్యాచ్‌లు రెచ్చి పోతున్నాయి. నిత్యం కాపలా కాసి పట్టుకుంటున్నా గంజాయి రవాణా ఆగడం లేదు. రేవ్ పార్టీలు, ఫామ్ హౌజ్ పార్టీల్లో డ్రగ్స్ విచ్చలవిడి వినియోగం మరింత ఆందోళన కలిగిస్తోంది. ప్రజాప్రతినిధులే డ్రగ్స్ స్వీకరిస్తే సమాజానికి ఏం సందేశం ఇవ్వాలనుకుంటున్నారు. మొయినా బాద్ ఫామ్‌హౌజ్‌లో తెలంగాణ మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి, ఏలూరు ఎంపి పుట్టా మహేశ్‌లు పట్టుబడడం దారుణం కాక మరోటి కాదు. ఇలాంటి వారిని రాజకీయాల నుంచి తరిమేయాలి. ఇలాంటి వారిని ప్రజాజీవితానికి దూరం చేయాలి. మొగ్గలోనే తుంచే యాలి. ఇలాంటి వారు మళ్లీ రాజకీయ జీవితంలోకి రాకుండా కఠిన ఆంక్షలు విధించాలి. ఇలాంటి వారి వల్లనే నేర సామ్రాజ్యం విస్తరిస్తుంది. డ్రగ్స్ ఎంతటి దారుణానికైనా తెగించేలా చేస్తుంది. హైదరాబాద్ నగర శివార్లలోని మొయినాబాద్ అజీజ్ నగర్ లో గల మాజీ ఎంఎల్ఎ పైలట్ రోహిత్ రెడ్డి ఫాం హౌస్ లో జరిగిన డ్రగ్స్ పార్టీని ఈగల్, ఫోర్త్ సిటీ పోలీసులు గుట్టురట్టు చేయడం వెనుక భారీ ఆపరేషన్ కొనసాగింది. ఈ పార్టీలో ప్రముఖులు వున్నట్లు, ఇందులో డ్రగ్స్ వాడుతున్నట్లు సమాచారం అందుకున్న ఈగల్ పోలీసులు దీనిపై స్థానిక పోలీసుల సహకారంతో గత శనివారం రాత్రి పది గంటల సమయంలో దాడులు చేయడం తెలిసిందే. ఈ సమయంలో అక్కడ ఒక మహిళతోపాటు 11 మంది వున్నారు. వీరంతా మద్యం మత్తులో వుండగా కొందరు డ్రగ్స్ సేవించినట్లు అనుమానాలు వుండడంతో అందరికి డ్రగ్స్ పరీక్షలు జరిపారు. ఇదే సమయంలో వాష్ రూం వద్ద చేతిలో ఎ32 కాలిబర్ రివాల్వరన్ను పట్టుకుని వుండగా అతన్ని పోలీసులు బలవంతంగా అదుపులోకి తీసుకున్నారు. అతని పేరు నమిత్ శర్మగా తేలింది. ఇతని చేతిలో వున్న రివాల్వర్ జర్మనీలో తయారైనట్లు తేలింది. ఇతనికి సమీపంలో మరో వ్యక్తి ఖాళీ తూటా పట్టుకుని వుండగా అతన్ని కూడా అదుపులోకి తీసుకున్నారు. ఇతన్ని సిల్వేరి శరత్‌కుమార్గా గుర్తించారు. ఇతని వద్ద 26 గ్రాముల కొకైన్, భారీగా మద్యం సీసాలు పట్టుబడ్డాయి. ఘటనా స్థలంలో తూటాతో పాటు మొత్తం 4 ఖాళీ తూటాలు లభ్యమయ్యాయి. రివాల్వర్ తోపాటు తూటాను, ఖాళీ తూటాలను పరీక్షల నిమిత్తం ఎఫ్ఎస్ఎల్‌కు పరీక్షల నిమి త్తం పంపారు. ఎక్కడో యూరప్, ఆఫ్రికా దేశాల్లో ఉన్న ఈ దురలవాటు మెల్లగా మనదేశంలోకి అడుగుపెట్టి ఆందోళనకు గురి చేస్తోంది. మెక్సికోలో డ్రగ్స్ మాఫియా డాన్ ఎలా నేర సామ్రాజ్యాన్ని స్థాపించాడో ఇటీవలే చూశాం. అతడిని ఎన్‌కౌంటర్ చేశరు. అలాగే ఇక్కడి నేరాలను కూడా ఆదిలోనే అదుపు చేయకపోతే సమాజానికి క్యాన్సర్‌లా పట్టిపీడిస్తుంది. 1980లో ఎల్మెంచో కాలిఫోర్నియాలో హెరాయిన్ సరఫరా చేస్తూ పోలీసులకు దొరికాడు. కొంతకాలం జైలుశిక్ష కూడా అను భవించాడు. తిరిగి మెక్సికోకి వచ్చాక కొన్నాళ్లు పోలీసుగా పనిచేశాడు. ఆపై అన్ని మెళకువలు తెలుసుకున్నాకదాన్ని వదిలిపెట్టి 2009లో తన డ్రగ్ మాఫియాకు ప్రాణం పోసాడు. అనూహ్యంగా ఆ ముఠా 2015లో 20 మంది పోలీసుల్ని తలలు నరికి చంపేసింది. అప్పట్నించిమెంచో మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ జాబితాలోకి చేరి పోయాడు. ఎల్మెంచో వద్దనున్న ఆయుధ సంపత్తి అలాంటిలాంటిది కాదు. సాయుధ వాహనాలు, రాకెట్ లాంఛర్లు, భారీ ఎత్తున ఆయుధాలను కూడా మెక్సికో సైన్యం స్వాధీన పరుచుకొంది. అతని ముఠాలో ఉన్న వాళ్లంతా కిరాయి హంతకులుగా పేరుపడిన వారే. తనకు ఎదురు తిరిగిన ప్రభుత్వాధి కారుల్ని నిర్దాక్షిణ్యంగా చంపేవాడు. ఈ ముఠా మెక్సికో సైన్యానికి సవాల్‌గా మారింది. అతడి నేర సామ్రాజ్యాన్ని పెంచిపోషించిన వారెవరో అందరికీ తెలుసు. ఇది ప్రపంచానికి ఓ గుణపాఠం కావాలి. తెలంగాణ మాజీ న క్సలైట్ నయీమ్‌ను పెంచి పోషించిందెవరో అందరికీ తెలుసు. ఇలా నేరగాళ్లను ప్రోత్సహించడం వల్ల సమాజం ఛిద్రం కాగలదని గుర్తించాలి. అందుకే నేర స్వభావం ఉన్న వారికి ఏ రూపంలోనూ సకహరించ కూడదు. భారాస మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి ఫాంహౌస్‌లో పట్టుబడిన ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్‌తో పాటు అతని స్నేహితుడు నమిత్‌శర్మల మత్తు చరిత్ర కొత్త అనుమానాలు రేకెత్తి స్తోంది. మత్తు మందులు వాడే అలవాటు వీరికి గతంలోనూ ఉన్నట్లు పోలీసులు భావిస్తున్నారు. దిల్లీ వాసి నమిత్‌శర్మ, ఏలూరు ఎంపీ మహేశ్‌ల నుంచి సేకరించిన నమూనాల్లో ఇతర మాదకద్రవ్యాల అవశేషాలు కూడా లభించడమే ఇందుకు కారణమని చెబుతున్నారు. వాస్తవానికి తాజా కేసు దర్యాప్తుతో దీనికి సంబంధం లేకపోయినప్పటికీ మత్తు మందుల సరఫరా మూలాలను గుర్తించేందుకు అవకాశం ఉంటుందన్న ఉద్దేశంతోనే పోలీసులు పాత విషయాలనూ తవ్వితీయబోతున్నారు. పార్టీలో తాము డ్రగ్స్ వాడలేదని నిందితులు తొలుత బుకాయించినప్పటికీ పోలీసుల పరీక్షల్లో మొత్తం 11 మందిలో ఆరుగురికి పాజిటివ్ వచ్చింది. ఇందులో నమిత్‌శర్మ నుంచి సేకరించిన నమూనాల్లో యాంఫిటమిన్, మెథా యాంఫిటమిన్, కొకైన్ ఆనవాళ్లు లభించాయి. పుట్టా మహేశ్ నుంచి సేకరించిన నమూనాల్లో యాంఫిటమిన్, మెథా యాంఫిటమిన్ ఆనవాళ్లు దొరికాయి. మిగతా నలుగురూ కొకైన్ వాడినట్లు తేలింది. పోలీసులు ప్రశ్నించినప్పుడు తాను సిమ్లా నుంచి కొకైన్ తీసుకొచ్చా నని బెంగళూరుకు చెందిన కౌశిక్ రవి వెల్లడించాడు. వారి సోదాల్లోనూ కొకైన్ మినహా ఇతరత్రా మత్తు మందులేవీ అక్కడ దొరకలేదు. కానీ, నమిత్‌శర్మ, పుట్టా మహేశ్‌ల నమూనాల్లో మాత్రం ఇతర మాదక ద్రవ్యాల ఆనవాళ్లు లభించాయి. వారిద్దరూ వీటిని శనివారం జరిగిన పార్టీలో తీసుకున్నారా...?

అంతకు ముందే వాడారా..? అనే వివరాలన్నీ తదుపరి దర్యాప్తులో వెల్లడవుతాయని పోలీసులు చెబుతున్నారు. వీటన్నింటినీ పరిశీలిస్తే రోహిత్‌రెడ్డి ఫాంహౌస్‌లో చిక్కిన వారందరికీ కొంతకాలంగా మత్తుమందులు వాడే అలవాటుందని పోలీసులు అంచనా వేస్తున్నారు. పరీక్షలు చేసినపుడు ఆరుగురు డ్రగ్స్ వాడగా, అందులో ఐదుగురు కొకైన్ తీసుకున్నట్లు తేలింది. మొత్తంగా ఈ కేసుతో పాటు గతంలో పట్టుబడ్డ కేసులను కూడా విచారించాలి. అక్రమ సంపాదనకు అలవాటు పడ్డవారు డ్రగ్స్ పార్టీలకు అలవాటు పడుతున్నారు.

తెలంగాణ లో గతంలో సినీ రంగాన్ని కూడా మాదకద్రవ్యాల కేసు ఓ కుదుపు కుదిపింది. కానీ ఆ కేసు ఆచూకీ లేకుండా పోయింది. వీటిని ఇలాగే వదిలేస్తే రేపు సమాజానికి సవాల్‌గా మారుతుందని గుర్తించాలి. ఉడ్తా పంజాబ్ కాదు..ఉడ్తా తెలుగు రాష్ట్రాలుగా మారినా ఆశచర్యం లేదు. గంజాయి,

డ్రగ్స్‌పై రాజకీయ కేసులే కాకుండా మామూలుగా కూడా ఎక్కడా ఎవరు ఉన్నా కఠిన చర్యలు తీసుకోవాలి. సమాజం చెడిపోక ముందే మేల్కోవాలి.

# మూలపేట పోర్టుకు మహర్దశ: సీఎం చంద్రబాబు ట్వీట్



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కీలకమైన ఓడరేవుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నుంచి మరింత సహకారం లభించింది. శ్రీకాకుళం జిల్లాలోని మూలపేట పోర్టు నిర్మాణానికి అవసరమైన భూములను ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డుకు బదలాయించేందుకు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపింది. ఈ పరిణామంపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఇది డబుల్ ఇంజిన్ సర్కార్ వల్లే సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు. "మా డబుల్ ఇంజిన్ సర్కార్ కృషితో మూలపేట పోర్టు అభివృద్ధికి పెద్ద ఊతం లభించింది. నౌపడ సాల్ట్ ఫ్యాక్టరీకి చెందిన 385.24 ఎకరాల ఉప్పు భూములను ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డుకు బదిలీ చేసేందుకు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఆమోదం తెలపడం నాకు చాలా సంతోషాన్నిచ్చింది. ఈ నిర్ణయం పోర్టు అభివృద్ధికి, ముఖ్యంగా కార్యకలాపాలను సమర్థవంతంగా నిర్వహించడానికి అవసరమైన కనెక్టివిటీని బలోపేతం చేయడానికి గణనీయంగా దోహదపడుతుంది. ఆంధ్రప్రదేశ్ మౌలిక సదుపాయాల సాధికారత దిశగా ఈ కీలక ముందడుగు వేసినందుకు గౌరవనీయులైన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారికి నేను మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతున్నాను. పోర్టులే దేశ ప్రగతికి చోదకాలు అనే ఆయన దార్శనికతకు అనుగుణంగా, మూలపేట పోర్టు ఇకపై ఒక కీలక కేంద్రంగా అవతరించబోతోంది. వికసిత భారత్ నిర్మాణంలో ఇది తన వంతు పాత్ర పోషిస్తుందని నేను విశ్వసిస్తున్నాను. అదేవిధంగా, ఈ ప్రక్రియలో నిరంతరం తమ మద్దతును అందిస్తున్న గౌరవనీయులైన కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ గారికి కూడా నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను" అంటూ చంద్రబాబు ట్వీట్ చేశారు. ఈ భూ బదలాయింపు నిర్ణయంతో పోర్టు నిర్మాణంలో ఉన్న ఒక ముఖ్యమైన అడ్డంకి తొలగిపోయింది. పోర్టుకు అవసరమైన రోడ్డు, రైలు మార్గాలు వంటి అనుబంధ మౌలిక సదుపాయాల కల్పన ఇకపై వేగంగా జరగనుంది. ఈ పరిణామం రాష్ట్ర ఓడరేవుల ఆధారిత అభివృద్ధికి, తద్వారా ఆర్థిక ప్రగతికి మరింత ఊతాన్ని ఇస్తుందని భావిస్తున్నారు. ఈ నిర్ణయం ఉత్తరాంధ్ర అభివృద్ధిలో ఒక మైలురాయిగా నిలవనుంది.

# మీ సాయం మాకక్కర లేదు..

### అమెరికా చాలా శక్తివంతమైన దేశం
### హర్మోజ్ జలసంధి వ్యవహారం చూసుకుంటాం
### మిత్ర దేశాలకు ట్రంప్ ఘాటు హెచ్చరిక

హోర్ముజ్ జలసంధిలో ముడి చమురు రవాణాకు రక్షణగా యుద్ధ నౌకలను పంపించాలన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అభ్యర్థనను పలు దేశాలు తిరస్కరించాయి. ఈ నేపథ్యంలో మంగళవారం మీడియా సమావేశంలో ట్రంప్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇరాన్ విషయంలో తమకు ఎవరి సాయం అవసరం లేదని అన్నారు. 'మాకు ఎవరి అవసరమూ లేదు. అమెరికా శక్తిమంతమైన దేశం. మా మిలిటరీ ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైనది' అని వ్యాఖ్యానించారు. యుద్ధ నౌకలను పంపించాలన్న ట్రంప్ అభ్యర్థనపై నాటో దేశాలు ఆచితూచి స్పందించిన విషయం తెలిసిందే. యుద్ధ నౌకలను పంపే విషయమై చర్చలు జరుగుతున్నాయని యూకే పేర్కొంది. జపాన్ కూడా దాదాపుగా ఇదే ప్రకటన చేసింది. తమకు యుద్ధ నౌకలను పంపే యోచనే లేదని ఆస్ట్రేలియా స్పష్టం చేసింది. అసలు తమను ఈ విషయమై ఎవరూ సంప్రదించలేదని కూడా ఆస్ట్రేలియా కేబినెట్ మంత్రి కేథరిన్ కింగ్ పేర్కొన్నారు. ఇక ట్రంప్ అభ్యర్థనను జర్మనీ నిర్ద్వంద్వంగా తోసి పుచ్చింది. యుద్ధం ప్రారంభించే ముందు అమెరికా గానీ ఇజ్రాయెల్ గానీ తమను సంప్రదించలేదని జర్మనీ ఛాన్సలర్ ఫ్రీడ్రిక్ మెర్జ్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. తమకు కొన్ని చట్టపరమైన పరిమితులు ఉన్నాయని చెప్పారు. ఐక్యరాజ్య సమితి, ఐరోపా సమాఖ్య, నాటో నుంచి తమకు అనుమతులు లేవని చెప్పారు. ఇరాన్ విషయంలో నాటో దేశాల నుంచి తాను ఆశించిన స్పందన లేకపోవడంతో ట్రంప్ గతంలోనూ అసంతృప్తి వ్యక్తం చేశారు. కూటమిలో భాగమైనా కూడా వారు అమెరికాకు సాయం చేసేందుకు ముందుకు రావట్లేదని అన్నారు. సమిష్టి రక్షణ బాధ్యతను పట్టించుకోవట్లేదని విమర్శించారు. హోర్ముజ్ జలసంధిని పట్టించుకోకపోతే నాటో దేశాల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని కూడా హెచ్చరించారు. అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ యుద్ధం తీవ్రమవుతుండటంతో చమురుపై ఆందోళనలు పెరుగుతున్నాయి. పర్షియన్ గల్ఫ్‌లో చమురు నౌకల రవాణాపై ఇరాన్ పట్టు సాధించడంతో ఇంధన భయాలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో అక్కడికి యుద్ధ నౌకలను పంపాలంటూ ట్రంప్ ఇచ్చిన పిలుపును మిత్ర దేశాలతో పాటు చైనా తోసిపుచ్చాయి. నాటో కూటమి కూడా ముందుకురాలేదు. ఈ దేశాలు నౌకలను పంపినా, పంపకపోయినా అన్ని విషయాలను గుర్తుంచుకుంటామని ట్రంప్ బెదిరింపు ధోరణిలో మాట్లాడిన సంగతి తెలిసిందే. తన చైనా పర్యటననూ వాయిదా వేసుకుంటానని హెచ్చరించారు.

# అరటి ఎగుమతులు ఢమాల్

### దేశయంగా ముందుకు రాని కొనుగోలుదారులు
### ఆందోళనలో జిల్లా అరటి రైతులు

పశ్చిమ దేశాల్లో కొనసాగుతున్న యుద్ధంతో అరటి రైతులు కుదేలవుతున్నారు. ఎగుములు ఆగి, ధరలు పడిపోవడంతో పలు చోట్ల అరటి రైతులు ఆందోళనకు దిగారు. తమ పంటలను కొనుగోలు చేయాలని కోరుతున్నారు. 20 రోజుల క్రితం ఆశాజనకంగా ఉన్న అరటి ధర ఉన్నఫలంగా పడిపోయింది. కిలో రూ.5కు కూడా కొనే నాథుడు కరువవ్వడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో అరటి సాగు గణనీయంగా ఉంది. తాడిపత్రి, శింగనమల, కళ్యాణదుర్గం, ధర్మవరం, రాప్తాడు నియోజకవర్గాల్లో ఈ పంటను ఎక్కువగా సాగు చేస్తున్నారు. దాదాపు 47 వేల ఎకరాల్లో ఈ ఏడాది అరటి సాగైంది. ఫిబ్రవరిలో కిలో రూ.22 నుంచి రూ.24 వరకు ధర పలికింది. వారం రోజులుగా అరటిపై యుద్ధం నీడలు కమ్ముకోవడంతో ఎగుమతి పూర్తిగా ఆగిపోయింది. కొనేందుకు వ్యాపారులు ముందుకు రాకపోవడంతదో తోటల్లోనే అరటి కాయలు వాడిపోతున్నాయి. ఎకరా విస్తీర్ణంలో అరటి సాగు, కోత కూలి కలుపుకొని సుమారు రూ.1.40 లక్షల వరకూ ఖర్చవుతోంది. ఎకరాకు 20 టన్నులు దిగుబడి వస్తోంది. ప్రస్తుత ధర ప్రకారం ఎకరాకు లక్ష రూపాయలు మాత్రమే వచ్చే అవకాశముంది. అది కూడా మొదటి పంట అయితేనే ఈ ధర వస్తుంది. పంట కొనుగోలుకు వ్యాపారి వస్తేనే ఇది సాధ్యమవుతుంది. లేదంటే ఎండ తీవ్రతకు నెల రోజుల్లో గెలలు నేలకొరిగే ప్రమాదం ఉంది. రెండు, మూడో ఏడాది పంటను అడిగేవారు కరువయ్యాడు. మైక్రోసన్ అరటిని సాగు చేసిన వారి పొలాల్లో పంట కోత దశలో నాణ్యతగా ఉంది. ఎకరాకు 20 టన్నుల దిగుబడి వచ్చింది. వారం ముందు వరకు వ్యాపారులు టన్ను రూ.20 వేలకు అడిగారు. ప్రస్తుతం వారికి ఫోన్ చేస్తే ధర పడిపోయిందంటూ టన్ను ఐదు వేల రూపాయలకు కూడా కొనుగోలుకు ముందుకురావడం లేదని వాపోతున్నారు. పంట కోయకపోతే గెలలు నేలకొరిగిపోయి పూర్తిగా నష్టపోతామని అంటున్నారు. ప్రభుత్వం వెంటనే తమను ఆదుకోవాలని కోరుతున్నారు.

# రోహిత్ రెడ్డి వ్యవహారంపై బిఆర్ఎస్ సీరియస్

### షాకాజ్ నోటీసులు జారీచేసిన గులాబీ పార్టీ
### వారంలోగా సవివరమైన వివరణ ఇవ్వాలని ఆదేశం
### లేకుంటే క్రమశిక్షణా చర్యలు తప్పవని హెచ్చరిక

మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డికి బీఆర్ఎస్ బిగ్ షాక్ ఇచ్చింది. రోహిత్‌కు పార్టీ అధిష్ఠానం షోకాజ్ నోటీసులు జారీ చేసింది. డ్రగ్స్ కేసుకు సంబంధించిన ఆరోపణల నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యేకు బీఆర్ఎస్ షోకాజ్ నోటీసులు ఇచ్చింది. 'డ్రగ్స్ కేసులో మీ ప్రమేయం ఉన్నట్లు మీడియా ద్వారా వార్తలు వచ్చాయి. అదే విధంగా పోలీస్ కేసు నమోదు అయిన నేపథ్యంలో క్రమశిక్షణ చర్యలు తీసుకోవడానికి నోటీసులు జారీ చేసినట్లు' నోటీసుల్లో పేర్కొంది. ఈ వ్యవహారం వల్ల పార్టీకి నష్టం జరుగుతుందని, పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలని రోహిత్ రెడ్డికి పార్టీ ప్రధాన కార్యదర్శి పేరుతో నోటీసులు జారీ అయ్యాయి. ఈ అంశంపై ఏడు రోజుల్లోగా వివరణ ఇవ్వాలని బీఆర్ఎస్ ఆదేశించింది. గడువులోపు సంతృప్తికరమైన వివరణ ఇవ్వకపోతే ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే క్రమశిక్షణాత్మక చర్యలు తీసుకుంటామని పార్టీ అధిష్ఠానం హెచ్చరించింది. ఇకపోతే పైలట్ రోహిత్ రెడ్డి వ్యవహారాన్ని బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మీడియా ద్వారా వచ్చిన ఆరోపణలపై వారం రోజుల్లోగా స్పష్టంగా లిఖిత పూర్వక వివరణ ఇవ్వాలని ఆదేశించారు. షోకాజు నోటీసుకు గడువులోపు వివరణ సమర్పించకపోతే.. పార్టీ నియమావళి ప్రకారం వేటు వేస్తామని హెచ్చరిం చారు. కేసీఆర్ ఆదేశాల మేరకు పార్టీ ప్రధాన కార్యదర్శి, పార్టీ క్రమశిక్షణా వ్యవహారాల బాధ్యులు సోమ భరత్ కుమార్ షోకాజ్ నోటీసు జారీ చేశారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో జరిగిన ఒక సమావేశంలో హాజరైన సమయంలో, అక్కడ మాదక ద్రవ్యాలు వినిగియోంచారని వివిధ మీడియా నివేదికలు, ఇతర విశ్వసనీయ సమాచారం ద్వారా పార్టీ ఉన్నత నాయకత్వం దృష్టికి వచ్చిందని షోకాజ్ నోటీసుల్లో తెలిపారు. ఈ వార్తలు విస్తృతంగా మీడియాలో ప్రసారం కావడంతో పాటు పార్టీకి, ప్రజల్లో కూడా తీవ్ర ఆందోళనలు కలిగించాయని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఒక బాధ్యతాయుతమైన రాజకీయ సంస్థగా చట్టపరమైన నిబంధనలు, నైతిక విలువలు పాటించడంలో విశ్వాసం కలిగిందని నోటీసుల్లో పేర్కొన్నారు. అక్రమ కార్యకలాపాలు, ముఖ్యంగా మాదకద్రవ్యాలు, మత్త పదార్థాల వినియోగం లేదా వాటితో ఏ విధమైన సంబంధం కలిగి ఉండటాన్ని బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తుందని తెలిపారు. ఈ సంఘటనలో పైలర్ రోహిత్ రెడ్డి ప్రమేయం ఉందనే ఆరోపణలు పార్టీకి తీవ్రమైన అపకీర్తిని తెచ్చిపెట్టాయని అన్నారు. ఈ విషయంపై పార్టీ నాయకత్వం సమగ్రంగా పరిశీలించి తుది నిర్ణయం తీసుకునే వరకు పార్టీ కార్యక్రమాలు, అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనకుండా ఉండాల్సిందిగా ఆదేశించారు. గడువు తేదీలోగా సంతృప్తికరమైన వివరణ సమర్పించకపోతే పార్టీ రాజ్యాంగం, నియమావళి ప్రకారం ఎటువంటి నోటీసులు ఇవ్వకుండానే మీపై తగిన క్రమశిక్షణాత్మక చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

# కాబూల్ ఆస్పత్రిపై దాడి పిరికిపంద చర్య

### అఫ్గానిస్థాన్ సార్వభౌమాధికారంపై జరిగిన దాడి
### పాక్ తీరును తీవ్రంగా తప్పపట్టిన భారత్

అఫ్గానిస్థాన్‌లోని కాబుల్ ఆసుపత్రిపై పాకిస్థాన్ జరిపిన వైమానిక దాడిని భారత్ తీవ్రంగా ఖండించింది. ఇది పిరికిపంద, అమానుష చర్య అంటూ మండిపడింది. రంజాన్ వేళ ఇలాంటి దాడులకు పాల్పడటం దారుణమని విచారం వ్యక్తంచేసింది. ఈ మేరకు భారత విదేశాంగ శాఖ ప్రకటనను విడుదల చేసింది. పాక్ ది అత్యంత పిరికిపంద, అమానవీయ చర్య. ఈ దారుణమైన మారణహోమాన్ని ఒక సైనిక ఆపరేషన్‌గా కప్పిపుచ్చుకునేందుకు పాకిస్థాన్ ప్రయత్నిస్తోంది. ఇది అఫ్గానిస్థాన్ సార్వభౌమాధికారంపై జరిగిన దాడి. ఈ హేయమైన, నిర్లక్ష్యపూరిత చర్య ప్రాంతీయ శాంతి భద్రతలకు ప్రత్యక్ష ముప్పు. సరిహద్దుల ఆవల ఇలాంటి తీవ్రమైన హింసాత్మక చర్యలతో.. తమ అంతర్గత వైఫల్యాలను పాక్ ఇతరులపై నెట్టాలని చూస్తోంది. పవిత్ర రంజాన్ మాసంలో ఈ దాడికి పాల్పడటం మరింత దారుణం. ఈ నేరపూరిత చర్యకు పాల్పడిన వారిని అంతర్జాతీయ సమాజం జవాబుదారీగా చేయాలి. పాకిస్థాన్ ఉద్దేశపూర్వకంగా చేస్తున్న దాడులను తక్షణమే అడ్డుకోవాలని భారత విదేశాంగ శాఖ తమ ప్రకటనలో పేర్కొంది. అఎ÷-గానిస్థాన్ సార్వభౌమాధికారం, ప్రాదేశిక సమగ్రతకు భారత్ ఎల్లప్పుడూ మద్దతు ఇస్తుందని విదేశాంగ శాఖ తెలిపింది. ఈ విపత్కర సమంలో ఆ దేశ ప్రజలకు అండగా ఉంటామని హామీ ఇచ్చింది. ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి ప్రకటించింది. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించింది. మాదక ద్రవ్యాలకు బానిసైన వారికి చికిత్స అందిస్తున్న కాబుల్‌లోని ఓ ఆస్పత్రిపై సోమవారం రాత్రి పాక్ వైమానిక దాడులు చేపట్టింది. ఈ ఘటనలో ఇప్పటివరకు 400 మంది మరణించినట్లు అఫ్గానిస్థాన్ ప్రభుత్వం ప్రకటించింది. దాడి కారణంగా భవనం పూర్తిగా ధ్వంసమైంది.

# చెత్త తరలింపులో డంప్ యార్డ్‌కు స్వస్తి

### విశాఖలో నేరుగా ఎనర్జీ ప్లాంట్‌కు చెత్త
### గాజువాక పర్యటనలో మంత్రి నారాయణ వెల్లడి

విశాఖ నగరంలో డంపింగ్ యార్డు అవసరం లేకుండా ఎప్పటికప్పుడు చెత్తను వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్‌కు తరలిస్తున్నామని మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ తెలిపారు. గాజువాకలో 4.75 ఎకరాల విస్తీర్ణంలో అన్ని రకాల వసతులతో పార్క్‌ను ప్రారంభించామని చెప్పారు. గత ప్రభుత్వం మున్సిపల్ శాఖను పూర్తిగా నిర్వీర్యం చేసిందని మంత్రి నారాయణ విమర్శించారు. మున్సిపాలిటీల్లో ప్రజలు కట్టిన పన్నులను ఇతర అవసరాలకు మళ్లించేసిందన్నారు. గాజువాకలో మంత్రి నారాయణ మంగళవారం ఉదయం పర్యటించారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుతో కలిసి పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. గాజువాక జోన్‌లోని గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్‌ను పరిశీలించారు. అలాగే 76వ వార్డులోని హెచ్‌బీ కాలనీలో అల్లూరి సీతారామరాజు పార్క్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. గత ప్రభుత్వం పక్కదారి పట్టించిన 1700 కోట్ల రూపాయల నిధులు ఇంకా మున్సిపాలిటీలకు రాలేదని మంత్రి తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మున్సిపాలిటీల నిధులు అక్కడే ఖర్చు చేసేలా గ్రీన్ ఛానల్ తీసుకొచ్చామని వివరించారు. రాష్ట్రంలో ప్రతి ఇంటికీ తాగునీరు అందించేందుకు రూ.14 వేల కోట్లతో టెండర్లు పిలిచామని చెప్పారు. రాబోయే రెండేళ్లలో మున్సిపాలిటీల్లో ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందిస్తామని మంత్రి స్పష్టం చేశారు. రూ.5000 కోట్లతో పలు నగరాల్లో పక్కా డ్రెయిన్లు నిర్మిస్తున్నామని మంత్రి తెలిపారు. కేంద్రం నుంచి వచ్చే మరో రూ.4000 కోట్లతో తాగునీరు, డ్రెయిన్లు, రోడ్లు, లైట్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. మిషన్ మోడ్‌లో మున్సిపాలిటీలను అభివృద్ధి చేసేలా ముందుకెళు తున్నామని పేర్కొన్నారు. విశాఖ మెట్రో రైల్ ప్రాజెక్ట్‌పై రైట్స్ సంస్థతో కేంద్రం సర్వే చేయిస్తోందని... నివేదిక వచ్చిన తర్వాత కేంద్రంతో మాట్లాడి ప్రాజెక్ట్ చేపడతామని మంత్రి నారాయణ వెల్లడించారు.

# దరఖాస్తు కట్టలతో వెళ్లడంపై భద్రతా సిబ్బంది అభ్యంతరం

### అసెంబ్లీ గేటు వద్ద బిజెపి ఎమ్మెల్యేల నిరసన

తెలంగాణ అసెంబ్లీ ఎంట్రీ వద్ద బీజేపీ ఎమ్మెల్యేలు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ప్రజాపాలన దరఖాస్తులతో అసెంబ్లీకి వెళ్లిన బీజేపీ ఎమ్మెల్యేలు... ప్రజల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ ప్రవేశ ద్వారం వద్ద బీజేపీ ఎమ్మెల్యేలను భద్రతా సిబ్బంది అడ్డుకున్నారు. పేపర్ కట్టలు లోపలికి తీసుకెళ్లడానికి అనుమతి లేదని భద్రతా సిబ్బంది అభ్యంతరం వ్యక్తం చేయడంతో ఎమ్మెల్యేలు తీవ్రంగా వాదించారు. దీంతో బీజేపీ ఎమ్మెల్యేలు, పోలీసు-భద్రతా సిబ్బంది మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. చివరకు భద్రతా సిబ్బంది పేపర్ బండిల్స్‌ను తీసుకొని బీజేపీ ఎమ్మెల్యేలను అసెంబ్లీ లోపలికి అనుమతించారు. అసెంబ్లీ ఎంట్రీ వద్ద బీజేపీ ఎమ్మెల్యేలు నిరసనకు దిగారు.

# మరోమారు భగ్గుమన్న పసిడి ధర

### సగటున పది గ్రాములపై 1200 పెరుగుదల

గత కొంతకాలంగా తగ్గుతూ వస్తున్న పసిడి ధరలు మంగళవారం ఒక్కసారిగా భగ్గుమన్నాయి. దేశంలో మేలిమి బంగారం ధర సగటున రూ.1200ల మేర పెరిగింది. వెండి ధర కూడా సగటున రూ.5 వేల మేర ఎగబాకింది. ధరలు దిగివచ్చినప్పుడు వందల్లో దిగుతూ..పెరిగితే వేలల్లో పెరగడం గమనార్హం. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, మంగళవారం ఉదయం 10.00 గంటల సమయంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ 10 గ్రాముల పసిడి ధర రూ.1,58,620లకు ఎగబాకింది.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com